(Dwaraka) https://t.me/telugudailynews



శనివారం విశాఖ ఉత్సవ్ ముగింపు రోజు కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి. సంప్రదాయ నృత్యాలతో పాటు పాశ్చాత్య సంగీత హోరు సాగర తీరాన్ని ఉర్రూతలూగించింది. వివరాలు మధ్యపేజీల్లో

ఈనాడు విశాఖపట్నం

ఆదివారం 31 డిసెంబరు 2017 | 24 పేజీలు

ఆశల మోసులతో.. జనంలోకి!

2నుంచి అయిదో విడత జన్మభూమి - మా ఊరు

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం

కొత్త ఏడాదిలో కొంగొత్త ఆశలను రేకెత్తించేలా అయిదో విడత జన్మభూమి- మాఊరు కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు సిద్ధమవుతున్నారు. నిన్నమొన్నటి వరకు ఇంటింటికీ తెలుగుదేశం పేరుతో అధికార పార్టీ నేతలు, ఓడీఎఫ్, స్వచ్ఛభారత్, పల్లెనిద్ర పేరుతో అధికారులు గ్రామాలను చుట్టివచ్చారు. తాజాగా ఈ జన్మభూమి కార్యక్రమంతో మరోసారి జనంలోకి అధికారులు, నేతలు కలిపి వెళ్లనున్నారు. లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను చేరవేయడంతో పాటు, ఆస్తుల పంపిణీ, ప్రాథమిక, పారిశ్రామిక, సేవల రంగాల్లో రెండెంకల వృద్ధి, కుటుంబ వికాసం, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు ఈ కార్యక్రమంలో పెద్దపీట వేస్తున్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 3.30 గంటల మధ్యలో దూరదృశ్య వీక్షణ మాధ్యమం ద్వారా ప్రజలతో మాట్లాడతారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ జన్మభూమి నిర్వహణపై మండల, డివిజన్ స్థాయి అధికారులతో సమీక్షలు నిర్వహించారు. 2018లో పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున ఈ జన్మభూమిని అధికార పార్టీ నేతలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటున్నారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడంతో పాటు గ్రామ స్థాయి సమస్యలపై వినతుల స్వీకరించి వాటి పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో వచ్చిన వినతులన్నింటినీ మీకోసం పోర్టల్‌కు అనుసంధానం చేయడంతో కొన్నింటిని ఇప్పటికే పరిష్కరించారు. పింఛన్లు, రేషన్ కార్డులు, పక్కా గృహాల కోసం వచ్చిన వాటిని గుర్తించి అర్హులైన వారికి జన్మభూమిలో అందజేయనున్నారు. జిల్లాలో ఇప్పటికే ఎన్టీఆర్.. **మిగతా 10లో**



నియోజకవర్గానికి రెండు వేల పింఛన్లు

గతంలో వచ్చిన వినతులన్నీ పరిష్కారం



నక్కపల్లిలో నాలుగోవిడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు అందజేస్తున్న అధికారులు, నేతలు (దాచిన చిత్రం)

రేషన్ కార్డులు 3।వేల పైనే..

జిల్లాలో ఇప్పటికే 11.94 లక్షల బీపీఎల్ కార్డులున్నాయి. కొత్త రేషన్ కార్డుల కోసం 31,335 మంది దరఖాస్తులు చేసుకున్నారు. గ్రామీణ జిల్లా నుంచి 15,165 మంది, పట్టణ పరిధిలో 16170 మంది దరఖాస్తు చేసినవారిలో ఉన్నారు. వీరిలో ఇప్పటికి 10వేల మందికి పైగా అర్హులను గుర్తించారు. వీరికి జన్మభూమి మాఊరు కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డులను అందజేస్తారు. వీరికి సంక్రాంతి కానుకలను అక్కడే అందజేస్తారు. మిగతా దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారందరికీ తదుపరి కార్డులు జారీచేయడానికి నిర్ణయించారు. దరఖాస్తు చేసిన వారిలో ఎక్కువ మంది ఇతర జిల్లాలకు చెందిన వారుండడంతో అధికారులు ఆయా దరఖాస్తులపై విచారణ జరపనున్నారు.

అభివృద్ధిని చూడలేని జగన్

విపక్ష నేతపై మంత్రి అయ్యన్న మండిపాటు

ఉపమాక (నక్కపల్లి), న్యూస్‌టుడే: దొంగలకు పాలనాపగ్గాలు అప్పగిస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఎద్దేవా చేశారు. నక్కపల్లి మండలం ఉపమాకలో ఇంటింటికీ తెదేపా ముగింపు కార్యక్రమం ఎమ్మెల్యే వంగలపూడి అనిత అధ్యక్షతన శనివారం జరిగింది. ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు తదితరులు హాజరైన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి అయ్యన్న విపక్ష నేత జగన్‌పై విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో తెదేపా ఇంటింటికీ కార్యక్రమం చేపడితే ప్రజలంతా ఆశీర్వదించి, వారి సమస్యలను వివరించారని, వైకాపా గడపగడపకూ చేస్తే వచ్చినవారు వారి ఇళ్ల నుంచి ఏం ఎత్తుకెళ్తారోనని జనం భయంతో వణికిపోయారన్నారు. జగన్ చేస్తున్న పాదయాత్రలో రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలుకావడం లేదని, ఒక్కరికీ పింఛన్ అందలేదని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం మొత్తంమీద 46లక్షల పింఛన్లు ఇస్తుంటే ఆయనకు కనిపించకపోవడం విడ్డూరమన్నారు. జగన్ కళ్లున్న కబోదిలా మారాడన్నారు.

రెండురోజుల్లో మొదలయ్యే జన్మభూమి కార్యక్రమంలో మరో 5 లక్షల పింఛన్లు అందిస్తామని వీటికితోడు 19లక్షల ఇళ్ల నిర్మాణం జరుగుతుందని చెప్పారు. ఇదే కాకుండా ఓవైపు రేషన్ కార్డులు ఇస్తున్నారని అన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు.

విగ్రహాలనేవి మహనీయులకు మాత్రమే పెడతారని, కానీ అక్రమాలకు పాల్పడిన వారికి, జైలుకెళ్లిన నాయకులకు పెడితే భవిష్యత్తు తరాలవారికి ఏం చెబుతారని ప్రశ్నించారు. త్వరలోనే కశింకోట వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పోలవరం లిఫ్ట్ ఇరిగేషన్‌కు శంకుస్థాపన చేస్తారన్నారు. ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ మంత్రులిద్దరూ మాట్లాడుకుని పాయకరావుపేట నియోజకవర్గానికి ఓ నామినేటెడ్ పోస్టుని కేటాయించాలని కోరారు. జన్మభూమి సభల ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చేస్తామన్నారు. ఎమ్మెల్యే అనిత మాట్లాడుతూ ఇంటింటికీ తెదేపా ద్వారా ప్రజలను స్వయంగా కలుసుకునే వీలు కలిగిందన్నారు. మంత్రి అయ్యన్న సహకారంలో రూ. 70 కోట్లతో రహదారులు నిర్మాణం చేసుకోగలిగామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీపీలు ఎం.లావణ్య, యేజర్ల వినోద్‌రాజు, జడ్పీటీసీ సభ్యులు రాగిణి వెంకటరమణ, కొప్పిశెట్టి కొండబాబు, బొట్టా లక్ష్మి, మత్స్యకార సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మాతా గురునాథరావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎస్.రాయవరం మండలం నుంచి తెదేపాలో చేరిన పలువురిని మంత్రి కండువాలు కప్పి ఆహ్వానించారు.



తెదేపాలో చేరిన వారికి పార్టీ కండువా వేసి కరచాలనం చేస్తున్న మంత్రి అయ్యన్న, చిత్రంలో ఎంపీ ముత్తంశెట్టి, ఎమ్మెల్యే అనిత

గంటాతో విబేధాల్లేవ్!

మంత్రి గంటాతో తనకు ఎటువంటి విబేధాల్లేవని, ఉన్నాయని మీరనుకుంటే ఎలాగని మీడియాని ప్రశ్నించారు మంత్రి అయ్యన్న. విలేకరులతో మాట్లాడిన ఆయన విశాఖ ఉత్సవ్ అనేది ప్రజల ఆనందం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. దీన్ని తానెందుకు వ్యతిరేకిస్తానని, తాను వెళ్లకుంటే గంటాతో విబేధం ఉన్నట్లేనా? అని ప్రశ్నించారు. అరకు ఉత్సవ్‌లో అక్రమాలు జరిగాయన్న భాజపా ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు వ్యాఖ్యలపై స్పందిస్తూ, అది ఆయన అభిప్రాయమని అవసరమైతే విచారణ చేయించుకోవచ్చున్నారు. బాధ్యులుంటే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని వివరించారు.

ఉప్పరిగెడ్డ ఆక్రమణలపై.. జేసీ ఆగ్రహం

ఆక్రమణల తొలగింపునకు ఆదేశాలు

రంగంలోకి రెవెన్యూ అధికారులు

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఉప్పరిగెడ్డ ఆక్రమణలపై రెవెన్యూ యంత్రాంగం కదిలింది. శనివారం 'ఈనాడు'లో 'ఉప్పరిగెడ్డను ఊదేశారు!' అనే శీర్షికతో ప్రచురితమైన కథనంపై జిల్లా సంయుక్త కలెక్టర్ జి.సృజన స్పందించారు. స్థానిక తహసీల్దారు ఎస్.ఎ.మహేశ్వరరావుకు ఆక్రమణల తొలగింపుపై ఆదేశాలు ఇవ్వడంతో ఆయన లాలంకోడూరు, వీఆర్.అగ్రహారం ప్రాంతాల్లో పర్యటించి గెడ్డ స్థలంలో ఉన్న తోటలను పరిశీలించారు. పెదకలవలాపల్లి వద్ద వరద గట్టుకున్న ఉప్పరిగెడ్డ తలుపుల నుంచి ఉప్పుగల్లీల వరకున్న 9.9 కిలోమీటర్ల నిడివి గల గెడ్డను రీసర్వే సెటిల్‌మెంట్ దస్త్రం (ఆర్ఎస్ఆర్)లో ఉన్న సర్వే సంఖ్యల మేరకు సర్వే చేస్తామన్నారు. సర్వే సంఖ్యలు, విస్తీర్ణాలను ఆయన గ్రామపటాలు, ఎఫ్ఎంబీలను చూశారు. మూడు బృందాలను ఏర్పాటు చేసి ఆక్రమణలు గుర్తిస్తామని తహసీల్దారు చెప్పారు. గెడ్డ ప్రారంభం నుంచి చివర వరకు ఆక్రమణలు గుర్తించాలని ఆయన ఆర్.ఐ. పి.కొండలరావు, మండల సర్వేయరు ఎస్ఎం.కృష్ణ, వీఆర్వో సత్యనారాయణలను ఆదేశించారు. పది రోజుల్లో ఆక్రమణదారులను గుర్తించి నోటీసులు జారీచేస్తామని చెప్పారు.

ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు

ఉప్పరిగెడ్డలో ముంపునీరు బయటకు పోయే ప్రవాహానికి అడ్డుగా తోటల పెంపకం, చెరువులు తవ్వకాలు చేపట్టిన ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు పెడతామని తహసీల్దారు మహేశ్వరరావు చెప్పారు. వేలాది ఎకరాల్లో చేరిన ముంపునీరు పోవడానికి ఏర్పాటు చేసిన గెడ్డ స్థలాలను ఆక్రమించకుండా జలవనరుల శాఖ కూడా పర్యవేక్షణ చేపట్టాలన్నారు. గెడ్డ ప్రవాహానికి అడ్డుకట్ట వేసి పంటలు వేసిన వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఉప్పరిగెడ్డ స్థలాలను గ్రామపటంలో చూస్తున్న తహసీల్దారు మహేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది

సావిత్రమ్మకు తుది వీడ్కోలు

అంత్యక్రియలకు హాజరైన మంత్రి అయ్యన్న, ఎంపీ, ఎమ్మెల్యేలు


శ్మశానవాటికలో తల్లి చితి వద్ద విలపిస్తున్న ఎమ్మెల్యే

చోడవరం, న్యూస్‌టుడే: చోడవరం శాసనసభ్యుడు రాజు తల్లి కలిదిండి సావిత్రమ్మకు శనివారం చోడవరంలో అంత్యక్రియలు జరిగాయి. పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఉన్న ఆమె పాత స్వగృహం నుంచి అంతిమ యాత్ర మొదలైంది. అంతిమయాత్ర ముందు ఎమ్మెల్యే రాజు నడవగా ఆయనను అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాస్, గోవాడ చక్కెర కర్మాగారం ఛైర్మన్ గూనూరు మల్లునాయుడు, జడ్పీటీసీ సభ్యుడు కనిశెట్టి సన్యాసిరావు, తెదేపా నాయకులు పూతి కోటేశ్వరరావు, గేదెల సత్యనారాయణ, పార్టీ కార్యకర్తలు, ప్రజలు అనుసరించారు. సింహాద్రిపురంలో ఉన్న రుద్రభూమిలో తల్లి చితికి నిప్పు అంటించే సమయంలో ఎమ్మెల్యే బోరున విలపించారు. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో జనం పాల్గొన్నారు.

అయ్యన్న పరామర్శ

అంతకు ముందు ఉదయం రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు చోడవరం వచ్చి సావిత్రమ్మ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. అయ్యన్న వెంట ఎమ్మెల్యేలు వెలగపూడి రామకృష్ణరాజు, పీలా గోవింద ఉన్నారు. మాడుగుల, గాజువాక శాసనసభ్యులు బూడి ముత్యాలునాయుడు, పల్లా శ్రీనివాస్ కూడా వచ్చి అంతిమయాత్రల్లో పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎం.మణికుమారి, తెదేపా నేతలు పెదబాబు, బొర్రా నాగరాజు, రొంగలి రమణ, గోకివాడ కోటేశ్వరరావు, పినపోలు వెంకటేశ్వరులు, గండి సింహాద్రి, దంగేటి రామకృష్ణ, దేవరపల్లి వెంకట అప్పారావు, సుగర్ ఫ్యాక్టరీ ఎండీ విక్టర్‌రాజు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చోడవరం శాఖ ప్రతినిధులు సత్యనారాయణ, రాజేష్, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు గల్లా రాజేశ్వరరావు, వామపక్షాల నాయకులు కర్రి అప్పారావు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేను పరామర్శించారు.


మంత్రి అయ్యన్న , తెదేపా ఎమ్మెల్యేలు

కుప్పకు రక్షణ.. చీరల సంరక్షణ



జనస్పందన

చీరలు వరి పంట కుప్పకు రక్షణగా కూడా ఉపయోగపడుతున్నాయి. పంటను కోళ్లు, పశు పక్షాదులు పాడు చేయకుండా కాపాడుతున్నాయి. మరుపాక శివారు గొల్లలపాలెంకు చెందిన రైతు మువ్వల దేముడు 40 సెంట్లు భూమిలో వరి సాగుచేశాడు. వాతావరణం అనుకూలించడంతో పంట సమృద్ధిగా పండింది. పశువుల పాకలేకపోవడంతో ఇంటి దగ్గరే వరి పంటను కోసి కుప్పగా పెట్టాడు. అయితే ఊర్లో కావడంతో కోళ్లు, పక్షులు ధాన్యం గింజలు కోసం వరి కుప్పలోని దుబ్బులను బయిట కుపీకి పాడు చేస్తున్నాయి. దీంతో పంటను కాపాడు కోడానికి వరి కుప్ప చుట్టూరా పదికిపైగా చీరలు చుట్టి, వాటికి పైన టార్పాలిన్ వేసి ఇలా..రక్షణ ఏర్పాట్లు చేశాడు. పంటను కోళ్లు, పక్షుల నుంచి కాపాడుకోడానికే అలా చేయాల్సి వచ్చిందని రైతు మువ్వల దేముడు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. – న్యూస్‌టుడే, రావికమతం

అతి చిన్నగుడ్డు

ఎడమ్స్ స్కూల్ విద్యార్థిని ఆర్.శ్రియ ఇంట్లో నాటు కోడి గుడ్డు పెట్టింది. సాధారణంగా కోడి గుడ్డు రెండు అంగుళాల వ్యాసార్థం కలిగి మూడు అంగుళాల పొడువు ఉంటుంది. కాని ఈ నాటుకోడి పెట్టన కోడి గుడ్డు ముప్పావు అంగుళం వ్యాసార్థం కలిగి అర అంగుళం పొడవు ఉంది. తమ ఇంట్లో నాటు కోడి పెట్టిన చిన్న సైజు కోడి గుడ్డును చూపించేందుకు శనివారం తాను చదివే ఏడమ్స్ స్కూల్‌కు తీసుకొచ్చి ప్రదర్శనకు పెట్టింది. విద్యార్థులంతా అసక్తిగా పరిశీలించారు. స్కూల్ సైన్స్ ఉపాధ్యాయురాలు జె.కల్యాణి మాట్లాడుతూ పోషకాహారం లోపం లేదా హార్మోన్ల ప్రభావం వల్ల అప్పుడప్పుడు ఇటువంటివి జరుగుతుంటాయని విద్యార్థులకు వివరించారు.

– నర్సయ్యపేట(చోడవరం), న్యూస్‌టుడే


చిన్న సైజు గుడ్డు

విహార యాత్రలో విషాదం

★ ఇన్నోవా వాహనంపై బోల్తాపడిన పారిశుద్ధ్య లారీ

★ సికింద్రాబాద్‌కు చెందిన నలుగురికి తీవ్ర గాయాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : విశాఖ జిల్లా అందాలు.. ఇక్కడ జరిగే ఉత్సవాలు చూడటానికి వచ్చిన ఓ కుటుంబం అనుకోని సంఘటనతో ఆసుపత్రి పాలైంది. అయితే అందరూ గాయాలతో బయటపడటంతో ఊపిరి పీల్చుకున్నారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన రాచకొండ ఆదిబాబు శరత్‌రావు సికింద్రాబాద్‌లో స్థిరపడ్డారు. విశాఖ ఉత్సవ్, నగరంలోని పర్యాటక ప్రాంతాలు చూసేందుకు ఆయన తన భార్య వీణ, కుమార్తె భవజ్ఞ, వ్యక్తిగత సహాయకుడు చరణ్‌తో కలసి గురువారం విశాఖ వచ్చారు. నగరంలోని ప్రముఖ నక్షత్రాల హోటల్‌లో బస చేశారు. శుక్రవారం అరకు, నగరంలోని పలు పర్యాటక ప్రాంతాలు, విశాఖ ఉత్సవ్ వేడుకలను తిలకించారు. శనివారం ఉదయం సింహాచలం అప్పన్నను దర్శించుకుని, హోటల్ ఖాళీ చేసి వెళ్లిపోవాల్సి ఉంది. శనివారం ఉదయం హోటల్ నుంచి తమ ఇన్నోవా వాహనంలో విశాఖ హనుమంతువాక మీదుగా సింహాచలం బయలు దేరారు. చినగదిలి నార్త్ షిర్డీసాయిబాబా ఆలయం కూడలి వద్దకు వచ్చేసరికి పక్క రోడ్డులో ఎదురుగా వేగంగా వస్తున్న పారిశుద్ధ్య లారీ అదుపు తప్పి అక్కడున్న సిగ్నల్ స్తంభాన్ని ఢీకొని వీరు వెళ్తున్న ఇన్నోవాపై తిరగబడింది. ఇన్నోవా నుజ్జయ్యింది. అందులో ప్రయాణిస్తున్న నలుగురికీ తీవ్ర గాయాలయ్యాయి. డ్రయివింగ్ చేస్తున్న చరణ్ సీటులోనే ఇరుక్కున్నాడు. మిగిలిన ముగ్గురిని సమీపంలోని అపోలో ఆసుపత్రికి తరలించారు. స్థానికులు సమీపంలో ఉన్న ఓ పొక్లెయిన్‌ను సహాయంతో లారీని తప్పించడంతో చరణ్‌ను బయటకు తీశారు. అయితే అతనికి కాలు విరిగిపోయింది. తలకు గాయం కావడంతో 14 కుట్లు వేశారు. శరత్‌రావుకు నుదిటిపై గాయమైంది. ఆయన భార్య వీణకు చేయి విరిగిపోయింది. కుమార్తె భవజ్ఞకు దవడ విరిగిపోయింది. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్.ఐ. అప్పారావు దర్యాప్తు చేస్తున్నారు.


నుజ్జయిన కారు

డ్రయివర్ మద్యం మత్తులో ఉన్నాడా?

జి.వి.ఎం.సి. అద్దెకు తీసుకున్న లారీనీ ఓ కాంట్రాక్టరు తిప్పుతున్నాడు. అందులో కాంట్రాక్టు డ్రయివరుగా పెదగదిలికి చెందిన దేముడు విధులు నిర్వహిస్తున్నాడు. మద్యం మత్తులో వాహనం నడుపుతున్నాడనే కారణంతో అతడికి పోలీసులు బ్రీత్ ఎనలైజర్ పరీక్ష నిర్వహించారు. అయితే అది 50 మాత్రమే చూపించింది. కె.జి.హెచ్.లో కూడా పరీక్షలు చేయించారు. కాగా ముందురోజు ఓ కార్యక్రమంలో మద్యం తాగినట్లు సమాచారం. కమిషనర్ ముడసర్లోవ డంపింగ్ యార్డుకు వస్తున్నట్లు సమాచారం రావడంతో అక్కడున్న ఖాళీ వాహనాలను వెంటనే తరలించాల్సిందిగా అక్కడి అధికారులు ఆదేశించారు. దీంతో బి.ఆర్.టి.ఎస్.లోని బస్సులు, అంబులెన్స్‌లు మాత్రమే వెళ్లాల్సిన దారిలో వేగంగా పోనిస్తూ ఆటోను ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఈ ప్రమాదం జరిగింది. తమకు తీవ్ర గాయాలైనా జి.వి.ఎం.సి.కి చెందిన అధికారులు తమకు ఎలాంటి సహకారం అందించలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.


చికిత్స పొందుతున్న శరత్‌రావు


వీణ


డ్రయివరు సీటులో ఇరుక్కుపోయిన చరణ్


భవజ్ఞ

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

అనకాపల్లి పట్టణం: పట్టణంలోని విజయరామరాజుపేటలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని ఉరివేసుకుని ఆత్మహత్యకు యత్నించింది. పట్టణ ఎస్సై వి.శ్రీనివాసరావు కథనం మేరకు.. గవరపాలెంలోని ఓ కళాశాలలో చదువుతున్న చిట్టి కరుణ శనివారం ఇంట్లో ఫ్యాన్‌కి ఉరి వేసుకుంది. గమనించిన కుటుంబీకులు ఎన్టీఆర్ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యులు కేజీహెచ్‌కు పంపారు. ఇదే కళాశాల వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తున్న భర్నికాన శంకర్ అనే యువకుడు తిట్టాడని మనస్తాపంతో ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లుగా విద్యార్థిని తల్లి గీత పోలీసులకు ఫిర్యాదుచేశారు. ఇతనితోపాటు లౌలి అనే మరో యువకుడికి కూడా ఈ సంఘటనలో ప్రమేయం ఉందని ఫిర్యాదు చేయడంతో ఆమేరకు కేసు నమోదు చేశారు.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 98; డ్రెస్‌డ్: 166; స్కిన్‌లెస్: 176. వెన్‌కాబ్: ఫారం గేటు ధర: 89; లైవ్: 104; డ్రెస్‌డ్: 143; స్కిన్‌లెస్: 168. (కిలోకి – రూపాయలలో)

రోడ్డుప్రమాదంలో ఒకరికి తీవ్రగాయాలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : ప్రత్తిపాడు సమీపంలో శనివారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. ఎస్సై అశోక్ వివరాల ప్రకారం.. హైదరాబాదు నుంచి విశాఖ వెళ్తున్న కారు, ప్రత్తిపాడు సమీపంలోని పుత్రచెరువు కూడలి వద్ద హైవే నుంచి ఊళ్లోకి వస్తున్న టిప్పరు ఢీకొన్నాయి. ఘటనలో కారులో ప్రయాణిస్తున్న విశాఖకు చెందిన రొంగల శ్రీనివాసరావుకు గాయాలయ్యాయి. ప్రత్తిపాడు సీహెచ్‌సీలో చికిత్స చేయించినట్లు ఎస్సై చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


క్షతగాత్రుడు శ్రీనివాసరావు

ఉద్యోగావకాశాలు

WANTED

Experienced CIVIL ENGINEERS on temporary basis for 2 years with minimum experience of 8-10 years. Qlf: B.Tech/M.Tech. Age : Below 45 years. Well versed with Structural and Civil Works. Salary will commensurate with the Experience.
Walk-in-interview on 2nd & 3rd January, 2018 (Tuesday & wednesday) from 10.00 AM to 4.00 PM

Contact No.: 08922-248943, 248911

DIVI'S LABORATORIES LIMITED
Chippada, Via Tagarapuvalasa, Vizag Dist.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

సహకార సంఘాల కంప్యూటరీకరణకు చర్యలు

డీసీసీబీ ఛైర్మన్ సుకుమార వర్మ

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం: జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో (పీఏసీఎస్) రికార్డుల కంప్యూటరీకరణకు అంతా సిద్ధం కావాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ సుకుమారవర్మ అన్నారు. శనివారం జడ్పీ సమావేశ మందిరంలో పీఏసీఎస్ కంప్యూటరైజేషన్‌పై నిర్వహించిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం దేశంలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో కంప్యూటరీకరణ కోసం 2016-17 బడ్జెట్‌లోనే నిధులు కేటా



సహకార సంఘాల కంప్యూటరైజేషన్ కార్యశాలలో మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్‌పర్సన్ సుకుమారవర్మ

యించిందన్నారు. ఇందులో భాగంగా ప్రతీ పీఏసీఎస్‌లో దస్త్రాల కంప్యూటరీకరణకు రూ.3 లక్షలు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఈ మొత్తంలో కేంద్ర ప్రభుత్వం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 35శాతం, మిగిలిన 5శాతం నిధులను ఆప్కాబ్, డీసీసీబీ, పీఏసీఎస్‌లు భరిస్తాయన్నారు. ఈ అవకాశాన్ని సంగం కార్యదర్శులు సద్వినియోగం చేసుకుని రికార్డులను కంప్యూటరీకరించుకోవాలని సూచించారు. పీఏసీఎస్ లావాదేవీలన్నీ ఆన్‌లైన్ కావడం వల్ల సేవల్లో పారదర్శకత పెరుగుతుందన్నారు. జిల్లా సహకారశాఖ అధికారి ఎన్‌డీ మిల్టన్ మాట్లాడుతూ సహకార సంఘాల కంప్యూటరీకరణ పర్యవేక్షణకు జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కమిటీలు ఏర్పాటుచేసినట్లు చెప్పారు. డీసీసీబీ సీఈవో డీవీఎస్ వర్మ మాట్లాడుతూ పీఏసీఎస్ సీఈవో, బ్రాంచి మేనేజర్, ఆడిటర్లు సమన్వయంతో ఉమ్మడి కార్యాచరణను తయారుచేసుకుని కంప్యూటరీకరణ నిర్వహించాలన్నారు. అంతకు ముందే సంఘాలన్నీ ఆడిట్ పూర్తి చేసుకోవాలన్నారు. జిల్లా సహకార ఆడిట్ అధికారి ప్రతి వారం సమీక్షలు నిర్వహించి ఆడిట్ ప్రగతిని ఎప్పటికప్పుడు ప్రధాన కార్యాలయానికి నివేదికలు అందజేయాలన్నారు. ఆడిట్ నివేదికల్లో జిల్లా ఆడిట్ అధికారి, డీసీసీబి సీఈవో సవరించడానికి అవకాశం లేని వాటిని డీఎల్ఐఎమ్‌సీకి పంపిస్తామన్నారు. అందులో గుర్తించిన తేడాలకు సంబంధించిన బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ప్రక్రియంతా పూర్తిచేసుకుని జనవరి నెలాఖరునాటికి సంఘాలన్నీ కంప్యూటరీకరణకు సిద్ధంగా ఉండాలన్నారు. సహకార సంఘం ప్యాకల్టీ సత్యనారాయణ రెడ్డి రికార్డులు కంప్యూటరీకరణపై కార్యదర్శులకు అవగాహన కల్పించారు.

రోలుగుంట, న్యూస్‌టుడే

రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి... సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ప్రభుత్వం చేస్తున్న అనేక ప్రయత్నాలు ఆశించిన ఫలితాలను ఇవ్వడంలేదు. అయినా ప్రభుత్వం వివిధ పథకాల కింద నిధులు వెచ్చిస్తూనే ఉంది. ఈ క్రమంలోనే వర్మీ కంపోస్టు తయారీ, నాడెప్ యూనిట్ల నిర్మాణం, ప్రస్తుతం తడి, పొడి చెత్తలతో ఎరువుల తయారీ.. ఇలా పేరు ఏదైనా ఒకే లక్ష్యంతో చేస్తున్న ప్రయత్నం విఫలమవుతోంది. దీనికి ప్రధాన కారణం రైతుల్లో తగినంత అవగాహన, చైతన్యం లేకపోవడమే. అధికారులు కొంచెం చొరవచూపితే తప్పకుండా ఆశించిన లక్ష్యాలు నెరవేరతాయనడంలో సందేహం లేదు.



వర్మీకంపోస్టు యూనిట్

మారుతోంది తీరు.. పెరగాలి జోరు!

సేంద్రియ ఎరువుల తయారీకి ప్రోత్సాహకాలు

రైతుల చొరవతోనే సత్ఫలితాలు

తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించాలనే లక్ష్యంతోనే వ్యవసాయ శాస్త్రవేత్తలు అనేక మార్గాల్లో అధ్యయనం చేసి వాటిని రైతుల్లోకి తీసుకెళ్లేందుకు యత్నిస్తుంటారు. ఈ క్రమంలోనే పదేళ్ల క్రితం వర్మీ కంపోస్టుల ద్వారా సేంద్రియ ఎరువుల తయారీని ప్రవేశపెట్టారు. ఈ పథకం ద్వారా సన్న, చిన్నకారు రైతులకు ఎరువుల తయారీ యూనిట్ ఆధారంగా వానపాములకు, షెడ్ల నిర్మాణానికి రూ. ఆరు వేల నుంచి రూ.10వేల వరకు ఆర్థికసాయం అందించారు. వీటివల్ల ఆశించినంత ప్రయోజనం లేకపోయినా అలాగే అయిదేళ్లపాటు కొనసాగించారు. ఒక్కో మండలానికీ కనీసం 10 నుంచి 40, 50 వరకు వర్మీ కంపోస్టు యూనిట్లు నిర్మించారు. అధిక సంఖ్యలో నిర్మించినట్లు రికార్డుల్లో చూపించినా క్షేత్రస్థాయిలో ప్రస్తుతం ఎక్కడా ఇవి కనిపించడం లేదు.

మూలకుచేరిన 'నాడెప్'

రైతుల వ్యవసాయ పాకల వద్ద రోజూ ఉత్పత్తి అయ్యే చెత్తను ఓ తొట్టెలో నిల్వచేయడం ద్వారా సుమారు ఏడాదికి సగటున ఓ టన్ను సేంద్రియ ఎరువు తయారయ్యేలా రూపొందించిన నాడెప్ యూనిట్లను ప్రవేశపెట్టారు. ఇందుకోసం ఉపాధి హామీ పథకం కింద తొట్టె నిర్మాణానికి పరిమాణాన్ని బట్టి రూ.10వేల నుంచి రూ.50వేల వరకు రైతులకు సాయంచేశారు. ఈ విధంగా జిల్లాలో సుమారు 18 వేల నాడెప్ యూనిట్ల నిర్మాణమే లక్ష్యంగా చేసుకుని శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే ఇప్పటివరకు జిల్లాలో 15వేల యూనిట్లు నిర్మించారు. మిగిలిన మూడు వేలు శరవేగంగా నిర్మించడానికి చర్యలు తీసుకుంటున్నారు. వీటిలోనూ 60 శాతానికి పైగా వృథాగా ఉండిపోయాయని ఉపాధి హామీ సిబ్బందే వెల్లడించారు.



↑ రోలుగుంటలో నిర్మాణం పూర్తయిన సంపద యూనిట్



నాడెప్ యూనిట్

నిర్మాణంలోనే సంపద కేంద్రాలు

తాజాగా గ్రామాల్లో తడి, పొడి చెత్తల నుంచి సేంద్రీయ ఎరువుల తయారీ పేరుతో సంపద యూనిట్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే ఇప్పటివరకు జిల్లాలో 224 యూనిట్లు నిర్మించారు. గ్రామాల్లో జనాభా ప్రాతిపదికన నిధులు వెచ్చించారు. 20వేల లోపు జనాభా నుంచి మొదలుకుని 10వేల మంది వరకు ఉన్న గ్రామాలకు ఆయా యూనిట్లు మంజూరు చేశారు. దీనికోసం కనీసం రూ. రెండు లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఒక్కో యూనిట్‌కు నిధులను కేటాయించారు. దీనిలో భాగంగానే జిల్లాలో తొలి ప్రయత్నంగా నాతవరంలో శ్రీకారం చుట్టారు. ఆ తరువాత మండలాలకు విస్తరించారు. ఉపాధి హామీ నిధులు కేటాయించి యూనిట్లు నిర్మించి పంచాయతీలకు అప్పగిస్తే తడి, పొడిచెత్తలతో ఆయా పంచాయతీలే ఈ ప్రక్రియ చేపట్టాలి. ఇందుకోసం గ్రామాల్లో షెడ్లు నిర్మించి అక్కడే బోర్లు తీయించి గ్రామంలో సేకరించిన చెత్త ద్వారా ఎరువులు తయారీచేయాలని దీని సంకల్పం. ఇందుకు జిల్లావ్యాప్తంగా సన్నాహాలు చేస్తున్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో షెడ్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఎరువుల తయారీ ప్రక్రియ పంచాయతీలే చేపట్టాలి. ప్రస్తుతం ఈ పనులు నత్తనడకలా సాగుతున్నాయి.

రైతుల్లో ఆసక్తి ఉండాలి



ప్రయోజనం లేకుండా ఏ పథకాన్ని ప్రభుత్వం రూపొందించదు. దీనివెనుక అనేకమంది శాస్త్రవేత్తల అధ్యయనాలు, నిపుణుల అనుభవాలు ఉంటాయి. అంతటి శ్రమకోర్చి రూపొందించే పథకాలు వినియోగించుకోడానికి తొలుత రైతుల్లో ఆసక్తి కలగాలి. అప్పుడే వాటివల్ల ఎంత ప్రయోజనమో స్పష్టత ఏర్పడుతుంది. తద్వారా వాటి విలువ తెలుస్తుంది.

– పి.విజేత, వ్యవసాయ అధికారిణి, రోలుగుంట

'నాడెప్' మంజూరు నిలిపివేత



పశువుల గెత్తంతో ఆ పరిసరాల చెత్త, చెదారాలతోనూ ఎరువుల తయారీకి రైతుల కళ్లాల్లో నిర్మించే నాడెప్ యూనిట్లు కొత్తవి మంజూరు చేయడం నిలిపివేశాం. గతంలో మంజూరుచేసి నిర్మించకుండా వదిలేసిన వాటినే రైతులతో పూర్తిచేయించే ప్రయత్నం చేస్తున్నాం.

– ఎం.ఆనందరావు, ఏపీడీ, ఉపాధి హామీ, విశాఖపట్నం

మంచు దుప్పట్లో అరకులోయ





వాహన పైభాగంలో మంచు

అత్యల్ప ఉష్ణోగ్రతల నమోదు

వాహనాలపై పేరుకుపోతున్న మంచు

విశాఖ మన్యంలో రోజురోజుకూ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడుతున్నాయి. రోజంతా చలిగాలుల తీవ్రత కొనసాగుతోంది. రెండు రోజులుగా అరకులోయలో రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు 4 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి. చలి తీవ్రత పెరగగా, ఉదయం 9.30 గంటల వరకు మంచు ముసుగు తొలగడం లేదు. ఈ నెలలో అత్యల్ప ఉష్ణోగ్రతలు రెండు రోజులుగా నమోదవుతుండటంతో అరకులోయ పరిసర ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు, ఇళ్ల పైకప్పులు, వాహనాలపై మంచు మందంగా పేరుకుపోతోంది. అరకులోయలో ఇంతకు ముందెన్నడూ ఇలాంటి వాతావరణం చూడలేదని స్థానికులు చెబుతున్నారు. మంచు ముద్దలుగా పేరుకోవడంతో స్థానికులతోపాటు పర్యటకులూ కొత్త అనుభూతికి లోనవుతున్నారు. – న్యూస్‌టుడే, అరకులోయ పట్టణం



అవగాహన నడకలో కేన్సర్ విజేతలు

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన నడక

ఎం.వి.పి.కాలనీ, న్యూస్‌టుడే : ప్రస్తుతం మహిళల్లో పెరుగుతున్న రొమ్ము క్యాన్సర్‌పై అందరిలో చైతన్యం తీసుకువచ్చేందుకు మహాత్మాగాంధీ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో క్యాన్సర్ విజేతలతో అవగాహన నడక నిర్వహించారు. శనివారం ఉదయం కైలాసగిరి రోప్‌వే దరి వుడా ఆరోగ్య ప్రాంగణంలో నడక నిర్వహించారు. జనవరి 7న నగరంలో నిర్వహించే పింక్‌థాన్ కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఆసుపత్రి ఎం.డి. డాక్టర్ వి.మురళీకృష్ణ, పింక్‌థాన్ ప్రతినిధులు కిరణ్మయి, శిరీష, విజయా మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సాజిద, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

D.Ed / B.Ed పూర్తి చేసిన
టీచర్ ఉద్యోగార్థులకు
సువర్ణావకాశం
Sreedhar's CCE వారి
TET/DSC
శిక్షణా కార్యక్రమం
4-1-18
Sreedhar's
COLLEGE FOR COMPETITIVE EXAMS
Suryaraopet, VIJAYAWADA-2.
Ph: 2438383, 2441177, 9392668899
www.sreedharscce.com

TET
ఇంటెన్సివ్ ప్రోగ్రామ్: 3-1-18, 8 am - 8 pm
టెట్‌లో 2 సార్లు (2010, 2012) స్టేట్ 1stలు,
DSCలో 3 సార్లు (2008, 2010, 2012) స్టేట్ 1stలు
సైకాలజీ బ్రహ్మ శ్రీ చంద్రశేఖర్ గారిచే బ్యాచ్ ప్రారంభం
STAR బ్రహ్మాస్
50 బిల్డింగ్స్, కాకినాడ.
9032686069
8019013199

అనకాపల్లి

సినిమాలు

రాజా : **ఒక్క క్షణం**
రామచంద్ర : **2 కంట్రీస్**
శ్రీసత్యనారాయణ : **హలో**
శ్రీ సత్యనారాయణ స్క్రీన్2- **జుమాంజి**
షిర్డిసాయి : **నీ ప్రేమే నా ప్రాణం**
పర్తిసాయి : **ఎంసీఏ**
వేంకటేశ్వర : **ప్రాజెక్ట్ జెడ్**

బెల్లం ధరలు

అనకాపల్లి బెల్లం మార్కెట్‌లో శనివారం 18,940 దిమ్మలు అమ్మకాలు చేశారు.



రకం	ధర పదికిలోలు రూ.
రంగులు	359
మధ్యరకాలు	330
నాసిరకాలు	289

బాధిత కుటుంబానికి నష్టపరిహారం

తేగాడ(కశింకోట): మండలంలోని తేగాడ గ్రామంలో విద్యుదాఘాతానికి గురైన బాధిత కుటుంబానికి శనివారం నష్టపరిహారం అందజేశారు. ఇటీవల విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన నీటిపల్లి లక్ష్మి వారసుడు అజయ్‌కుమార్‌కు రూ.లక్ష చెక్కును ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ చేతులమీదుగా అందజేశారు. ఏఈ బి.వి.కె.ప్రకాష్ పాల్గొన్నారు.

ఆవిష్కరణలు ఐఐటీల్లోనే కాదు.. పదిలోపు తరగతులుండే పాఠశాలల్లోనూ జరుగుతాయి. చేయాల్సిందల్లా వారిని గుర్తించి ప్రోత్సహించడమే. ఈ ఏడాది జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్తాచాటి.. జాతీయస్థాయిలో గుర్తింపు పొందేందుకు ప్రయత్నిస్తున్నారు. వీటిలో రైతులకు మేలు చేసే పరికరాలు కొన్నుంటే.. విద్యుత్తు, నీరు పొదుపు చేసే ఉపకరణాలు మరికొన్ని ఉన్నాయి. పరిశోధనల్లో రాణిస్తున్న విద్యార్థులకు అటల్ టింకరింగ్, ఇతర పథకాల ద్వారా మరింత చేయూతనిస్తే వచ్చే ఏడాది సైతం మంచి ఫలితాలు వస్తాయి.



నూతన ఆవిష్కరణలతో అదరగొట్టిన బాలబాలికలు



విజ్ఞానం.. వినూత్నం..

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే

పిల్లల్లో దాగి ఉన్న సృజనాత్మకత, శాస్త్రీయ దృక్పథాన్ని వెలుగులోకి తెచ్చి, స్థానిక సమస్యలకు పరిష్కారం కనుగొనేందుకు ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం శాస్త్ర సాంకేతిక మండలి ద్వారా ప్రాంతీయ సైన్స్ కేంద్రాలు, సైన్స్ పట్టణాలు, త్రీడీ థియేటర్లు, సంచార సైన్స్ ప్రయోగశాలల ఏర్పాటుకు సిద్ధం చేస్తోంది. పరిశోధనల వైపు అడుగులు వేసేందుకు ఈ సైన్స్ కాంగ్రెస్‌లు ఉత్ప్రేరకంగా పనిచేస్తాయి. విద్యార్థులు మరిన్ని వినూత్న ఆలోచనలతో నూతన సంవత్సరంలో కొత్త ప్రయోగాలు, ప్రాజెక్టులు తయారు చేయాల్సి ఉంది. దీనికి ఉపాధ్యాయుల సహకారం తప్పనిసరి.



కషాయాలతో వ్యవసాయ ప్రదర్శనలో విద్యార్థులు

తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం..



ప్రాజెక్టును వివరిస్తున్న లిఖిత్

నేను ఇళ్లలో రోజువారీ వాడే నీరు వృథా కాకుండా తక్కువ నీటితో ఎక్కువ పనులు జరిగేలా ఏరియాటర్ ప్రాజెక్టు తయారుచేశాను. ఈ ఏరియాటర్ పరికరాన్ని ఇళ్లలో ఉన్న నీటిట్యాంకుగాని, వంటగది, స్నానపు గదుల్లో నీటివైపునకు అమర్చడం వల్ల తక్కువ నీటితో ఎక్కువ పనులు చేసుకోవచ్చు. దీంతో నీరు పొదుపు అవుతుంది. ఈ ప్రాజెక్టు విశాఖ జిల్లాలో జరిగిన జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్ ప్రదర్శన ఎంపిక చేసిన పది ఉత్తమ ప్రదర్శనల్లో ఒకటిగా నిలిచింది. అంతేకాకుండా ఒంగోలులో డిసెంబర్ 2, 3వ తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ ఉత్తమ ప్రదర్శనగా నిలిచింది. వచ్చే ఏడాది మరిన్ని ప్రయోగాలు చేస్తా.

- సీహెచ్.లిఖిత్, తొమ్మిదో తరగతి, డీఏవీ పాఠశాల, అనకాపల్లి

పర్యావరణ హిత కషాయాలతో..

రసాయన పురుగు మందులకు ప్రత్యామ్నాయంగా పర్యావరణహిత కషాయాలు తయారుచేశాం. వావిలాకు కషాయం, జిల్లేడు ఆకు, మారేడు, వేప, కానుగ, ఉమ్మెత్త, సీతాఫల ఆకుల రసాన్ని గోమూత్రంతో కలిపి చేసిన మిశ్రమం చెద నివారణకు చక్కగా పనిచేస్తుంది. టమాట పంటలో పురుగు నాశనం చేయడానికి పెరుగుతో మందు, పంటలకు హాని చేసే అన్ని కీటకాలను నియంత్రించడానికి బ్రహ్మాస్త్రం తయారు చేశాం. ఇటీవల ఆంధ్రా యూనివర్సిటీలో జరిగిన బాలల సైన్స్ కాంగ్రెస్‌లో మేము తయారు చేసిన కషాయాలను రాష్ట్ర మానవవనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు, శాంతిభట్నాగర్ అవార్డు గ్రహీతలైన 8 మంది శాస్త్రవేత్తలు ఎంతో మెచ్చుకున్నారు. మాకు మొదటి బహుమతి లభించింది. ప్రభుత్వం తరుపున ఇద్దరికీ ట్యాబ్‌లు వచ్చాయి. 'పర్యావరణ హిత కషాయాల వినియోగం - సుస్థిర వ్యవసాయానికి సోపానం' అనే ప్రాజెక్టును ఇప్పుడు రాష్ట్రస్థాయిలో జరిగే సైన్స్ కాంగ్రెస్‌కు సిద్ధం చేశాం.

- కె.కోమలిదేవి, పి.రూపాదేవి, తొమ్మిదో తరగతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దిబ్బపాలెం

రైతులకు ప్రయోజనం కలిగేలా..



బహుళ ప్రయోజన ప్రదర్శనలో నాగలక్ష్మి

రైతులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం వచ్చేలా బహుళ ప్రయోజన ప్రాజెక్టు తయారుచేశాను. సాధారణంగా కోళ్ల పరిశ్రమలో వచ్చే వ్యర్థాలను బయటకు వేయడం వల్ల నీటి, వాయు కాలుష్యం జరుగుతుంది. అలా జరగకుండా పైన కోళ్ల పరిశ్రమ పెట్టి, దాని నుంచి వచ్చే వ్యర్థాలను కింద రొయ్యల తొట్టెలోకి పంపితే అవి ఆహారంగా తీసుకుంటాయి. ఈ తొట్టెలో నీళ్లు మార్పిడి చేసినప్పుడు ఆ నీటిని పంట పొలాలకు పంపితే రైతులకు సహజ ఎరువులు, భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధించవచ్చు. దీంతో కాలుష్యం తగ్గుతుంది.

- వి.నాగలక్ష్మి, పదో తరగతి, భాష్యం పాఠశాల, అనకాపల్లి

రైతు ఆర్థికాభివృద్ధే లక్ష్యంగా..

నీటి వృథాను అరికట్టి వివిధ పంటలకు ఎంత నీరు అవసరమో, అంతే నీటిని ఉపయోగించి ఎళ్లవేళలా పంటలు పండించడం నా ప్రాజెక్టు ఉద్దేశం. దీని ద్వారా రైతులు నేలసారాన్ని బట్టి పంటలు వేయడం, ఎక్కువ నీటి వినియోగాన్ని అరికట్టి, పంట దిగుబడి పెంచి ఆర్థికాభివృద్ధిని సాధించవచ్చు. ప్రతి రైతు ఇంట సిరులు పండాలన్నదే మా లక్ష్యం. ఈ ప్రదర్శనను ఇటీవల ఏయూలో జరిగిన బాలల సైన్స్ కాంగ్రెస్‌లో ఉత్తమ ప్రాజెక్టుగా నిలిచింది.



- ఎం.కావ్య, కె.మోదకొండమ్మ, పదో తరగతి, సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, తాళ్లపాలెం

అంతరిక్షంలో గృహ సముదాయ నమూనా..

భూమి ఏర్పడిన ప్రారంభంలో జీవుల మనుగడకు చాలా అనుకూలంగా ఉండేది. కాని ప్రస్తుత రోజుల్లో సాంకేతికత పెరిగి కాలుష్యం పెరుగుతుందని, భవిష్యత్తులో జీవుల మనుగడ కష్టమని నాసా వారు తెలిపారు. దీంతో నా స్నేహితులలో కలిసి అంతరిక్షంలో అనేక కాలనీలు నిర్మించి, ఒక్కో కాలనీలో 10వేల నుంచి 15వేల వరకు జనాభా ఉండే విధంగా భవిష్యత్తులో ఉపయోగపడే విధంగా అన్ని వసతులతో ఒక నమూనా తయారుచేశా. ఈ ప్రాజెక్టుకు మంచి గుర్తింపు లభించింది. దీన్ని నాసా వారికి పంపించాం.



- కుష్మిత, తొమ్మిదో తరగతి, శ్రీచైతన్య పాఠశాల, అనకాపల్లి

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కశింకోట, న్యూస్‌టుడే: విద్యాప్రమాణాలు ఉపాధ్యాయుల ద్వారానే అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద శనివారం సాయంత్రం యూటీఎఫ్ క్యాలెండరు, డైరీని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులంతా నాణ్యమైన విద్య అందించి విద్యార్థుల ఎదుగుదలకు తోడ్పడాలన్నారు. ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, మండల విద్యాశాఖాధికారి మధుసూదనరావు తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీధర్, యూటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వి.శివప్రసాద్, రమేష్, రాష్ట్ర కౌన్సిలర్ అలివేలు, సలీం, నూకఅప్పారావు, శ్రీను, పల్లా బాబ్జి, పోతురాజు, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

పాడిరైతుల అభివృద్ధే ధ్యేయం

బయ్యవరం(కశింకోట), న్యూస్‌టుడే: పాడిరైతుల అభివృద్ధే విశాఖ డెయిరీ ధ్యేయమని డైరెక్టరు మలసాల రమణరావు అన్నారు. మండలంలోని బయ్యవరం పాల ఉత్పత్తి సహకార సంఘంలో పాడి రైతులకు శనివారం బోనస్‌లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ కృషి ఆసుపత్రి సీఈవో ఆడారి ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా 240 మంది పాడిరైతులకు రూ.4.90 లక్షల బోనస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎల్.అప్పారావు, తెదేపా నాయకులు ఎస్‌కె.బాబర్, గొల్లవిల్లి సన్యాసిరావు, శీరం వెంకటలక్ష్మి, సిహెచ్.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

భాజపా బలోపేతానికి బూత్‌స్థాయి కమిటీలు

నెహ్రూచౌక్(అనకాపల్లి), న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీని బలోపేతానికి బూత్‌స్థాయి కమిటీలు కృషి చేయాలని భాజపా పట్టణ అధ్యక్షుడు కోలపర్తి శ్రీను తెలిపారు. విజయ రెసిడెన్సీలో శనివారం ఆయన అధ్యక్షతన పార్టీ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా కార్యవర్గ సభ్యులు బుద్ద లక్ష్మీనారాయణ హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో 5 పోలింగ్ బూత్ కమిటీలకు ఇన్‌ఛార్జిలను నియమిస్తారన్నారు. కొణతాల అప్పలరాజు, భర్నికాన నర్సింహమూర్తి, ఉడా రమేష్, కోరిబిల్లి సోమునాయుడు, కేవీ ప్రభాకర్ పాల్గొన్నారు.



జగన్నాథస్వామికి వెండి హస్తాలు

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: అనకాపల్లి మల్లిమణుగులవారి వీధిలో ఉన్న హరేకృష్ణ సత్సంగ మందిరంలోని జగన్నాథస్వామి మూల విరాట్టుకు వెండి హస్తాలు తొడిగారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీ నర్సింహస్వామికి మహాకుంభాభిషేకం, సుభద్ర, బలభద్ర సమేత జగన్నాథస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్లభ కృష్ణ ప్రేమదాస ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో కృష్ణ భక్తులు పాల్గొన్నారు.



ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలు

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

నెహ్రూచౌక్(అనకాపల్లి), న్యూస్‌టుడే : పట్టణంలో వైష్ణవి టెక్నో పాఠశాలలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కె.కోమలిదేవి మాట్లాడుతూ నూతన సంవత్సరం, సంక్రాంతి సందర్భంగా ఈ పోటీలు ఏర్పాటు చేశామన్నారు. పోటీలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ముఖ్య అతిథిగా హాజరైన మళ్ల సురేంద్ర చేతుల మీదుగా అందించారు. ప్రిన్సిపల్ ప్రసాద్ గోరు, కరాటే శిక్షకుడు డి.నూకరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కశింకోట, న్యూస్‌టుడే: ఆర్ఈసీఎస్ పరిధిలోని కశింకోట, బయ్యవరం, తేగాడ తదితర గ్రామాల్లో ఆదివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ బి.వి.కె. ప్రకాష్ తెలిపారు. 33 కెవి లైన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. దీనికి వినియోగదారులు సహకరించాలన్నారు.

విద్యుత్తు బిల్లుల వసూలు

అనకాపల్లి, న్యూస్‌టుడే: ఆదివారం విద్యుత్తు బిల్లులు చెల్లించవచ్చనని డివిజనల్ ఇంజినీర్ ఎల్.మహేంద్రనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక గవరపాలెంలోని విద్యుత్తు రెవెన్యూ కార్యాలయంతోపాటు ఎలమంచిలి, చోడవరంలోని కార్యాలయాల్లోనూ బిల్లులు స్వీకరిస్తారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 35324, 80085 35323
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

అనకాపల్లి

(Dwaraka) https://t.me/telugudailynews

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నెహ్రూచౌక్(అనకాపల్లి) : పట్టణంలో శ్రీసంతోషిమాత ఆలయం 41వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎస్.కామేశ్వరరావు ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచే సంతోషిమాత అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ధనుర్మాస సమారాధన జరిగాయి. అనంతరం ఆలయం వద్ద మధ్యాహ్నం భారీ అన్నసమారాధన జరిగింది. ఆలయ ఛైర్మన్ దాడి వాసు, ఈవో టీఎన్ఎస్.శర్మ పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్‌పై చైతన్యం తీసుకురావాలి


డీఈని నిలదీస్తున్న ఎమ్మెల్యే

అనకాపల్లి, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్‌పై ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. జనవరి 2 నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి కార్యక్రమాన్ని జీవీఎంసీ జోన్ పరిధిలో ఏడు ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్థానిక నూకాలమ్మ కోవెలలో శనివారం జన్మభూమి కార్యక్రమాల రూపకల్పనపై వివిధ శాఖల అధికారులు, పార్టీ నేతలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రావుగోపాలరావు కళాకేంద్రం, మాధవ సదన్, భీమునిగుమ్మం, కోట్నివీధి, నూకాలమ్మ కోవెల, గవరపాలెం మళ్ల జగన్నాథం కళ్యాణ మండపంతోపాటు జీవీఎంసీలో విలీనమైన గ్రామాలకు సంబంధించి కొత్తూరు నర్సింగరావుపేటలో జన్మభూమి సభలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. గత జన్మభూమిలో ఇచ్చిన దరఖాస్తుల్లో ఎన్ని పరిష్కరించారు, ఒకవేళ పరిష్కారం చెయ్యకపోతే కారణాలను అధికారులు తెలపాలన్నారు. శంకరం గృహనిర్మాణ పథకం వద్ద ప్రస్తుతం మౌలిక వసతుల పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ప్రజలు చెత్తను రహదారులు, మురుగుకాలువల్లో వెయ్యకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.

అధికారులను నిలదీసిన ఎమ్మెల్యే

'జీవీఎంసీలో ఇంజినీరింగ్, ప్రణాళికా విభాగం అధికారుల మధ్య సమన్వయం లోపించింది. దీనివలన అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయి. రెండు శాఖలు జోనల్ కార్యాలయంలోనే ఉంటాయి. అయినా ఇండియా, పాకిస్తాన్‌లా జీవీఎంసీలోని అధికారులు వ్యవహరిస్తున్నా'రని ఎమ్మెల్యే పీలా అధికారులను నిలదీశారు. 'పట్టణంలోని అన్ని సామాజిక వర్గాలకు అవసరమైన కమ్యూనిటీ భవనాల నిర్మాణానికి రూ.3.84 కోట్లు నిధులు మంజూరు చేశాను. మొత్తం 23 పనులు చెయ్యాల్సిందిగా తెలిపాం. అయినా ఇంతవరకు ప్రతిపాదనలు సిద్ధం చెయ్యలేదు. నాయిళ్లవీధి, చింతావారివీధి రహదారులు విస్తరించాం. మురుగుకాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేశాం. అయినా ఇంత వరకు టెండర్లు పిలిచి పనులు మాత్రం ప్రారంభించలేదు. అధికారులు నిర్లక్ష్యం వలన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుం'దని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో చేస్తున్న ఇతర అభివృద్ధి పనులు కూడా నత్తనడకన సాగుతున్నాయన్నారు. జోనల్ కమిషనర్ సుబాని, ప్రణాళికా విభాగం అధికారి అమ్మాజీరావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ జగన్మోహనరావు, సీఐ విద్యాసాగర్, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరమణ, తెలుగుదేశం పార్టీ నేతలు బొలిశెట్టి శ్రీనివాసరావు, కొణతాల వెంకటరావు, తాకాశి బాబు పాల్గొన్నారు.


కశింకోటలో సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు

కశింకోట, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమాలను పండగా నిర్వహించాలని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ సూచించారు. ప్రజలు ఇచ్చిన ప్రతి అర్జీకి తిరుగు రసీదు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం సాయంత్రం ఎంపీపీ పంచదార్ల లక్ష్మి అధ్యక్షతన జన్మభూమి-మన గ్రామం కార్యక్రమంలో భాగంగా అధికారులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ పక్కాగృహాలు, ఎల్‌పీసీలు మంజూరు చేస్తామన్నారు. తహసీల్దారు కుంచె జ్ఞానవేణి, ఎంపీడీవో బి.వి.సత్యనారాయణ, మండల తెదేపా అధ్యక్షులు మలసాల రమణరావు, అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీధర్, మండల ఉపాధ్యక్షులు చిరికి సన్యాసినాయుడు, డీసీసీబీ డైరెక్టరు సిదిరెడ్డి శ్రీనివాసరావు, సర్పంచి తిరుచోళ్ల నాగేశ్వరి పాల్గొన్నారు.

జన్మభూమికి సంసిద్ధంగా ఉండాలి

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి ప్రారంభమయ్యే జన్మభూమి మాఊరు కార్యక్రమానికి పూర్తిగా సంసిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని నూకాంబిక ఆలయం ఆవరణలో శనివారం జన్మభూమి కార్యక్రమం సంసిద్ధతపై తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటరమణలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ గ్రామాలవారీగా జన్మభూమి ప్రణాళికను పక్కాగా రూపొందించాలన్నారు. ఇటీవల నిర్వహించిన సదరం శిబిరంలోని దివ్యాంగుల ధ్రువపత్రాలను జన్మభూమిలో గ్రామాలవారీగా దివ్యాంగులకు పంపిణీ చేస్తామన్నారు. ఎల్‌పీసీలు, పింఛన్లు, రేషన్‌కార్డులు కూడా సభల్లోనే లబ్ధిదారులకు అందిస్తామన్నారు. అధికారులు అందరు రికార్డులతో పక్కాగా జన్మభూమి సభలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. కొణతాల శ్రీనివాసరావు, తాకాశి బాబు పాల్గొన్నారు.


జన్మభూమి కార్యక్రమంపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి

కొత్తూరు(అనకాపల్లి), న్యూస్‌టుడే: పేద, మధ్యతరగతి వర్గాలను అన్నివిధాలా ఆదుకోవడానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు కోరారు. అనకాపల్లి ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2వ తేదీ నుంచి రాష్ట్రంలో జరుగనున్న జన్మభూమి కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలకు దరఖాస్తులు అందజేయాలన్నారు. సంఘ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

WANTED

అనకాపల్లిలో ప్రముఖ స్టోన్ క్రషర్‌లో పనిచేయుటకు, కంప్యూటర్ నాలెడ్జి (టాలీ తెలిసిన), కంప్యూటర్ ఆపరేటర్/అకౌంటెంట్, కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు.

Cont:
9849490111, 9849698899



ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ
ఒమ్మి సన్యాసిరావు గారు
మేనేజర్: ఎలమంచిలి మున్సిపాలిటీ

స్నేహశీలి, నిరాడంబరులు, అనకాపల్లి RIగా మరియు జూనియర్ అసిస్టెంట్ నుంచి మేనేజర్ స్థాయి వరకూ విశిష్ట సేవలందించి, సహచరుల, అధికారుల మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న మీకు ఇవియే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

మీ శ్రేయోభిలాషులు..

శ్రీమతి & శ్రీ పల్ల సత్యారావు - లక్ష్మి (Retd. Supdt., Horticulture)
శ్రీమతి & శ్రీ బోయిన నాయుడు - నాగమణి Teacher
శ్రీమతి & శ్రీ ఈపు మోహనరావు - అరుణ Defence హవల్దార్
శ్రీ వేదూరి శ్రీనివాసరావు, Sr. Asst. (Ag.)
శ్రీ వేదూరి శంకరరావు, Coromandal
శ్రీ పల్ల అప్పారావు, Horticulture

మహారాజశ్రీ అనకాపల్లి సీనియర్ సివిల్‌జడ్జివారి కోర్టులో
E.P. 49/2004 IN OS 17/2003

Between
అంకిరెడ్డి వెంకటరమణ ..... D.Hr.
And
దర్భా ఆనందం (died) వగైరాలు ..... J.Dr.

వేలం ప్రకటన

పై నెంబరులో వాది డిక్రీ బాకీ రాబట్టుకొనేనిమిత్తం మీ తాలూక స్థిరాస్థిని వేలంనకు తీసుకురాగా సదరు వేలం తే. 29-01-2018ది కి వాయిదా అయినవున్నది. సదరు వాయిదా రోజున ఉదయం గం. 10.30 ని॥లకు లగాయత్తు సాయంత్రం 5 గం॥ల మధ్యలో బహిరంగంగా పై కోర్టువారు వేలం వేయుదురు. కావున కావలసిన వారు సదరు వేలంలో పాల్గొని, వేలం పాడుకొనవచ్చును. వేలం పాడువారు వేలం ఇస్తియారు షరతులకు లోబడి వేలం పాడుకొనవలెను.

షెడ్యూలు ఆస్తి వివరములు

Item No. 1. విశాఖపట్నం జిల్లా - అనకాపల్లి సబ్‌డివిజన్ - అనకాపల్లి మండలం - కొత్తూరు గ్రామ పంచాయతీ పెంకుటిల్లు - సర్వే నెం. 617/4, 617/5 అసెస్‌మెంట్ నెం. 316, డో.నెం. 9-105కి హద్దులు:
తూర్పు: మందడి గోడ కొంత వరకు, తరువాత 2వ ఐటమ్, **దక్షిణం:** పంచాయతీ రోడ్డు, **పశ్చిమం:** కందుకూరి అప్పలనరసమ్మ గారి స్థలం, **ఉత్తరం:** లంకా సీతారామ శాస్త్రీ ఆస్థి.
కొలతలు: తూర్పు - పడమర 18 అ॥లు/5.49 మీ.లు
ఉత్తరం - దక్షిణం - 68 అ॥లు/20.8 మీ.లు
2వ ఐటమ్ - విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి సబ్ డివిజన్, అనకాపల్లి మండలం, కొత్తూరు గ్రామ పంచాయతీ, ఖాళీ స్థలము హద్దులు:- **తూర్పు** - వేదమూరి ఆదినారాయణ గారి స్థలము, **దక్షిణం:-** వేదమూరి ఆదినారాయణ గారి పెంకుటిల్లు, **పశ్చిమం:** 1వ ఐటమ్, **ఉత్తరం:** లంకా సీతారామ శాస్త్రి ఆస్తి,
కొలతలు: తూర్పు - పడమర: 17 అ॥లు/ 5.17 మీ.లు
ఉత్తరం:- దక్షిణం ఐ 11.9 అ॥లు/ 3.66 మీ.లు
D.Hr. విలువ రూ. 2,50,000/-లు అమీను విలువ : రూ. 2,20,000/-లు

తే॥ 29-12-2017
అనకాపల్లి

పి. శ్రీనివాస పట్నాయిక్
D.Hr. తరపు న్యాయవాది, అనకాపల్లి

అంగన్‌వాడీ కేంద్రాలు మరింత బలోపేతం

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి కృషి చేయాలని మారేడిపూడి సర్పంచి ఈగల నూకరత్నం పేర్కొన్నారు. మండలంలోని మారేడిపూడి గ్రామంలోని మారేడిపూడి హెచ్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రం, ఎస్టీకాలనీలోని అంగన్‌వాడీ కేంద్రానికి శనివారం రూ.17 వేల పంచాయతీ నిధులతో వంట సామగ్రి అందించారు. రూ.10వేలతో ముందుగా రెండు కేంద్రాలకు వంట సామగ్రిని సర్పంచి నూకరత్నం అందించారు. అనంతరం రూ.7 వేలతో ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ నేడు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలు అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందన్నారు. సొంతగూడు కల్పిస్తోందన్నారు. కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెంచడానికి కార్యకర్తలు చొరవ చూపాలన్నారు. కార్యక్రమంలో ఈగల ధనలక్ష్మి, ఈగల కృష్ణమూర్తి, రావాడ రాజ్యలక్ష్మి, హెచ్‌కాలనీ ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి పాల్గొన్నారు.


మారేడిపూడి కేంద్రానికి వంట సామగ్రి అందజేస్తున్న సర్పంచి

శిల్పికి సత్కారం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని దేమునిగుమ్మం వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటుచేసిన 9 అడుగుల వేంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం సెట్టింగ్ తయారుచేసిన శిల్పి విల్లూరి పరమేశ్వరరావును ఎమ్మెల్యే పీలాగోవింద సత్యనారాయణ సత్కరించారు. శుక్రవారం రాత్రి ఆలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో తిరుమల మాదిరిగా సెట్టింగ్ వేసినందుకు పరమేశ్వరరావును అభినందించారు. కార్యక్రమంలో దేవస్థాన ఛైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈఓ టీఎన్ఎస్.శర్మ, ధర్మకర్తలు పాల్గొన్నారు.



జన్మదిన శుభాకాంక్షలు
శ్రీ పలకా రవి గారు
మా ప్రియమిత్రుడు పలకా ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ పలకా రవి గార్కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ...
ఆళ్ల నాగేశ్వరరావు, బుద్ద శ్రీను,
తలారి లక్ష్మీప్రసాద్, సూరిశెట్టి రాముడు, అనకాపల్లి

తుది పోరుకు జూనియర్లు సిద్ధం!

- ఫైనల్స్‌లో సాయిగణపతి పాలిటెక్నిక్- డాక్టర్ బుల్లయ్య జట్లు
- సీనియర్స్ విభాగంలో పలు జట్ల ఆసక్తికర పోరు
- క్రీడాస్ఫూర్తి చాటుతున్న 'ప్రైవేట్ ఈసీసీ కప్-2017 క్రికెట్ పోటీలు

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే: నారాయణ విద్యాసంస్థల ఆధ్వర్యంలో 'ఈనాడు-ఛాంపియన్-ప్రైవేట్ ఈసీసీ కప్-2017' క్రికెట్ పోటీలు తుది దశకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే జూనియర్స్ విభాగంలో సాయిగణపతి పాలిటెక్నిక్(గిడిజాల), డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల జట్లు ఫైనల్ బెర్తులు ఖాయం చేసుకున్నాయి. సీనియర్స్ విభాగంలో మరికొన్ని మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ విభాగంలో కూడా పోటీ రసవత్తరంగా సాగుతోంది. ఫైనల్స్ ఎప్పుడనేది నిర్వాహకులు త్వరలో ప్రకటించనున్నారు. శనివారం వివిధ వేదికల వద్ద జరిగిన మ్యాచ్‌ల ఫలితాలు ఇలా ఉన్నాయి.

01-01-2018 సోమవారం మ్యాచ్‌ల వివరాలు

భీమిలి జి.వి.ఎం.సి. మినీ గ్రౌండ్ (భీమునిపట్నం)

ఉదయం 8.30 గంటలకు: మిసెస్ ఎ.వి.ఎన్. డిగ్రీ కాలేజి Vs విశాఖ టెక్నికల్ క్యాంపస్, నరవ

ఉదయం 10.30 గంటలకు: ఇండో అమెరికన్ ఇనిస్టిట్యూషన్స్, శంకరం, అనకాపల్లి Vs సెయింట్ జేవియర్స్ డిగ్రీ కాలేజి, పెందుర్తి

మధ్యాహ్నం 12.30 గంటలకు: వెల్ఫేర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజి & మేనేజ్‌మెంట్, పినగాడి Vs ఎస్.జి.ఎ. గవర్నమెంట్ డిగ్రీ కాలేజి, యలమంచిలి

క్రీడాకారులకు గమనిక..: క్రీడాకారులు పదోతరగతి ఒరిజినల్ మార్కుల మెమో, కళాశాల గుర్తింపు కార్డు, స్టడీ సర్టిఫికెట్‌లను తప్పనిసరిగా తీసుకురావాలి. క్రీడాకారులంతా నిర్ణీత సమయానికి ఓ గంట ముందే మైదానం వద్దకు చేరుకుని అక్కడ టోర్నీ నిర్వాహకులకు రిపోర్టు చేయాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాట్స్‌మన్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్‌ప్యాడ్స్, అండర్ గార్డ్స్, హేండ్ గ్లౌజ్స్, వైట్ డ్రెస్, వైట్ షూ తప్పక ధరించాలి.

గీతం మెడికల్ కళాశాల మైదానంలో

రఘు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు విజయం

రఘు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు 5 వికెట్ల తేడాతో రఘు ఇంజినీరింగ్ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత రఘు ఇంజినీరింగ్ జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 89 పరుగులు చేసింది. వీరాంజనేయులు 25, ఎ.వంశీ 36 పరుగులు చేశారు. అనంతరం రఘు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు 8.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి విజయలక్ష్యాన్నందుకొంది.





డాక్టర్ బుల్లయ్య జూనియర్ జట్టు విజయ దుందుభి

మరో మ్యాచ్‌లో డాక్టర్ లంకపల్లి బుల్లయ్య జూనియర్ కళాశాల జట్టు 28 పరుగుల తేడాతో ఎ.ఎం.ఎ.ఎల్.జూనియర్ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత బుల్లయ్య జూనియర్ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 87 పరుగులు చేసింది. వి.శ్యామ్‌సాయి 35, శేఖర్‌రావు 19 పరుగులు చేశారు. ఎ.ఎం.ఎ.ఎల్.జట్టు బౌలరు మనోహర్ 3, రాజు 2 వికెట్లు తీశారు. అనంతరం ఎ.ఎం.ఎ.ఎల్. కళాశాల జట్టు 10 ఓవర్లలో 7 వికెట్లకు 59 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

సాయిగణపతి పాలిటెక్నిక్ జట్టు 'వాకోవర్' గెలుపు

సాయిగణపతి షిప్ట్ పాలిటెక్నిక్ జట్టు శ్రీచైతన్య షిప్ట్ పాలిటెక్నిక్ జట్టుపై వాకోవర్ విజయం అందుకుంది. మ్యాచ్ ప్రారంభమయ్యే సమయానికి శ్రీచైతన్య షిప్ట్ పాలిటెక్నిక్ జట్టు మైదానానికి రాలేదు.



హిందుస్థాన్ జింక్ మైదానంలో

బి.వి.కె. డిగ్రీ కళాశాల జట్టు జయభేరి

బి.వి.కె.డిగ్రీ కళాశాల జట్టు 8 పరుగుల తేడాతో గొన్నా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ జట్టుపై గెలుపొందింది. తొలుత బి.వి.కె. జట్టు 10 ఓవర్లలో 3 వికెట్లకు 79 పరుగులు చేసింది. కె.ప్రశాంత్ అద్భుత బ్యాటింగ్‌తో 57 పరుగులు చేశాడు. గొన్నా బౌలర్ కె.శేఖర్ 3 వికెట్లు తీశాడు. అనంతరం గొన్నా జట్టు గట్టిగా పోరాడినా నిర్ణీత 10 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 71 పరుగులే చేయగలిగింది.



వైజాగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టు వాకోవర్ గెలుపు

మరో మ్యాచ్‌లో ప్రత్యర్థి డాక్టర్ లంకపల్లి బుల్లయ్య డిగ్రీ కళాశాల జట్టు గైర్హాజరవ్వడంతో వైజాగ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ జట్టును నిర్వాహకులు విజేతగా ప్రకటించారు.

దాడి వీరునాయుడు జట్టు అలవోక విజయం

దాడి వీరునాయుడు కళాశాల జట్టు 8 వికెట్ల తేడాతో డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ కళాశాల జట్టుపై అలవోక విజయాన్నందుకుంది. తొలుత డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 85 పరుగులు చేసింది. కె. జయంత్ 26, ఎం.కాసుబాబు 23 పరుగులు చేశారు. అనంతరం వీరునాయుడు జట్టు 10 ఓవర్లలో 2 వికెట్లకు 86 పరుగులు చేసి విజయాన్నందుకుంది. బి.అశోక్ 34 పరుగులు చేసి జట్టును విజయపథాన నడిపించాడు.



అదరగొట్టిన అనిట్స్ కళాశాల జట్టు

అనిట్స్ కళాశాల జట్టు అన్ని విభాగాల్లోనూ రాణించి 44 పరుగుల తేడాతో పైడా డిగ్రీ కళాశాల జట్టుపై గెలుపొందింది. తొలుత అనిట్స్ జట్టు 10 ఓవర్లలో 4 వికెట్లకు 95 పరుగులు చేసింది. టి.రాహుల్ 32, వి.సాయిప్రసాదరావు 23 పరుగులు చేశారు. అనంతరం పైడా డిగ్రీ కళాశాల జట్టు 10 ఓవర్లలో 8 వికెట్లకు 51 పరుగులే చేసింది. అనిట్స్ బౌలర్లు అరవింద్, విజయ్ తలో 3 వికెట్ల చొప్పున పడగొట్టారు.



క్రీడాకారులకు వైద్యసేవలు

క్రీడాకారులు గాయాలబారిన పడినా లేదా అనారోగ్యానికి గురైనా వారికి తక్షణమే వైద్యసేవలందించేందుకు 'ఈనాడు' వైద్యులను, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచింది. జింక్ మైదానం వద్ద టి.సుబ్బరామిరెడ్డి కళాపీఠం, గీతం మైదానంలో గీతం వైద్యశాల అంబులెన్స్‌లు, వైద్యులను ఏర్పాటుచేశారు.



'జన్మభూమి'ని విజయవంతం చేయాలి

పార్టీ నేతలకు సీఎం ఆదేశం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి 12వ తేదీ వరకూ జరగనున్న జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెదేపా అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ నేతలకు సూచించారు. శనివారం అమరావతి నుంచి పార్టీ నేతలతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. నగరంలోని తెదేపా కార్యాలయం నుంచి రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, పల్లా శ్రీనివాసరావు, పంచకర్ల రమేష్‌బాబు, పార్టీ నాయకులు చోడె వెంకటపట్టాభి, నాగజగదీశ్వరరావు, శీరం పైడిరాజు, పీలా శ్రీనివాసరావు, కాకి గోవిందరెడ్డి, నజీర్ తదితరులు పాల్గొన్నారు. సీఎం చంద్రబాబు మాట్లాడుతూ పార్టీ పరంగా జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలను అడిగితెలుసుకున్నారు. బూత్ కమిటీలు, మండల/వార్డు కమిటీలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్‌లో వివరాలను పొందపర్చాలన్నారు. జన్మభూమి కార్యక్రమంలో ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేయాలని, పార్టీ శ్రేణులు, మహిళ, యువత తదితర అనుబంధ విభాగాలకు చెందిన నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పింఛన్లు, రేషను కార్డులు వంటివి పంపిణీ చేస్తున్నామని, అర్హులైన వారికి అక్కడిక్కడే ఇచ్చే వెసులుబాటు ఉన్నందున జన్మభూమి కార్యక్రమాలను పండగలా నిర్వహించాలని ఆదేశించారు.



ముఖ్యమంత్రితో వీడియో కాన్ఫరెన్సులో మంత్రి గంటా, ఎమ్మెల్యేలు పంచకర్ల, గణబాబు, పల్లా

గడువులోగా సంక్షేమ పథకాల అమలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: నిర్ణీత గడువులోగా సంక్షేమ పథకాలను అమలుచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాలో అమలవుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలపై శనివారం అమరావతి నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆరా తీశారు. గృహనిర్మాణం, జాతీయ ఉపాధి హామీ పథకం, ఎన్టీఆర్ జలసిరి, గ్రామీణ నీటిసరఫరా, పీఎంజేఎస్‌వై తదితర పథకాల అమలు పురోగతిని తెలుసుకున్నారు. గ్రామీణ, పట్టణ గృహనిర్మాణ పథకాల అమలుతీరుతో పాటు ఇళ్ల నిర్మాణాలు ఎంతవరకు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. గడువులోపు సంక్షేమ పథకాల అమలును పూర్తి చేయాలన్నారు. ఓడీఎఫ్ జిల్లాగా మార్చి 31వ తేదీలోపు తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ పథకాలు అమలు తీరుతెన్నులను సీఎస్ దృష్టికి తీసుకెళ్లారు. నరేగాలో చేపట్టిన పనులను మార్చి నెలాఖరులోగా పూర్తి చేస్తామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద చేపట్టిన అన్ని ఇళ్ల నిర్మాణాలు మొదలయ్యాయన్నారు. సమీక్షలో జిల్లా అధికారులు ప్రసాద్, కల్యాణచక్రవర్తి, వేణుగోపాల్, మెహర్‌ప్రసాద్‌లు పాల్గొన్నారు.

స్టార్ ఆఫ్ ఇండియాగా అర్జాపురం కుర్రోడు

- ★ బాల్ బ్యాడ్మింటెన్ ఆటలో ఎంపిక
- ★ ఏపీ జట్టులో సభ్యుడు

రావికమతం, న్యూస్‌టుడే: జిల్లాలోని టి.అర్జాపురానికి చెందిన బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మత్సా గణేష్ (16) బాల్ బ్యాడ్మింటన్‌లో స్టార్ ఆఫ్ ఇండియాగా ఎంపికయ్యాడు. ఈమేరకు శనివారం ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో జరిగిన ఆల్ ఇండియా బాల్‌బ్యాండ్మింటన్ పోటీల్లో ఆంధ్రా జట్టు తరపున పాల్గొని, ఆటలో మంచి ప్రతిభ కనబర్చడం ద్వారా గణేష్‌ను ఎంపిక కమిటీ ప్యానల్ స్టార్ ఆఫ్ ఇండియాకు ఎంపికచేసింది.

ఆల్ ఇండియా బాల్‌బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 37వ సబ్ జూనియర్ బాల్‌బ్యాడ్మింటన్ అండర్-16 నేషనల్ పోటీలు ఈనెల 26 నుంచి 30వ తేదీ వరకు ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని కళింగ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండస్ట్రియల్ టెక్నాలజీ యూనివర్సిటీలో జరిగాయి. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ సహా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల జట్లు పాల్గొన్నాయి. ఏపీ జట్టులోని ఐదుగురు క్రీడాకారుల్లో అర్జాపురానికి చెందిన మత్సా గణేష్ ఉన్నాడు. గణేష్ రోలుగుంటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ఇంటర్ (సీఈసీ) చదువుతున్నాడు. భువనేశ్వర్‌లో నిర్వహించిన ఆల్ ఇండియా బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో ఏపీ జట్టు తుదిపోరులో తమిళనాడు జట్టును ఓడించి జాతీయ స్థాయి విజేతగా నిలిచింది. జాతీయస్థాయి పోటీల్లో బాగా ఆడిన వారిలో ఐదుగురిని స్టార్ ఆఫ్ ఇండియాగా ఎంపికచేస్తారు. ఏపీ జట్టు నుంచి జిల్లాకు చెందిన మత్సా గణేష్, వీర్రాజు (నునపర్తి)లను స్టార్ ఆఫ్ ఇండియాగా సెలక్షన్ కమిటీ ప్యానల్ సభ్యులు ఎంపికచేశారు. స్టార్ ఆఫ్ ఇండియాగా ఎంపికైన గణేష్‌కు రైల్వేలో ఉచిత ప్రయాణంతో పాటు విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రత్యేక రిజర్వేషన్‌లు వర్తిస్తాయని, మంచి భవిష్యత్తు ఉంటుందని గణేష్‌కు శిక్షకుడిగా వ్యవహరించిన వ్యాయామోపాధ్యాయుడు కె.వెంకట్రావు తెలిపారు.



పీఈటీ వెంకట్రావుతో మత్సా గణేష్

సావిత్రిబాయి పూలే అవార్డుల ప్రదానం 3న

అనకాపల్లి, న్యూస్‌టుడే: సావిత్రిబాయి పూలే 187వ జయంతి ఉత్సవాల సందర్భంగా పలువురికి అవార్డులు అందిస్తున్నట్లు ట్రస్టు ఛైర్మన్ డాక్టరు జి.సీతామహాలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. పూలే సేవా సంస్థ పురస్కారాన్ని నెల్లూరుకు చెందిన శివాజీ యూత్ ఫౌండేషన్‌కు అందిస్తున్నామన్నారు. పుట్టుకతోనే పోలియా బాధితుడైన ఎం.భాస్కరనాయుడు ఈ సంస్థను ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ రక్తదాతగా పేరుపొందారన్నారు. పూలే విశిష్ట సేవా మహిళా పురస్కారాన్ని రచయిత్రి, సంఘ సేవకురాలు కన్నెగంటి అనసూయ(హైదరాబాద్)కు అందిస్తున్నామన్నారు. ఈమె మానస స్వచ్ఛంద సేవా సంస్థను ఏర్పాటు చేసి అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని వివరించారు. మహిళా ఉపాధ్యాయ పురస్కారాన్ని కవయిత్రి, ఉపాధ్యాయురాలు కోటె విజయభాను (పాయకరావుపేట), 36 ప్రపంచరికార్డులు సాధించిన డాక్టరు లక్ష్మీ సుహాసిని (గూడూరు, నెల్లూరు జిల్లా)కు అందిస్తున్నామన్నారు. సామాజిక, సేవా రంగాల్లో అంకిత భావంతో పనిచేసే వారికి గత పదేళ్లుగా అవార్డులు అందిస్తున్నామని వివరించారు. జనవరి 3వతేదీ సాయంత్రం 4 గంటలకు విశాఖలోని పౌరగ్రంథాలయంలో అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews



ఉత్సాహపరుస్తున్న విద్యార్థినులు



నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

కిర్రాక్ పుట్టించారే..!

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సర వేడుకల్లో ఉల్లాసం

పట్టణంలోని దాడి వీరునాయుడు డిగ్రీ కళాశాల విద్యార్థులు నూతన సంవత్సర వేడుకలను శనివారం ఘనంగా జరిపారు. జార్జిక్లబ్ ఫంక్షన్ హాలు వద్ద 2017కి వీడ్కోలు పలికి 2018కి స్వాగతం పలుకుతూ నిర్వహించిన వేడుకల్లో భాగంగా విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిర్వహించిన కార్యక్రమంలో పలు సినిమా గీతాలకు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్, వైస్‌ప్రిన్సిపల్ దయామాధురి, అధ్యాపకులు శ్రీధర్‌తోపాటుగా విద్యార్థులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం



నెహ్రూచౌక్ కూడలి వద్ద ఏర్పాటుచేసిన సిగ్నల్ లైట్లు

సిగ్నల్ లైట్లు వచ్చేశాయ్!

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నెహ్రూచౌక్ కూడలి వద్ద సిగ్నల్‌లైట్లు ఏర్పాటుచేశారు. ఎంతోకాలంగా ఇక్కడ లైట్లు లేక ఇబ్బందులు పడేవారు. ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఎంపీ లాండ్స్ నిధుల నుంచి రూ.4లక్షలు మంజూరు చేశారు. దీంతో నిర్మాణ పనులు చేపట్టారు. నెహ్రూచౌక్ కూడలి వద్ద నాలుగు రహదారుల వైపు నుంచి వచ్చే వాహనాలకు కనిపించేలా లైట్లు ఏర్పాటుచేశారు. శనివారం వీటిని ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు పరిశీలించారు. ట్రైల్ రన్ జరిపారు.



లైట్ల టైమింగ్ సెట్‌చేస్తున్న టెక్నీషియన్లు

'గోవాడ' కార్మికులపై సస్పెన్షన్ ఎత్తివేత

గోవాడ (చోడవరం), న్యూస్‌టుడే: చోడవరం సహకార చక్కెర కర్మాగారం(గోవాడ)లో సస్పెండ్ అయిన నలుగురు ఉద్యోగులను యాజమాన్యం శనివారం విధుల్లోకి తీసుకుంది. వీరిని పాత పోస్టులలో కాకుండా వేరే విభాగాల్లో నియమించారు. సస్పెండ్ అయిన వారిలో ఆఫీస్ మేనేజరు వి.వి.రమణ రాజు(వర్మ), అకౌంట్స్ ఆఫీసర్ పప్పల మురళీకృష్ణ ప్రసాదులను స్టోర్స్ విభాగంలో వేశారు. గుమాస్తాలు అనుపోజు మురళీ, బి.రవిప్రసాదులను వ్యవసాయ శాఖ విభాగంలో నియమించారు. హుద్‌హుద్‌లో తడిసిన పంచదార అమ్మకంలో కర్మాగారానికి భారీ నష్టం కలిగించారన్న ఆరోపణలపై ఈ నలుగురిని ఈ ఏడాది ఫిబ్రవరి 25న యాజమాన్యం సస్పెండ్ చేసింది. దీనిపై కర్మాగారం యాజమాన్యం సంచాలకుడు(ఎండీ) విక్టర్‌రాజు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ నలుగుర్ని విధుల్లోకి తీసుకున్నామని, వీరిపై విచారణ పెండింగ్‌లో ఉందన్నారు. విచారణ నివేదిక వచ్చిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదని సమ్మతి తెలుపుతూ నలుగురు లేఖలు రాసి ఇచ్చారని విక్టర్‌రాజు చెప్పారు.

అలరించిన అన్నమయ్య కీర్తనలు

కశింకోట, న్యూస్‌టుడే: ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీవేంకటేశ్వర ధ్యాన మందిరంలో శనివారం రాత్రి అనకాపల్లి శ్రీగౌరీ అమృత వర్షిణి బృందం ఆధ్వర్యంలో ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందరినీ అలరించాయి. బృంద అధ్యక్షురాలు పెతకంశెట్టి సుజాత తదితరులు ఆలపించిన భక్తి గీతాలు మంత్రముగ్ధులను చేశాయి. ఉదయం శ్రీవేంకటేశ్వరస్వామి వారికి రాష్ట్ర అర్చక ఎగ్జామినర్ రేజేటి శ్రీరామాచార్యులు పర్యవేక్షణలో అర్చకులు రేజేటి శ్రీరామాచార్యులు సుప్రభాతసేవ, సహస్రనామార్చన, విశేష అలంకరణ, తిరుప్పావై, పాశుర విన్నపం నిర్వహించారు. రాత్రికి స్వామివారికి విశేషహారతి ఇచ్చారు. అధికసంఖ్యలో భక్తులు హారతి కార్యక్రమానికి హాజరై కనులారా తిలకించారు.



కీర్తనలు ఆలపిస్తున్న శ్రీగౌరీఅమృతవర్షిణి బృందం

ఖాదరీబాబా ఉరుసు ప్రారంభం



ఖాదరీబాబా సమాధి వద్ద ప్రార్థనలు చేస్తున్న హిందూ, ముస్లింలు

కశింకోట, న్యూస్‌టుడే: సయ్యద్ అబ్దుల్ అజీజ్‌షా ఖాదరీబాబా 70వ ఉరుసు ఉత్సవాలు శనివారం కశింకోటలో వైభవంగా ప్రారంభమయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన హిందూ, ముస్లింలు బాబా సమాధిని సందర్శించి ప్రార్థనలు చేశారు. దర్గా వద్ద ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బయ్యవరం మదరసా విద్యార్థులు ఖురాన్‌ని పఠనం చేశారు. సాయంత్రం ఫాతెహా కార్యక్రమాన్ని నిర్వహించారు. రాత్రి గాజువాక దారుల్ ఉలూమ్ ఇసాఖియా నూరియా ప్రిన్సిపల్ మౌలానా అబ్దుల్ రెహమాన్‌చే వాజ్‌బయాన్, నాత్ కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మిలాద్ షరీఫ్ (ఆరాధన)చేశారు. ఉరుసు ఉత్సవాలకు వచ్చిన హిందూ, ముస్లింలతో దర్గా ప్రాంగణమంతా సందడి నెలకొంది. కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు అధ్యక్షులు చిక్కం సద్గురురావు తెలిపారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని మహిళా పోలీస్‌స్టేషన్ సీఐ ప్రసాదరావు తెలిపారు. పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో శనివారం సాయంత్రం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఈవ్‌టీజింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థినులు ఎవరైనా ఈవ్‌టీజింగ్ గురైతే నిర్భయంగా ఫిర్యాదుచేయవచ్చని.. వివరాలను గోప్యంగా ఉంచి నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పట్టణంలోని ముఖ్యకూడళ్ల వద్ద షీటీమ్స్‌తో ప్రత్యేక పహారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

మహిళా పోలీస్‌స్టేషన్‌కి 443 కేసులు

అనకాపల్లి పట్టణం: అనకాపల్లి మహిళా పోలీస్‌స్టేషన్‌కి ఈ ఏడాది 443 మహిళా కేసులు వచ్చాయని సీఐ పేర్కొన్నారు. స్టేషన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వీటిలో 362 కేసులు రాజీకాగా 48 కేసులు నమోదు చేశామన్నారు. 33 పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. మహిళా వేధింపుల కేసులను పరిష్కరించేలా భార్య, భర్త కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళా చట్టాలపై అవగాహన కల్పించేలా ఈ ఏడాది 50 సదస్సులు నిర్వహించామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ ప్రసాదరావు

ఈనాడు పెళ్ళిపందిరి.నెట్
జనవరి 07న విశాఖపట్నంలో
గౌడ / శెట్టిబలిజ
వధూవరుల వివాహ పరిచయ వేదిక
www.eenadupellipandiri.net

మరిన్ని వివరాలకు : ఫోన్ : 8008550215, 9177506554
ఈనాడు ఆఫీస్, 45-40-42, రత్నమాల రెసిడెన్సీ, 3వ అంతస్తు, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్, విశాఖపట్నం.
ప్రత్యేకతలు:-
– వధువు / వరుడు వారి ఇష్టాఇష్టాల పరిచయం.
– రూ. 2500/- విలువ గల గిఫ్ట్ వోచర్ అందచేయబడును.
– రిజిస్ట్రేషన్ సంఖ్య పరిమితం. రుసుము రూ. 2,700/- మాత్రమే.
ఈనాడు
VIZIANAGARAM : 9177506554 | RAJAHMUNDRY : 8008551136 | KAKINADA : 8008550135 | BHIMAVARAM : 8008550136 | T.P.GUDEM : 8008551136 | ELURU : 7995002796 | SRIKAKULAM : 9177506554

సంతోషం పంచుకుని.. అనుబంధం పెంచుకుని...

కోలాహలంగా ముగిసిన విశాఖ ఉత్సవాలు

విశాఖ ఉత్సవ్... మూడు రోజుల సంబరం అంబరాన్నంటింది... నూతన సంవత్సర వేడుకలకు ముందే కొత్త ఆనందాల్ని మోసుకొచ్చింది... ప్రగతిలోనూ.. సంస్కృతిలోనూ.. తూర్పు తీరాన దీపశిఖలా వెలుగొందుతున్న విశాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చేపట్టిన ఉత్సవం విజయవంతమైంది... వినూత్న ప్రదర్శనలతో ఏటేటా కొత్త రూపు సంతరించుకుంటూ సాగుతున్న ఈ సందళ్లు ప్రజల హృదయాలను కూడా దోచుకుంటున్నాయి... విశాఖకు వచ్చిన వారంతా ఇక్కడి ప్రకృతి రమణీయతను స్పృశించి.. తీరపు సొగసును ఆస్వాదించి... సంతోషాల్లో మునిగితేలారు... మహా నగరితో అనుబంధం ఎన్నటికీ తీరిపోనిదంటూ ఆనందంగా వెనుదిరిగారు...



అద్భుత నృత్యంతో అదరగొడుతున్న యువతులు



వెంట్రిలాక్విజంతో నవ్వులు పంచుతూ...



గీతాలాపన చేస్తున్న శ్రీరామచంద్ర

చివరి రోజు ప్రదర్శనలకు పోటెత్తిన సందర్శకులు



పారాచూట్‌పై తేలిపోతూ...

విశాఖ ఉత్సవాల్లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంచిన పారాచూట్ సెయిలింగ్ వంటి సాహస క్రీడల్లో యువత, చిన్నారులు మునిగి తేలుతున్నారు. కాస్త ఖరీదైనప్పటికీ యువత వీటిపట్ల మక్కువ చూపుతున్నారు. గాలిలో తేలియాడుతూ సాగరంతో పోటీ పడుతున్నారు.



బుట్టబొమ్మలతో పశ్చిమ గోదావరి కళాకారుల ప్రదర్శన



నాగిని నృత్యం చేస్తున్న కళాకారులు



సాగర తీరానికి పోటెత్తిన సందర్శకులతో అల్లుకున్న సందడి



వ్యాఖ్యాత సందడి



సాంబా నృత్యం చేస్తున్న కళాకారిణి



భరతనాట్యంతో ఆకట్టుకుంటున్న బాలలు



ఇటు వాయిద్యం... అటు విన్యాసం...



పొట్టి మునగ...

పుష్ప ప్రదర్శనలో కొలువుదీరిన బోన్సాయ్ మొక్కలు ఆకట్టుకున్నాయి. బోన్సాయ్ సొసైటీ ఈ ప్రదర్శన ఏర్పాటు చేసింది. దీనిలో పొట్టి మునగ చెట్టుకు కాయలు కాశాయి. మొక్క ఎత్తుకు ఇంచుమించు సమానంగా మునగ కాయలు ఉండడం విశేషం

నాలో నేనే పాడతా..!!

సుస్వరాల గీతమాలికనవుతా...

ప్రతీ సినిమాలో వినూత్నత కోసం తపిస్తా

'ఈనాడు'తో బాలీవుడ్ సంగీత దర్శకుడు ప్రీతమ్ చక్రబర్తి

దంగల్, యే దిల్‌హై ముష్కిల్, భజరంగీ భాయిజాన్, దిల్‌వాలే.. ఇలా ఎన్నో హిట్ చిత్రాలకు మధురమైన బాణీల్ని సమకూర్చారు ప్రీతమ్ చక్రబర్తి. ఈ బంగభూమి సంగీతకారుడు ఇప్పుడు బాలీవుడ్‌ను ఏలుతున్నారనే చెప్పాలి. అలాంటి వ్యక్తి విశాఖ ఉత్సవ్‌లో తన సంగీతంతో అందరినీ మంత్రముగ్ధుల్ని చేశారు. యువతతో నృత్యాలు చేయించారు. కొత్త బాణీలకు మారుపేరుగా ఉన్న ఆయనతో 'ఈనాడు' ప్రత్యేకంగా మాట్లాడింది. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..



ఆసక్తులు మారుతున్నాయి..

మీరు చూసే ఉంటారు.. బాలీవుడ్ సంగీతంలో కమ్మదనం పెరుగుతోంది. కొత్తదనమూ తొంగి చూస్తోంది. దీనికి కారణం.. ప్రేక్షకులు ఒక్కో పాట మునుపటి బాణీ కన్నా భిన్నంగా, వినూత్నంగా ఉండాలని కోరుకుంటున్నారు. సంగీతం మంత్రముగ్ధుల్ని చేస్తుందని వారు గట్టిగా నమ్ముతున్నారు. ఇది సంగీత దర్శకులకు సవాల్ లాంటిది.



ఆ గదిలోనే సంగీత అన్వేషణ

పాటలకు బాణీలు కట్టడం కోసం ఇంట్లో ప్రత్యేకంగా ఓ గదిని తీర్చి దిద్దుకున్నా. అక్కడ నేను ఒంటరిగా గట్టిగా పాటలు పాడతాను. బాణీలు కడతాను. నా అనుభవాలు, సమాజంలో కనిపించే దృశ్యాలను కథలో మేళవించుకుంటూ సంగీతాన్ని సృష్టించుకుంటూ ఉంటాను. ఆ గదిలో ఒక పెద్ద సంగీత అన్వేషణే జరుగుతుంటుంది.

ముందు నిద్రపోతా

నేను కొత్త బాణీలు చేస్తున్న ప్రతీసారీ 20 నిమిషాలు, అరగంట వరకూ తనివితీరా నిద్రపోతా. ఆ నిద్రలోనే నేను పునరుత్తేజాన్ని పొందుతాను. ఈ సమయంలో నాలో ఉన్న ఒత్తిడులన్నీ మటుమాయమైపోతాయి. నేను బయటి విషయాల మీద ఎక్కువగా దృష్టి పెట్టను. నా పనేంటో నేను చేసుకుపోతాను.

టాప్‌ఛార్ట్ లతో పొంగిపోను..

నా పాటలు దేశప్రేక్షకుల్ని మంత్రముగ్ధుల్ని చేశాయి. టాప్‌ఛార్ట్‌లలో నెంబర్‌వన్‌గా నిలిచాయి. అవార్డులు వచ్చాయి. అయితే వీటిద్వారా నేను పొంగిపోను. ఎందుకంటే నా పాత్ర ఆ పాటకు న్యాయం జరగడంతోనే పూర్తవుతుంది. అంతటితోనే నేను సంతృప్తి చెందుతాను. ఆ తర్వాత వచ్చే స్పందనల్ని సమీక్షించుకుంటాను. నా తర్వాతి ప్రాజెక్టుల్లో ఆ మార్పులు చేసుకుంటూ వెళ్లడమొక్కటే నాకు తెలిసింది.

నేను భిన్నంగానే వస్తా..

నా సంగీతంలో వచ్చే పాటలు వినూత్నంగా ఉండటం మీరు గమనించే ఉంటారు. దీనికి కారణం.. కథలో నేను లీనమైపోతుంది. దానితో విడదీయలేని అనుబంధాన్ని సృష్టిస్తూ పాటలు చేస్తాను. వాటికి అనుగుణంగా ఎలాంటి బాణీల్ని అందులో ఉంచితే మజా వస్తుందో ప్రయోగాలు చేస్తాను. నా సిబ్బందికి వాటిని వినిపించి ముక్కుసూటిగా అభిప్రాయాలు తీసుకుంటాను. మా బృందమంతా సంతృప్తి చెందిన తర్వాతే పాటను రికార్డింగ్‌కు తీసుకెళ్తాను.

రోజు చివర్లో ఇదే ఆలోచిస్తా..: గత కొంతకాలంగా బరువు పెరుగుతూ వస్తున్నాను. నాకు ఫుట్‌బాల్ ఆడటం ఇష్టం. అన్నిటికన్నా మించి నా ఇద్దరి పిల్లలతో సంతోషంగా గడిపేస్తాను. తండ్రితో గడిపానన్న ఆనందాన్ని వారికి అందించడంలో ఎంతో సంతృప్తి చెందుతాను. నా కుటుంబం నాకెంతో శక్తినిస్తుంది. నాలో ఉన్న ఒత్తిళ్లను దూరం చేస్తుంది. నా కుటుంబాన్ని నేను సంతృప్తిపరిచానా? లేదా..? అనే ఆలోచనతోనే నా రోజును ముగిస్తాను.

జుట్టు ఇలా ఉండటమే ఇష్టం..: ఇప్పటికి 100 సినిమాలకు పైగా చేశాను. ఏ బాణీలు కూర్చినా తృప్తిగానే చేశాను. ఇక నా జుట్టంటారా.. ఇలా పొడవుగా ఉండటమే నాకిష్టం. ఎందుకంటే బయటికెళ్తే ఎవరూ గుర్తుపట్టకుండా ఉండటానికి (నవ్వుతూ..). ఇలాంటి జుట్టు ఉండటం వల్ల నాకు మేలు జరుగుతోందనే చెప్పాలి.

కమ్మని పాటల కోయిల...

కనకాంగి రాగ హేల...

కమ్మని పాటల కోయిల... మన తోటలోన వెలసింది... తన తీయని గొంతుతో మృదువుగా పలికింది... సప్తస్వరాలే అక్షతలుగా దీవించమని వేడుకుంది... చిరుప్రాయంలో మొదలైన సంగీత ఝరిలో తానూ పులకించాలని కలలు కంటోంది... ఆమె ఎవరో కాదు.. విశాఖ నగరి సుస్వర మాలిక షణ్ముఖ ప్రియ... గొంతులో మాధుర్యం... రాగంలో అతిశయం... భావంలో తన్మయత్వం... కలగలిపితే ఓ గానామృతం... బుల్లితెరతో మొదలై... వెండితెర వైపు వడివడిగా సాగుతున్న షణ్ముఖప్రియ విశాఖ ఉత్సవాల్లో ఏకంగా గంటకు పైగా ఆపకుండా ప్రదర్శన ఇచ్చింది. ఆమెతో 'ఈనాడు' ప్రత్యేకంగా మాట్లాడింది.



ఈనాడు, విశాఖపట్నం

గొప్ప అవకాశం..

నా ఉన్నతికి విశాఖ ఉత్సవాలు ఒక అవకాశంగా భావిస్తున్నాను. నా సొంత నగరంలో గంట పాటు నిరాటంకంగా పాడటం నాకొచ్చిన అపూర్వ అవకాశం. దీనికోసం నేనెంతో కష్టపడ్డాను.

కమ్మని గొంతే కసరత్తు

నేనో మంచి నేపథ్య గాయని అవ్వాలని కలలు కంటున్నాను. చిన్నప్పటినుంచి ఇలాంటి అవకాశాల కోసం ఎంతగానో ఎదురుచూస్తూ సాధన చేస్తున్నాను. ఉదయం, సాయంత్రం నా గొంతుతో కమ్మని పాటలు పాడుతుంటా. పాట అంటే రకరకాల గొంతులతో, రకరకాల భావాలతో పాడాలి. ఇదే తరహాలో నా కసరత్తు సాగుతుంటుంది.

ఫోన్లలో తరగతి పాఠాలు

పాటలతో పాటు చదువూ ముఖ్యమే కదా. కచేరీల కోసం, పాటల కోసం నేనెక్కడికెళ్లినా నా వెంట కూడా పుస్తకాలొస్తుంటాయి. ఇప్పుడు నేను పదో తరగతి. ఇది చాలా కీలకం. సమయం దొరికినప్పుడల్లా చదువుకుంటున్నా. తప్పిపోయిన పాఠాలు అర్థమయ్యేలా చెప్పడానికి నా స్నేహితులు ఫోన్లలో ఎప్పుడూ అందుబాటులో ఉంటారు. నాకు నోట్స్ చాలా తక్కువ. కేవలం టెక్స్ట్ పుస్తకాల మీదే ఆధారపడుతున్నా.

నాకు భయం లేదు: పాడటం, స్టేజీలెక్కడం నాకు చిన్నప్పటి నుంచీ అలవాటే. బయటికి కార్యక్రమాలూ చేశాను. దీంతో నాలో భయం అనేదే లేకుండా పోయింది. ఎంతమంది ముందు పాడమన్నా ఏమాత్రం బెరుకులేకుండా పాడేస్తాను. దిల్లీలోని ఓ అంతర్జాతీయ వేదిక మీద లక్షలాది మంది ముందు పాటలు పాడాను.

తొలి ఛాన్స్ సోనూ నిగమ్‌తో..

నాకు మరాఠీ సినిమాలో పాడే అవకాశం వచ్చింది. ఒక నేపథ్య గాయనిగా బాలీవుడ్ సింగర్ సోనూనిగమ్‌తో కలిసి యుగళగీతం పాడటం అద్భుతంగా అనిపించింది. డిసెంబరు 27వ తేదీన ఈ పాట రికార్డింగ్ ముగించుకుని నేరుగా విశాఖ ఉత్సవాలకు వచ్చాను. ఈ సినిమా 2018లో విడుదల కాబోతోంది. ఈ పాటలో గమ్మత్తు ఏంటంటే.. సంగీత ధ్వనుల్ని కూడా నా గొంతుతో పాడాను. నా ప్రదర్శనను చూసిన తర్వాతే ఈ అవకాశం ఇచ్చారు.

అంతర్జాతీయంగా గుర్తింపు..

'పాడుతా తీయగా..', 'సరిగమప' లాంటి బుల్లితెర కార్యక్రమాల వల్ల జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చింది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్ ప్రముఖులతోనూ పరిచయాలు ఏర్పడ్డాయి. నేను కలిసిన ప్రతీ ఒక్కరితోనూ వారినుంచి సలహాలు తీసుకుంటున్నాను. ఎందుకంటే.. గాయనిగా ఎదగాలంటే ముందు అవగాహన ఉండాలి. ఎలాంటి అవకాశం వచ్చినా దానికి న్యాయం చేయగలగాలి. ఇప్పుడు కొన్ని సినిమాలకు సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఆది గురువులు వారే...

సాధన చేసేటప్పుడు మా అమ్మానాన్న ఎదురుగానే ఉంటారు. వారూ సంగీతంలో ఆరితేరినవారు కావడంతో నా గొంతులో, రాగంలో ఎలాంటి లోపాలున్నా అక్కడికక్కడే సరిచేస్తుంటారు. సలహాలూ ఇస్తుంటారు. ఇప్పటికి నా పాటల్ని రికార్డు చేయడం లాంటివి ఇంకా చేయలేదు. భవిష్యత్తులో నా ఇంటి నుంచే ఈ తరహాలో వెళ్లాలనే ఆలోచన కూడా ఉంది.

అమ్మా.. నాన్న.. లైబ్రరీ..

గాయనిగా ఎదగాలంటే ఎన్నో రకాల ప్రయోగాలు చేయాలి. చాలా భాషల్లో పట్టు ఉండాలి. అప్పుడే అవకాశాలు వస్తాయి. మరాఠీలో అవకాశం అలా వచ్చిందే. ఇందుకోసం మా అమ్మానాన్న వివిధ భాషల్లో ఉన్న పాటల సీడీల్ని నాకు ఇస్తుంటారు. వాటిన్నింటినీ లోతుగా వింటుంటా. దాంతో అక్కడి స్థానికతను ఒంటపట్టించుకుంటున్నా.



ఈనాడు, విశాఖపట్నం

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

కళాంజలి డ్రా విజేతకు రూ. 3.75 లక్షల బంగారు నెక్లెస్


డ్రా తీస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

కళాంజలి షోరూమ్‌లలో కొనుగోళ్లు చేసిన వినియోగదారులకు వారం వారం 'మా బంగారు కళాంజలి' పేరుతో లక్కీ డ్రా తీస్తున్నారు. డిసెంబరు 23 నుంచి 29 మధ్యలో కొనుగోలు చేసిన వారి కూపన్లను శనివారం రాత్రి విశాఖ ఆర్కే బీచ్‌లో 'విశాఖ ఉత్సవ్' వేదికపై రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు డ్రా తీశారు. సుధీర్ (కూపన్ నెంబరు 002085) అనే వినియోగదారుడు రూ. 3.75 లక్షల విలువైన బంగారు నెక్లెస్ గెలుచుకున్నారు.

– ఈనాడు, విశాఖపట్నం

కళాంజలిలో బుజ్జాయిలు మెచ్చే వస్త్రశ్రేణి



ఈనాడు, హైదరాబాద్: చిట్టి..పొట్టి.. చిన్నారులకు అనువైనవి.. ఆకట్టుకునేలా ఉండే దుస్తులు వేయాలని తల్లిదండ్రులు కోరుకొంటారు. ఇప్పటి ట్రెండ్‌కు తగ్గట్టు చేనేతలతో పాటు.. అందమైన డిజైన్లతో రూపొందించిన 'ఇండిగో బ్లూ ఫ్యాషనబుల్ జంప్ సూట్లు, ప్రింటెడ్ షార్టులు, ఫ్రాక్‌లు కళాంజలిలో కొలువుదీరాయి. పిల్లలు ఇష్టపడే డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి. వివరాలకు www.kalanjali.com, www.facebook.com/kalanjali.com ను సందర్శించండి.

ఆశల మోసులతో.. జనంలోకి!

(మొదటిపేజీ తరువాయి) భరోసా పథకం ద్వారా 3,37,608 మందికి పింఛన్లు అందిస్తున్నారు. గత ఏడాది కాలంగా కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు చేస్తున్నా అరకొరగా మంజూరు చేస్తూ వస్తున్నారు. ఇప్పటికీ 38వేలకు పైగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఉన్నారు. తాజాగా వీరిలో 30 వేల మందికి జన్మభూమి కార్యక్రమంలో కొత్త ఫించన్లు మంజూరు చేయనున్నారు. ఇప్పటికే జన్మభూమి కమిటీ సభ్యుల ఆమోదంతో జాబితాలు సిద్ధమైపోయాయి. జిల్లాలో 15 శాసనసభా నియోజకవర్గాలున్నాయి. ఒక్కో నియోజకవర్గంలో రెండు వేలు చొప్పున మొత్తంగా 30 వేల ఫించన్లు అందజేయనున్నారు. వీటికి అదనంగా మండల, డివిజన్‌స్థాయి నోడల్ అధికారులు గ్రామసభల్లో అర్హులెవరైనా అర్జీ స్తే వారి అర్హతలను పరిశీలించి అక్కడికక్కడే మరో వంద పింఛన్లు మంజూరుచేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీటిపైనే ఎక్కువ మంది ఆశలు పెట్టుకున్నారు. అర్హులైనా జన్మభూమి కమిటీ సభ్యులు పింఛన్ల జాబితాలో పేర్లు తొలగించేస్తున్నారని ఇప్పటికే అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.

గత వినతులన్నీ పరిష్కారం..

గడిచిన నాలుగు విడతల జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు, వినతులన్నింటికీ పరిష్కారం చూపినట్లు అధికార గణంకాలు చెబుతున్నాయి. ఎక్కువగా పక్కా గృహాలు, రేషన్ కార్డులు, ఫించన్ల కోసమే వినతులు వచ్చాయి. వాటిలో 99శాతం వినతులను పరిష్కరించారు. అయిదో విడతలో మాత్రం ఫించన్లు, రేషన్‌కార్డుల కోసమే ఎక్కువ దరఖాస్తులు అందనున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకునే అక్కడిక్కడే అర్హులను గుర్తించి మంజూరుచేసేలా నోడల్ అధికారులకు అధికారాన్ని కట్టబెడుతున్నారు.

గడిచిన నాలుగు విడతల్లో వచ్చిన వినతులు, పరిష్కారాలు ఇలా ఉన్నాయి

విడతలు	వచ్చిన వినతులు	పరిష్కరించినవి	పెండింగ్‌లో ఉన్నవి
మొదటి విడత (02.10.2014)	1,86,977	1,85,943	1034
రెండో విడత (03.06.2015)	17,445	17,412	32
మూడో విడత (02.01.2016)	90,138	89,863	275
నాలుగోవిడత (02.01.2017)	70,984	70,449	535
మొత్తం	3,65,544	3,63,667	1877

అర్హులందరికీ సంక్షేమం అందేలా..

అయిదో విడత జన్మభూమి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేసేలా ఉంటుంది. ప్రజాసాధికార సర్వేలో నమోదయి.. అర్హుడై ఉంటే ప్రాధాన్య క్రమంలో పథకాల లబ్ధిచేకూరేలా చేస్తాం. ఫించన్లయినా.. రేషన్ కార్డులయినా అదే పద్ధతిలో ఉంటుంది. ప్రతి రోజు ఓ అంశంపై చర్చ ఉంటుంది. సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా గ్రామసభలు నిర్వహిస్తాం. జనవరి 11న పెద్దఎత్తున ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపడతాం. వచ్చిన వినతులను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశించాం. పండగ వాతవరణంలో జన్మభూమి మాఊరు కార్యక్రమం నిర్వహించడానికి ప్రణాళిక చేశాం.

– ప్రవీణ్‌కుమార్, కలెక్టర్

భళా... ఉత్సవ్

ఈనాడు – విశాఖపట్నం

గానం.. సంగీతం.. నాట్యం.. రూపకం.. తీన్‌మార్.. తప్పెట గుళ్లు.. సంబల్‌పూరి నృత్యం.. సకల కళల విందు.. కనుల పండువగా ముగిసింది. ఆర్కేబీచ్‌లో శనివారం పోటెత్తిన జన సందోహం విభిన్నాంశాలను ఆస్వాదించింది.

ముగింపు వేడుకల్లో భాగంగా ప్రధాన వేదిక వద్ద మానసిక వైకల్యాన్ని జయించిన కామిశెట్టి వెంకట్ ఇచ్చిన ప్రదర్శన ఆకట్టుకుంది. డైలాగులు, పాటలు, నృత్యానికి ఆహూతుల నుంచి స్పందన వచ్చింది. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన విశాలాక్షి, రాధాకృష్ణ దంపతుల కుమారుడు వెంకట్ మానసిక వైకల్యం నుంచి వికాసం వైపు పయనించి రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్న విషయాన్ని తల్లిదండ్రులు వేదికపై వివరించారు.

★ డాక్టర్ కె.వి.సత్యనారాయణ ఆధ్వర్యంలో గోదాదేవి నృత్యరూపకం ఆహూతులను కట్టిపడేసింది. గోదాదేవిగా శ్రేయ, విష్ణుమూర్తిగా షీలా ఇచ్చిన ప్రదర్శనకు విశేష స్పందన వచ్చింది. అమెరికా నుంచి వచ్చిన ఈ అక్కచెల్లెళ్లతోపాటు ఇతర కళాకారులు ఆకట్టుకున్నారు.

విశాఖ ఉత్సవ్ చివరి రోజున పోటెత్తిన సందర్శకులు


ఆకట్టుకున్న బైకుపై విన్యాసాలు

★ విశాఖకు చెందిన బీఎస్ రెడ్డి ఇంద్రజాల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

★ షణ్ముఖ ప్రియ గీతాలాపనలు ఆహూతులను హుషారెత్తించాయి. అమెరికన్ వెరైటీ యాక్ట్ ఆకట్టుకుంది.

★ ప్రముఖ బాలీవుడ్ సంగీత దర్శకుడు ప్రీతమ్ చక్రవర్తి తొలిసారిగా విశాఖలో ఇచ్చిన ప్రత్యక్ష ప్రదర్శన ఉత్సాహాన్ని నింపింది.

★ జాతర వేదిక వద్ద నిర్వహించిన ఫోక్ కార్నివాల్, క్లాసికల్ డాన్స్, కాంటెంపరరీ డ్యాన్స్, తప్పెటగుళ్లు, గార్గాలు, టాకింగ్ డాల్ షో, సినిమా గీతాలాపన, సంబల్‌పూర్ డ్యాన్స్.. ఆకట్టుకున్నాయి.

★ టీయూ ప్రదర్శనశాల పక్కవేదికలో కురుక్షేత్ర రాయభారం పద్యనాటకం.. వుడా పుష్పప్రదర్శనశాల ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

వుడా పార్కు పక్కనున్న ఎంజీఎం మైదానంలో ఏర్పాటు చేసిన పరిమళ పుష్ప ప్రదర్శనశాలకు సందర్శకుల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ ప్రదర్శనతోపాటు.. చిల్డ్రన్స్ రైడ్స్‌ను జనవరి 1 వరకు అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి గంటా శ్రీనివాసరావు వెల్లడించారు.


నృత్యాల హోరు

ఉలిక్కిపడిన ఫార్మాసిటీ

✦ కోరి ఆరానిక్స్‌లో అగ్నిప్రమాదం
✦ ఒకరికి తీవ్ర గాయాలు
✦ ధ్వంసమైన కిటీకీలు, సిమెంటు పిల్లర్లు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ ఫార్మాసిటీలోని కోరి ఆర్గానిక్స్ ఫార్మా పరిశ్రమలో శుక్రవారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. రసాయన డబ్బాలు పెద్ద శబ్దంతో పేలడంతో విధుల్లో ఉన్న సుమారు 45 మంది ఉద్యోగులు, కార్మికులు భయాందోళనతో పరుగులు తీశారు. ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లా సంతకవిటి జిల్లా కావలి గ్రామానికి చెందిన ప్రొడక్షన్ ఆపరేటర్ ఆదినారాయణ (35)కి 37 శాతం కాలిన గాయాలయ్యాయి. మరొకరికి స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే ఆదినారాయణను చికిత్స నిమిత్తం నగరంలోని ఆసుపత్రికి తరలించారు.

కోరి యాజమాన్యం కొనేళ్లుగా ఓ బ్లాక్‌లో ఔషధ ఉత్పత్తులను తయారు చేస్తోంది. ప్రస్తుతం బ్లాకుపై మరో అంతస్థు నిర్మాణం చేపట్టడంతో 3నెలల క్రితం ఉత్పత్తుల తయారీ నిలుపుదల చేశామని యాజమాన్యం చెబుతోంది. 8 రియాక్టర్లు ఉన్న ఈ బ్లాకులో ఒక్క సారిగా సాల్వెంట్ డబ్బాలు, కార్బన్ పదార్థాల బ్యాగుల నుంచి మంటలు చెలరేగి, దట్టమైన పొగ వ్యాపించింది. రసాయన డబ్బాల పేలుడుకు బ్లాకులోని కిటీకిల గ్లాసులు ధ్వంసమై చెల్లాచెదురుగా కింద పడ్డాయి. గోడలతోపాటు సిమెంట్ పిల్లర్లు దెబ్బతిని పెచ్చులూడి పడ్డాయి. ఎలక్ట్రికల్ కేబుల్ తీగలు కాలిపోయాయి. రాంకీ అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని ఫోమ్, నీరు చల్లి మంటలను అదుపు చేశారు. పరిశ్రమ యాజమాన్యం గంట వరకు ప్రమాదం గురించి, ఎంత మందికి గాయాలయ్యాయి అనే విషయంపై స్పష్టత ఇవ్వకపోవడంతో గందరగోళం నెలకొంది. డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ప్రసాద్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చిన్నారావు, పీసీబీ ఏఈ ముకుందరావు ప్రమాదం జరిగిన బ్లాకును పరిశీలించారు. యాజమాన్య ప్రతినిధులు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్లాకులో పని చేస్తున్న వారిని అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇదిలా ఉంటే గత ఏడాది ఇదే పరిశ్రమలో ప్రమాదం జరిగి ఇద్దరు కార్మికులు గాయపడ్డారు. యాజమాన్యం గుణపాఠాలు నేర్వకుండా నిర్లక్ష్యంగా ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని కార్మికనేతలు ఆందోళన వ్యక్తం చేశారు.


కోరి ఆర్గానిక్స్ ఫార్మాలో అగ్నిప్రమాదం

యాజమాన్యంపై కేసు నమోదు

ప్రమాద స్థలిని సౌత్ ఏసీపీ రామ్మోహన్‌రావు, తహసీల్దారు మల్లేశ్వరరావు, దువ్వాడ సీఐ సాయి తదితరులు సందర్శించారు. ప్రమాదకర రసాయనాలతో ఎటువంటి రక్షణ చర్యలు లేకుండా కార్మికులతో పని చేయించడంతో ప్రమాదం జరిగి ఆదినారాయణకు 37శాతం కాలిన గాయాలు అయ్యాయని, ఈ మేరకు యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెంకటరావు తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

రక్షణ సౌకర్యాలు ఉన్న చోటే
వేడుకలు నిర్వహించాలి

★ నగరంలో 27 బార్లు, పబ్‌ల పరిశీలన

★ 12 చోట్ల అసలు సదుపాయాలే లేవు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ముంబయిలో ఓ పబ్‌లో శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న ఘటన నేపథ్యంలో రాష్ట్ర అగ్నిమాపక సేవల విభాగం అప్రమత్తమైంది. ఈనెల 31వ తేదీ ఆదివారం నగరంలో వివిధ పబ్‌లు, రెస్టారెంట్లలో నూతన సంవత్సర వేడుకలు జరగనున్న నేపథ్యంలో ఆయా ప్రదేశాల్లో శనివారం అగ్నిమాపక సేవల విభాగం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

సేవల విభాగం అదనపు డైరెక్టర్ పి. వెంకటరమణ ఆధ్వర్యంలో ఆర్ఎఫ్‌వో డి.స్వామి, ఇతర అధికారులు జె.మోహనరావు, కృపానందం, నరేంద్ర ఆనంద్ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు. అనంతరం సాయంత్రం కలెక్టరేట్‌లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో అదనపు సంచాలకులు వెంకటరమణ మాట్లాడారు. నగరంలో 27 పబ్‌లు, రెస్టారెంట్లలో తనిఖీలు చేశామని, 15చోట్ల పూర్తిస్థాయిలో రక్షణ సౌకర్యాలు, లైఫ్ మేనేజ్‌మెంట్ వసతులున్నాయన్నారు. రక్షణ సౌకర్యాలు ఉన్నచోటే ఉత్సవాలు చేసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడితే **101,9949991050, 9949991051** లను సంప్రదించాలని సూచించారు.

కొలువుదీరిన తెదేపా న్యాయ విభాగ కార్యవర్గం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పార్టీ కార్యకర్తలకు, ఇతర శ్రేణులకు అవసరమైన న్యాయ సహాయాన్ని పార్టీ న్యాయ విభాగం అందించాలని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు సూచించారు. తెదేపా న్యాయ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఎస్.వి.రమణ, సతీష్‌కుమార్‌లతో కూడిన తెదేపా నగర న్యాయ విభాగం కార్యవర్గ సభ్యులు శనివారం ఉదయం పార్టీ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేయించారు. తెదేపా రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు కార్యవర్గ సభ్యులతో ప్రమాణం చేయించారు. తెదేపా నగర ప్రధాన కార్యదర్శి చోడె వెంకటపట్టాభి అధ్యక్షతన జరిగిన సభలో శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, బండారు సత్యనారాయణమూర్తి, గణబాబులు మాట్లాడుతూ పార్టీ కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పల్లా శ్రీనివాసరావు, పార్టీ రాష్ట్ర నాయకులు నజీర్, పీలా శ్రీనివాసరావు, కాకిగోవిందరెడ్డి, బుద్దా నాగజగదీశ్వరరావు, ఏపీ పర్యాటక శాఖ డైరెక్టర్ పి.ఎస్.నాయుడు, న్యాయ విభాగం ప్రతినిధులు సురేఖ, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

అలరించిన ఆట పాట

అట్టహాసంగా జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: యువతరం తమలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తూ ఉవ్వెత్తున ఎగిసిపడింది. సృజనాత్మకతలో మాకు మేమే సాటి అంటూ నిరూపించారు. సాహిత్యంలో తమకు ఎదురే లేదని తేటతెల్లం చేశారు. సంప్రదాయ, పాశ్చాత్య నృత్యమైనా.. సంగీతమైనా మేమే చేయగలం అంటూ ఆహుతులను అబ్బురపరిచారు. శనివారం మిసెస్ ఏవీఎన్ కళాశాలలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి యువజనోత్సవంలో విద్యార్థులు పాల్గొని సందడి చేశారు.



అలరించిన నృత్య ప్రదర్శన

దేశ భవిత యువత చేతుల్లోనే

ముఖ్య అతిథిగా హాజరైన సీఐడీ డీఎస్పీ పి.వెంకటరత్నం ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ భవిత యువత చేతుల్లోనే ఉందన్నారు. శాస్త్ర సాంకేతికత, నవకల్పన, సృజనాత్మకత, సాహిత్యం ఇలా అన్ని విషయాల్లో యువత ముందంజలో ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఇ.అన్నపూర్ణ, నిర్వాహణ కమిటీ సమన్వయకర్త సీహెచ్.శ్రీనివాసరావు, ఎం.సింహాద్రినాయుడు, సీహెచ్.మల్లిక, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

22 కళాశాలలు 350 మంది విద్యార్థులు..

ఈ యువజనోత్సవాల్లో తమ ప్రతిభా పాటవాలు ప్రదర్శించేందుకు 22 కళాశాలల నుంచి 350 మంది విద్యార్థులు వచ్చారు. ఇందులో ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. బృంద నృత్యం, సంప్రదాయ నృత్యం, వక్తృత్వం, క్విజ్, రాతపరీక్ష, పాటలు, చిత్రలేఖనం, రంగోలీ, మోనో, సోలో, మిమిక్రీ ఇలా మొత్తం 14 అంశాల్లో ప్రదర్శనలు ఇచ్చి అబ్బురపరిచారు. అనంతం పోటీల్లో బహుమతులు గెలుపొందిన వారికి జ్ఞాపికలు, ధ్రువపత్రాలు అందజేశారు.

ఇంటి పెరట్లో పుట్టగొడుగులు

కొత్తమల్లంపేట(కృష్ణదేవిపేట), న్యూస్‌టుడే: కొత్తమల్లంపేటకు చెందిన పెబ్బులి నర్సింహమూర్తి ఇంటి పెరట్లో శనివారం ఉదయం కొకొల్లలుగా పుట్టగొడుగులు పుట్టుకొచ్చాయి. అదును దాటిన తర్వాత ఇలా సాధారణ ప్రదేశంలో పుట్టుకురావడంపై పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మండల వ్యవసాయాధికారి మధుసూదనరావును 'న్యూస్‌టుడే' సంప్రదించగా శీతల ప్రదేశంలో ఒక్కోసారి ఇలా పుట్టగొడుగులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇలాంటివి అరుదుగా వస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి ప్రదేశాలు గుర్తించి వీటి సాగు చేపడితే మెరుగైన దిగుబడులు వస్తాయన్నారు.



సేకరించిన పుట్టగొడుగులతో నర్సింహమూర్తి

దుర్వాసన భరించలేకే మద్యం తాగుతున్నారా?

విశాఖపట్నం, న్యూస్‌టుడే: జీవీఎంసీ ప్రజారోగ్య విభాగంలో పనిచేస్తోన్న శాశ్వత, పొరుగు, ఒప్పంద చోదకులకు శ్వాస విశ్లేషణ పరీక్షలు నిర్వహించడం లేదు. పాత నగరంలోని ప్రధాన చెత్త తరలింపు కేంద్రంతోపాటు, పెదవాల్తేరులో, ముడసర్లోవ చెత్త కేంద్రాల నుంచి ప్రతి రోజూ ఉదయం 4 గంటలకు డ్రైవర్లు వాహనాలను తీసుకెళుతుంటారు. ఆ సమయంలో వారికి శ్వాస పరీక్షలు నిర్వహించి, మద్యం సేవించారా లేదా అన్నది నిర్ధరించాల్సి ఉంది. అధికారులు ఇప్పటి వరకూ కనీసం శ్వాస విశ్లేషణ యంత్రాలు సమకూర్చుకోలేదు. జీవీఎంసీలో 278 మంది డ్రైవర్లు చెత్త తరలింపు వాహనాలు నడుపుతుంటారు. వాహనాలు తీసుకెళ్లే సమయంలోనూ, చెత్త లోడింగ్, అన్‌లోడింగ్ సమయంలో విపరీతమైన దుర్వాసన వెదజల్లుతుంది. దీనిని భరించలేని డ్రైవర్లు మద్యం సేవిస్తుంటారు. కార్మికులు సమయానికి వస్తున్నారా లేదా అన్న అంశంపై దృష్టి పెడుతున్న అధికారులు డ్రైవర్లు, సాధారణ ప్రజలకు రహదారి ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని అంచనా వేయలేకపోతున్నారు. శనివారం ఉదయం జరిగిన రహదారి ప్రమాదంలో కారును ఢీకొని, దానిపైనే తిరగబడిన జీవీఎంసీ టిప్పర్ డ్రైవర్ మద్యం తాగినట్లు చెబుతుండగా, ప్రమాదంలో గాయాలై, ఆసుపత్రిలో చేరిన అతడు తరువాత పోలీసు స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు. పోలీసులు కూడా డ్రైవర్ మద్యం సేవించినట్లు ధ్రువీకరించలేదు.



ప్రమాదానికి కారణమైన జీవీఎంసీ వాహనం

డ్రైవర్‌ను పరిశీలిస్తాం...

విధులకు వచ్చే డ్రైవర్లను కచ్చితంగా పరిశీలిస్తాం. చెత్త తరలింపు కేంద్రం ఇన్‌ఛార్జిలు డ్రైవర్ల పరిస్థితులు గమనించిన తరువాతే వాహన తాళాలు అందజేస్తారు. ఇప్పటి వరకు మద్యం సేవించి వాహనాన్ని ప్రమాదానికి గురిచేసిన ఉదంతాలు లేవు. శనివారం కూడా జరిగిన ప్రమాదంలో డ్రైవర్ మద్యం సేవించలేదని క్లీనర్ చెప్పాడు.

– ఇమంది వెంకటరరావు, మెకానికల్ విభాగం, ఉప కార్యనిర్వాహక ఇంజినీరు

ఉత్సాహంగా షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం శారదానగర్‌లో శనివారం రాత్రి మెట్రో షటిల్ క్లబ్ ఆధ్వర్యంలో జోనల్ స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఫ్లడ్‌లైట్ల వెలుగులో ఉత్సాహంగా మొదలయ్యాయి. వివిధ ప్రాంతాల నుంచి 64 టీమ్‌లు పోటీలో పాల్గొంటున్నాయి. పట్టణ సి.ఐ ఎస్.సింహాద్రినాయుడు ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి తరం పిల్లలకు చరవాణిలో ఆటలు తప్ప క్షేత్రస్థాయిలో వివిధ రకాల ఆటలు ఆడుకునే అవకాశం లేకపోయిందని పేర్కొన్నారు. వీధుల్లో షటిల్ పోటీలు నిర్వహించడం వల్ల స్థానిక పిల్లలకు ఈ క్రీడపై ఆసక్తి కలుగుతుందని తెలిపారు. జూనియర్ ఫారెస్టు అధికారుల సంఘం నాయకుడు ఆర్.లక్ష్మణ్ మాట్లాడుతూ నర్సీపట్నంలో షటిల్ క్లబ్‌లు ఉన్నందున ఇండోర్ స్టేడియం ఉంటే ప్రయోజనంగా ఉండేదని పేర్కొన్నారు. ఎస్సైలు దామోదర నాయుడు, జి.అప్పన్న, వైద్యుడు శ్రీనివాసరావు, అల్లాడ ట్రస్టు వ్యవస్థాపకుడు ఎ.సురేష్, మెట్రో షటిల్‌క్లబ్ అధ్యక్షుడు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. తొలుత నర్సీపట్నం-చోడవరం జట్ల మధ్య పోటీ మొదలైంది.



పోటీలను ప్రారంభిస్తున్న సి.ఐ సింహాద్రినాయుడు


విశాఖలో 3 నుంచి క్రికెట్ పోటీలు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: విశాఖలో జనవరి 3 నుంచి 12 వరకు జరిగే సౌత్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయాల క్రికెట్ పోటీలను నిర్వహించనున్నామని ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయమోహన్ తెలిపారు. దాదాపు 100 విశ్వవిద్యాలయాలకు గాను 98 విశ్వవిద్యాలయాలు ఈ పోటీల్లో పాల్గొనేందుకు సంసిద్ధత తెలిపాయన్నారు. 50 ఓవర్ల క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతాయని వీటిని రఘు కళాశాలతో పాటు రైల్వే, పోర్టు, స్టీల్‌ప్లాంట్ మైదానాల్లో నిర్వహిస్తామన్నారు.

వైభవంగా అష్టదళ పాద పద్మపూజ

దళిత గోవిందంతో మార్మోగిన ఎస్టీబీఎల్ సినీవరల్డ్ ప్రాంగణం

విశాఖపట్నం: షీలానగర్ ఎస్టీబీఎల్ సినీవరల్డ్ ప్రాంగణంలో శనివారం వైకుంఠ ద్వాదశి వేడుకలు వైభవంగా జరిగాయి. తెల్లవారుజామున వెంకటేశ్వరస్వామి సుప్రభాత సేవతో పూజలు ప్రారంభమయ్యాయి. భక్తులకు స్వామి వారి నిజరూప దర్శనం కల్పించారు. భక్తిశ్రద్ధలతో తోమాల సేవ జరిగింది. మహిళలు గీతా పారాయణం నిర్వహించారు. 10 గంటలకు స్థానిక హరిజన జగ్గయ్యపాలెం నుంచి ఉత్సవ విగ్రహాలను మేళతాళాల నడుమ ఊరేగింపుగా వందలాది భక్తుల నడుమ ప్రాంగణానికి తీసుకొచ్చారు. అనంతరం హరిజనులచే అష్టదళ పాద పద్మపూజ (108 స్వర్ణ పుష్పాలతో) అర్చకులు నిర్వహించారు. అనంతరం ఆకెళ్ల విభూషణశర్మ ప్రవచనాలు చెప్పారు. పూజల్లో పాల్గొన్న హరిజనులకు బాలాజీ దంపతులు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం జరిగిన పూజల్లో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ సేవాసమితి ఛైర్మన్ జి.బాలాజీ, ప్రతినిధులు కృష్ణయ్య, గాంధీ, ఇంద్రసేనారెడ్డి, మహేశ్, భక్తులు పాల్గొన్నారు.



శ్రీవారి ఉత్సవ మూర్తులు



ఉత్సవ విగ్రహాలఊరేగింపు

2017 క్రీడలు

జనవరి

8: చెన్నై ఓపెన్ టెన్నిస్ టోర్నీ సింగిల్స్ టైటిల్‌ను రాబర్టో బౌటిస్టా అగట్ (స్పెయిన్) గెలుచుకున్నాడు.

22: భారత స్టార్ షట్లర్ సైనా నెహ్వాల్ మలేసియా మాస్టర్స్ గ్రాండ్ ప్రి గోల్డ్ టైటిల్ నెగ్గింది. ఫైనల్లో చోచువాంగ్ (థాయ్‌లాండ్)ను ఓడించింది.

28: ఆస్ట్రేలియన్ ఓపెన్ - 2017 మహిళల సింగిల్స్ విజేతగా సెరెనా విలియమ్స్ (అమెరికా) నిలిచింది. ఫైనల్లో అక్క వీనస్ విలియమ్స్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నెగ్గాడు. ఫైనల్లో రఫెల్ నాదల్ (స్పెయిన్)ను ఓడించాడు.

ఫిబ్రవరి

7: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను సౌరభ్‌వర్మ నెగ్గాడు. మహిళల సింగిల్స్ టైటిల్‌ను రితూపర్ణ దాస్ చేజిక్కించుకుంది.

12: భారత అంధుల క్రికెట్ జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. బెంగళూరులో జరిగిన ఫైనల్‌లో పాకిస్థాన్‌పై నెగ్గింది.

మార్చి

7: మొబైల్ తయారీ సంస్థ ఒప్పో అయిదేళ్ల కాలానికి రూ. 1079 కోట్లు చెల్లించి టీమిండియా స్పాన్సర్‌షిప్ సొంతం చేసుకుంది.

ఏప్రిల్

2: ఇండియా ఓపెన్ సూపర్ బ్యాడ్మింటన్ టోర్నీ మహిళల సింగిల్స్ విజేతగా పీవీ సింధు నిలిచింది. రన్నరప్ కరోలినా మరిన్ (స్పెయిన్).

23: మాంటెకార్లో మాస్టర్స్ సిరీస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. ఈ టోర్నీ విజేతగా నిలవడం నాదల్‌కు ఇది పదోసారి కావడం విశేషం. దీంతో క్లే కోర్టులపై అత్యధికంగా 50 సింగిల్స్ టైటిల్స్ నెగ్గిన క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు.

30: భారత స్క్వాష్ క్రీడాకారిణి జోష్న చిన్నప్ప ఆసియా స్క్వాష్ టైటిల్ గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా నిలిచింది. చెన్నైలో జరిగిన ఫైనల్లో భారత్‌కే చెందిన దీపిక పల్లికల్‌పై నెగ్గింది.

మే

6: అజ్లాన్‌షా హాకీ టోర్నీ విజేతగా బ్రిటన్ నిలిచింది. మలేసియాలోని ఇఫోలో జరిగిన టోర్నీలో ఆస్ట్రేలియా రన్నరప్‌గా, భారత్ మూడో స్థానంలో నిలిచాయి.

15 జులై

వింబుల్డన్ మహిళల సింగిల్స్ విజేతగా గార్బైన్ ముగురుజ (స్పెయిన్) నిలిచింది. రన్నరప్ వీనస్ విలియమ్స్ (అమెరికా).



29 అక్టోబరు

ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ బ్యాడ్మింటన్ టైటిల్‌ను ఆంధ్రప్రదేశ్ క్రీడాకారుడు కిదాంబి శ్రీకాంత్ నెగ్గాడు. తద్వారా ఒక ఏడాదిలో 4 సూపర్ సిరీస్ టైటిళ్లు సాధించిన ఏకైక భారత షట్లర్‌గా శ్రీకాంత్ రికార్డు సృష్టించాడు.



ప్రతిభ

పాలీ ఉమ్రిగర్ అవార్డు విజేత...?

21: ఐపీఎల్ -2017 (సీజన్ 10) విజేతగా ముంబయి ఇండియన్స్ నిలిచింది. హైదరాబాద్‌లో జరిగిన ఫైనల్లో రైజింగ్ పుణె సూపర్ జైంట్స్‌పై విజయం సాధించింది. మూడు ఐపీఎల్ టైటిళ్లు గెలిచిన తొలి జట్టుగా ముంబయి నిలిచింది.

28: దక్షిణ కొరియా జట్టు సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా నిలిచింది. ఫైనల్లో చైనాపై నెగ్గింది.

జూన్

4: తెలుగు తేజం భమిడిపాటి సాయి ప్రణీత్ థాయ్‌లాండ్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ బ్యాడ్మింటన్ టైటిల్ నెగ్గాడు. సాయి కెరియర్‌లో ఇదే తొలి ప్రి గోల్డ్ టైటిల్.

10: ఫ్రెంచ్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్ విజేతగా జెలెనా వోస్టాపెంకో (లాత్వియా) నిలిచింది. రన్నరప్ సిమోనా హలెప్ (రొమేనియా).

✪ పురుషుల సింగిల్స్ విజేతగా రఫెల్ నాదల్(స్పెయిన్) నిలిచాడు. రన్నరప్‌గా వావ్రింకా (స్విట్జర్లాండ్) నిలిచాడు.

18: ఇండోనేషియా ఓపెన్ సూపర్‌సిరీస్ ప్రీమియర్ బ్యాడ్మింటన్ టోర్నీ విజేతగా తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ కజుమస సకాయ్ (జపాన్).

10 ఫిబ్రవరి

హైదరాబాద్‌లో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి ద్విశతకం (204) నమోదు చేశాడు. తద్వారా వరుసగా 4 టెస్ట్ సిరీస్‌ల్లో డబుల్ సెంచరీలు సాధించిన ఏకైక బ్యాట్స్‌మన్‌గా రికార్డు సృష్టించాడు.



1 మార్చి

2015-16 సీజన్‌కు బీసీసీఐ వార్షిక అవార్డులను ప్రకటించింది. పాలీ ఉమ్రిగర్ అవార్డును విరాట్ కోహ్లికి ప్రకటించారు. 2011-12, 2014-15 లో కూడా ఈ అవార్డు గెలుచుకున్న కోహ్లి, మూడుసార్లు దీనికి ఎంపికైన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

జులై

9: భువనేశ్వర్‌లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ 29 (12 + 5 + 12) పతకాలతో అగ్రస్థానంలో నిలిచింది.

15: వింబుల్డన్ పురుషుల సింగిల్స్ విజేతగా రోజర్ ఫెదరర్ (స్విట్జర్లాండ్) నిలిచాడు. లండన్‌లో జరిగిన ఫైనల్లో మారిన్ సిలిచ్ (క్రొయేషియా)పై నెగ్గాడు.

23: మహిళల క్రికెట్ ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. లండన్‌లోని లార్డ్స్‌లో జరిగిన ఫైనల్లో 9 పరుగుల తేడాతో భారత్‌పై నెగ్గింది. భారత్ జట్టు కెప్టెన్‌గా మిథాలీ రాజ్ వ్యవహరించారు.

24: యూఎస్ ఓపెన్ గ్రాండ్ ప్రి గోల్డ్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్ విజేతగా భారత్ షట్లర్ హెచ్‌ఎస్ ప్రణయ్ నిలిచాడు. రన్నరప్ - భారత క్రీడాకారుడు పారుపల్లి కశ్యప్.

ఆగస్టు

6: లండన్‌లో జరిగిన ప్రపంచ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో అమెరికా అథ్లెట్ జస్టిన్ గాట్లిన్ స్వర్ణం నెగ్గాడు. ఉసేన్ బోల్ట్ (జమైకా) తన చివరి రేసులో కాంస్యానికే పరిమితమయ్యాడు.

17: బల్గేరియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను భారత్‌కు చెందిన లక్ష్యసేన్ నెగ్గాడు.

27: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను ఒకుహర (జపాన్) నెగ్గింది. రన్నరప్‌గా పీవీ సింధు నిలిచింది. పురుషుల సింగిల్స్ టైటిల్‌ను విక్టర్ అక్సెల్‌సన్ (డెన్మార్క్) నెగ్గాడు.

సెప్టెంబరు

5: వరల్డ్ రెజ్లింగ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో పాల్గొన్న తొలి భారతీయురాలిగా హరియాణాకు చెందిన కవితాదేవి చరిత్ర సృష్టించింది.

7: కామన్వెల్త్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో రాగాల వెంకట రాహుల్, రాగాల వరుణ్ స్వర్ణాలు నెగ్గారు.

10: యూఎస్ ఓపెన్ మహిళల సింగిల్స్ టైటిల్‌ను స్లోన్‌స్టీవెన్స్ (అమెరికా) గెలిచింది. ఫైనల్లో మాడిసన్ కీస్‌పై నెగ్గింది.

✪ పురుషుల సింగిల్స్ టైటిల్‌ను రఫెల్ నాదల్ (స్పెయిన్) నెగ్గాడు. రన్నరప్ - కెవిన్ ఆండర్సన్ (దక్షిణాఫ్రికా).

17: కొరియా ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా పీవీ సింధు నిలిచింది. సియోల్‌లో జరిగిన ఫైనల్లో ఒకుహర (జపాన్)పై నెగ్గింది.

అక్టోబరు

22: ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. ఢాకాలో జరిగిన ఫైనల్లో 2-1 తో మలేసియాపై నెగ్గింది.

✪ డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ విజేతగా కిదాంబి శ్రీకాంత్ నిలిచాడు. రన్నరప్ లీ హ్యున్ (దక్షిణ కొరియా).

28: భారత్ తొలిసారిగా ఆతిథ్యమిచ్చిన ఫిఫా అండర్ -17 ప్రపంచకప్ విజేతగా ఇంగ్లండ్ నిలిచింది. కోల్‌కతాలో జరిగిన ఫైనల్లో 5-2 గోల్స్‌తో స్పెయిన్‌ను ఓడించింది.

30: బ్రిటన్ రేసర్ లూయిస్ హామిల్టన్ ఫార్ములావన్ ప్రపంచ ఛాంపియన్ షిప్ టైటిల్ విజేతగా నిలిచాడు.

నవంబరు

5: మహిళల ఆసియాకప్ హాకీ టోర్నీ విజేతగా భారత్ నిలిచింది. జపాన్‌లోని కకామిగహరలో జరిగిన ఫైనల్లో చైనాపై నెగ్గింది.

8: జాతీయ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పురుషులు, మహిళల విభాగాల్లో హెచ్‌ఎస్ ప్రణయ్, సైనా నెహ్వాల్ విజేతలుగా నిలిచారు.

27: భారత స్టార్ పంకజ్ అడ్వాణీ ఐబీఎస్‌ఎఫ్ ప్రపంచ స్నూకర్ టైటిల్ విజేతగా నిలిచాడు. పంకజ్ కెరియర్‌లో ఇది 18 వ ప్రపంచ టైటిల్.

డిసెంబరు

8: ప్రతిష్ఠాత్మక గోల్డెన్ బాల్ అవార్డును పోర్చుగల్ ఫుట్‌బాల్ దిగ్గజం క్రిస్టియానో రోనాల్డోకు పారిస్‌లో ప్రదానం చేశారు. రొనాల్డో ఈ అవార్డు గెలుచుకోవడం ఇది అయిదోసారి.

27: దక్షిణాఫ్రికాలోని పోర్ట్ ఎలిజబెత్‌లో ఐసీసీ ప్రయోగాత్మకంగా నిర్వహించిన మొట్టమొదటి నాలుగు రోజుల టెస్టు మ్యాచ్‌లో ఆతిథ్య దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్ 120 పరుగుల తేడాతో జింబాబ్వేను ఓడించింది.

28: సౌదీ అరేబియాలోని రియాద్‌లో జరిగిన ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను విశ్వనాథన్ ఆనంద్ గెలుచుకున్నాడు.

2017 పర్యటనలు

జనవరి

7: ఏడు రోజుల పర్యటన నిమిత్తం పోర్చుగల్ ప్రధానమంత్రి ఆంటోనియో కోస్టా దిల్లీ చేరుకున్నారు. ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

11: భారత పర్యటనలో భాగంగా కెన్యా అధ్యక్షుడు ఉహురు కెన్యాట్టా రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, ప్రధాని మోదీలతో దిల్లీలో సమావేశమయ్యారు.

ఫిబ్రవరి

21: అమెరికా నుంచి వచ్చిన 26 మంది శాసనకర్తల బృందం ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమైంది. అమెరికాలో ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఈ బృందం రావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

✪ భారత పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మార్చి

6: ఉపరాష్ట్రపతి మహ్మద్ హమీద్ అన్సారీ రెండు రోజుల పాటు జకార్తాలో పర్యటించారు. మొట్టమొదటి ఐఓఆర్ఏ (ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్) నాయకత్వ సదస్సులో పాల్గొన్నారు.

7: ఉగాండా ప్రధానమంత్రి రుహాకనా రుగుండా అయిదు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

ఏప్రిల్

8: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

10: భారత్‌లో పర్యటిస్తున్న ఆస్ట్రేలియా ప్రధాని మాల్కమ్ టర్న్‌బుల్ మోదీతో సమావేశమయ్యారు.

28: సైప్రస్ అధ్యక్షుడు నికోస్ అనస్తాషియెస్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

మే

11: ప్రధాని మోదీ రెండు రోజులపాటు శ్రీలంకలో పర్యటించారు. కొలంబోలో నిర్వహించిన అంతర్జాతీయ వేసక్ దినోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

31: ప్రధాని మోదీ స్పెయిన్ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు మారియానో రజోయ్‌తో సమావేశమయ్యారు. ఏడు ఒప్పందాలపై సంతకాలు చేశారు.

జూన్

1: మోదీ రష్యా పర్యటనలో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో సమావేశమయ్యారు. నాగ్‌పుర్-సికింద్రాబాద్ మధ్య అత్యంత వేగవంతమైన రైలు సర్వీసు ఏర్పాటుకు ఈ సందర్భంగా ఒప్పందం కుదిరింది.

3: ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్‌తో పారిస్‌లోని అధ్యక్ష భవనం ఎల్సీ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు.

9: కజకిస్థాన్ రాజధాని ఆస్తానాలో జరిగిన షాంఘై సహకార సంస్థ వార్షిక సదస్సుకు ప్రధాని మోదీ హాజరయ్యారు.

24: ప్రధాని మోదీ పోర్చుగల్ పర్యటనలో భాగంగా పోర్చుగల్ ప్రధాని ఆంటోనియా కోస్తాతో సమావేశమయ్యారు.

27: మూడు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ వాషింగ్టన్‌లోని శ్వేతసౌధంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమయ్యారు. సీమాంతర ఉగ్రవాదంపై ఇరువురు నేతలు ప్రధానంగా చర్చించారు.

✪ అమెరికా పర్యటన తర్వాత మోదీ నెదర్లాండ్స్ చేరుకుని, ప్రధాని మార్క్ రూత్‌తో సమావేశమయ్యారు.

జులై

5: ప్రధాని మోదీ మూడురోజుల ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా ప్రధాని బెంజమిన్ నెతన్యాహుతో జెరూసలేంలో చర్చలు జరిపారు. అధ్యక్షుడు రూవెన్ రివ్లిన్‌తోనూ సమావేశమయ్యారు. ఇజ్రాయెల్ సందర్శించిన తొలి భారత ప్రధానిగా మోదీ చరిత్ర సృష్టించారు.

7: జర్మనీలోని హాంబర్గ్‌లో జరిగిన జీ-20 శిఖరాగ్ర సదస్సులో మోదీ పాల్గొని ప్రసంగించారు.

ఆగస్టు

24: నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు. ఎనిమిది ఒప్పందాలు కుదిరాయి.

31: స్విట్జర్లాండ్ అధ్యక్షురాలు డోరిస్ లూథర్డ్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

సెప్టెంబరు

4: చైనాలోని షామన్‌లో జరిగిన బ్రిక్స్ కూటమి శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొన్నారు.

12: బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో సమావేశమయ్యారు.

14: రెండు రోజుల భారత పర్యటనలో భాగంగా జపాన్ ప్రధాని షింజో అబే ప్రధాని మోదీతో గాంధీనగర్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.

అక్టోబరు

4: రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నాలుగు రోజుల తొలి విదేశీ పర్యటనలో భాగంగా అధ్యక్షుడు ఒమర్‌గులేహ్‌తో జిబూతీలో సమావేశమయ్యారు.

24: అఫ్గనిస్థాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ, రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు.

30: ఇటలీ ప్రధానమంత్రి పవోలో జెంటిలోని భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

నవంబరు

1: భారత పర్యటనలో భాగంగా భూటాన్ రాజు జిగ్మేఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌తో దిల్లీలో సమావేశమయ్యారు.

13: మనీలాలో 'ఆసియాన్' వాణిజ్యవేదిక సమావేశాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ప్రసంగించారు.

14: మనీలాలో నిర్వహించిన 15 వ ఆసియాన్-భారత్ సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు.

డిసెంబరు

13: కామన్‌వెల్త్ సెక్రటరీ జనరల్ పెట్రీషియా స్కాట్‌ల్యాండ్ నాలుగు రోజులపాటు భారత్‌లో పర్యటించారు.

23: రష్యా ఉపప్రధాని దిమిత్రీ రొగోజిన్ భారత పర్యటనలో భాగంగా ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.

రచయిత – సీహెచ్ కృష్ణప్రసాద్

1 ఏప్రిల్

భారత్‌లో ఆరు రోజుల పర్యటనకు వచ్చిన మలేసియా ప్రధానమంత్రి నజీబ్ అబ్దుల్ రజాక్ ప్రధాని మోదీతో దిల్లీలో సమావేశమయ్యారు.



30 మే

ప్రధాని మోదీ నాలుగు దేశాల పర్యటనలో భాగంగా జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్‌తో బెర్లిన్‌లో సమావేశమయ్యారు. 12 ద్వైపాక్షిక ఒప్పందాలపై సంతకాలు చేశారు.



6 సెప్టెంబరు

ప్రధాని నరేంద్ర మోదీ ద్వైపాక్షిక పర్యటన నిమిత్తం మొదటిసారిగా మయన్మార్ చేరుకున్నారు. ప్రభుత్వ సలహాదారు ఆంగ్‌సాన్ సూచీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



5 అక్టోబరు

రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఇథియోపియా పర్యటన సందర్భంగా అధ్యక్షుడు మాలాతు తెషోమేతో రాజధాని అడిస్ అబాబాలో చర్చలు జరిపారు.



(Dwaraka) https://t.me/telugudailynews

Beesula Rajaiah, Mahadevpur

Q: Respected sir, please explain the meanings of the following words in Telugu with examples.

1. Perception 2. Perpetuate 3. Crave for
4. Take leave of 5. Supervision 6. Astonishment
7. Case of

A: 1) దేన్నైనా మనం అర్థం చేసుకునే తీరు. Eg: My perception of his nature is different from the others' perception of his nature.

2. Do something bad. Eg: He perpetuated the murder.

3. పరితపించి పోవడం. Eg: Having lost his mother in his early age, he is craving for a mother's love.

4. వీడ్కోలు పలకడం. Eg: He took leave of his father before going to America.

5. పర్యవేక్షణ. Eg: Under his supervision the work was done well.

6. విపరీతమైన ఆశ్చర్యం. Eg: I was filled with astonishment when I heard that I won a lakh rupees in the lottery.


7. The correct expression is 'in case of' = ఆ పరిస్థితిలో

Eg: In case of serious illness go to a doctor.

ప్రతిభ

స్పోకెన్ ఇంగ్లిష్ పాత సంచికల కోసం చూడండి.. www.eenadupratibha.net

VOCABULARY



1. Expedite = Speed up. (వేగవంతం చేయడం)

Eg: The manager wanted the setting up of another branch of the company expedited.

✪ Expedite X Slow down (తాత్సారం చేయడం).

Eg: The progress of the work on the bridge has slowed down.

2. Interrupt = To cause a break (అంతరాయం కలిగించడం).

Eg: To announce something, he interrupted the programme.

✪ Interrupt X Continue (కొనసాగించడం).

Eg: They continued the programme without any interruption.

3. Sedentary = Not moving / seated at a place / stationary (ఒకేచోట కూర్చుని చేసే పని)

Eg: A clerk's job is a sedentary job (because they are seated most of the time and do not move).

✪ Sedentary X mobile (moving) (కదిలే).

Eg: A police constable's job is mobile.

4. Transparent = a) Allowing light to pass through so that objects on the other side can be seen (పారదర్శకమైన).

Eg: Glass is transparent X opaque (కాంతిని అడ్డుకునే)

b) Easy to understand (సులభంగా అర్థం చేసుకునే).

Eg: His ideas are very transparent

✪ Transparent X dark / difficult to understand (అర్థం కాని).

5. Adequate = Enough (చాలినంత)

Eg: He has adequate money to buy a house.

✪ Adequate X Inadequate / meagre (తక్కువైన).

Eg: His earnings are so meagre that he cannot buy a house.



Writer
- M. Suresan

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to:
pratibhadesk@eenadu.net

Wish strongly for something...

Chinna Gowd

Q: Sir, please define the following words in Telugu with some examples.

1. Conjugation of tenses
2. Voice (active& passive)
3. Transcoding information
4. Vowel 5.Consonant 6. Dipthongs
7. Semi-vowels 8. Spotting errors
9. Paranyms 10. Aspect.

A: 1) Conjugation of tenses means forming the present tense, the past tense and the future tense of a verb, along with the subdivisions - the simple, continuous, the perfect and the perfect continuous tenses of a verb. (ఒక verb కు Tenses ఏర్పరచడాన్ని conjugation అంటారు. ప్రస్తుతం, ఎప్పుడూ, అలవాటు ప్రకారం చేసేది present tense. గతంలో ఉండటం, జరిగిన వాటిని past tense అంటాం. భవిష్యత్‌లో జరిగేదాన్ని future tense అంటాం.

2. In the active voice, we say, somebody does something, and in the passive voice, we say something is done by somebody (Active voice అంటే ఒకరు ఒక పని చేశారు అని చెప్పడం. Passive voice అంటే ఒకరి చేత ఒక పని చేయబడింది అని చెప్పడం).

Eg: Active Voice: Ramana says something. Passive voice: Something is said by Ramana.

Only verbs with objects have passive voice, except in the case of imperative sentences like, orders, requests, etc. (ఆజ్ఞలు, విన్నపాలు లాంటి వాక్యాలకు తప్ప, object లేని verbs కు passive voice ఉండదు.)

3. Transcoding information is adapting information to the digital version. This is technical, and however much it may be explained here, it is difficult to understand. (డిజిటల్ పద్ధతిలో సమాచారాన్ని మార్చడాన్ని Transcoding అంటారు. ఇది పూర్తిగా సాంకేతికం.)

4. Vowel sounds are sounds which we utter with our mouths open, vowel sounds అంటే తెలుగులో అచ్చులు. and the tongue or the lips not touching the other parts of the mouth. Vowels are not letters but the sounds of speech made by the organs of the mouth. (అచ్చులు అంటే అక్షరాలు కావు. నోటితో ఉచ్చరించే శబ్దాలు. In English the sounds represented by a, e, i, o, and u are vowel sounds. ఆంగ్లంలో a, e, i, o, u లు తెలిపే శబ్దాలను vowels అంటారు).

5. Consonant sounds are those which are made by the contact of one organ of the mouth with another organ of the mouth. Except the sounds represented by a, e, i, o and u are consonants. Consonants అంటే హల్లులు. ఆంగ్లంలో a, e, i, o, u లతో లేని శబ్దాలను consonants అంటాం.

6. Diphthongs are sounds formed by a combination of two vowels in a single syllable, in which the sound begins as one vowel, and moves towards another. Eg: Coin, loud, side. In coin, the sound begins with o and moves towards i. So here, the combination of the sounds of 'o' and 'i' is a diphthong.

7. A semivowel is a sound that is between a vowel and a consonant. Eg: H and Y.

8. Spotting errors means finding out the mistakes in a sentence.

9. Paranyms are euphemisms, that is, expressing an unpleasant matter in a pleasant manner. Eg: He is not such a fool as to be cheated by anybody.

10. Aspect is the positioning of something - it has other meanings too.

SPOKEN ENGLISH
ఆంగ్లభాషణ 972



Kaja Syamala

Q: Please let me know the following in English

ఈ రోజుల్లో వచ్చే సినిమా హీరో, హీరోయిన్స్‌ను చూడలేకపోతున్నాం. చూడటానికి ఎవరూ బాగుండటం లేదు - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లో ఏమనాలి?

A: We find it difficult to see / we cannot see the heroes and heroines of today, as none of them is good looking.

Raju Surla

Q: Dear sir, please explain the following words in Telugu with examples.

1. Convulsed with 2. Convicted of
3. Convinced of 4. Distinguish from
5. Die for

A: 1. బాగా వణికిపోవడం, మన అదుపు లేకుండా

Eg: Because of a high fever, he was convulsing.

2. Punished (శిక్షపడటం). **Eg:** The judge convicted him to six months in jail.

3. This is the same as No 2.

4. Make a difference (వ్యత్యాసం చూపడం).

Eg: The teacher distinguished him from the others in the class because he was very clever.

5. Wish strongly for something.

Eg: Having lost his parents he is dying for parental love.

Grammar & Usage



In the last lesson we have seen the uses of was/were, the past doing word (Eg: saw, went, took, loved, linked, etc.) Now we are going to see the past perfect forms and the past perfect continuous forms.

Examples of the past perfect continuous tense: a) Had been, b) had + PP (past participle / V3).

'Had been' talks of an earlier of two past states of being (గతంలో రెండు ఉండటాలు ఉన్నప్పుడు, ముందర ఉన్నదానికి had been వాడతాం.)

He had been an MLA, before he was a minister. (అతడు మంత్రిగా ఉండే ముందు MLA గా ఉన్నాడు. అంటే ఇప్పుడు మంత్రిగా కూడా లేడు).

He had been in Vijayawada and then he was in Mumbai (మొదట విజయవాడలో ఉన్నాడు. తర్వాత ముంబయిలో ఉన్నాడు - ఇప్పుడు ముంబయిలో కూడా లేడు)

'Had been' అనేది 'be' form కదా, అంటే అది ఉండటాన్ని తెలుపుతుంది. ఇప్పుడు had + PP (V3) గురించి తెలుసుకుందాం. ఉదా: had seen, had gone, had done, etc. This verb talks about an action earlier than another past action. అంటే గతంలో రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

Eg: a) He told me yesterday that he had seen the movie. (నిన్న నాతో చెప్పాడు తాను ఆ సినిమా (అంతకు ముందే) చూశానని - గమనించండి: ఇక్కడ గతంలో జరిగిన రెండు చర్యల్లో ముందు జరిగిన చర్యకు had + PP (V3) వాడతాం.

b) The train had left before I entered the station (నేను స్టేషన్లోకి ప్రవేశించకముందే రైలు వెళ్లిపోయింది) - ఇక్కడ కూడా, రెండు గతంలో జరిగిన పనులు ఉన్నాయి. ముందు జరిగింది రైలు వెళ్లిపోవడం, తర్వాత నేను ప్రవేశించడం. ఇదీ had + PP (V3) ఉపయోగం. తర్వాతి verb, had been + ing: ఇది గతంలో ముందు ప్రారంభమై, రెండో పని జరిగేవరకు కొనసాగిన పనిని తెలుపుతుంది.

Eg: She had been working here until she got transferred (ఆమె బదిలీ అయ్యేవరకు ఇక్కడే పని చేస్తూ ఉండేది). ఇక్కడ ఆమె పని చేయడం, ఆమె బదిలీ అయ్యేవరకు కొనసాగింది. అందుకని ఒక పని ముందర ప్రారంభమై, రెండో పని జరిగే వరకు కొనసాగిన పనిని had been + ing form లో తెలుపుతాం. ఇవన్నీ కూడా past tense forms. మరి కొన్ని వివరాలు వచ్చేవారం.

(Dwaraka) https://t.me/telugudailynews

హాయ్... నేస్తాలూ... బాగున్నారా... ప్చ్... 2017 ఇట్టే గడిచిపోయింది. హాయిగా ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపేశాం. సంవత్సరమంతా బోలెడు సంఘటనలు జరిగాయి. అందులో కొన్ని మనల్ని సంతోషపెడితే.. కొన్ని ఏడిపించేశాయి... మరికొన్ని మన ముఖాల్లో నవ్వులు పూయించి అలరించాయి. ఆశ్చర్యపరిచి... ఆటాడించి, మాయ చేసి... ఊరించి ఊరడించాయి ఇంకొన్ని. సరదాగా వీటికి అవార్డులు ప్రకటించేద్దామా... కొత్త ఏడాదిలో అడుగుపెట్టే ముందు... ఒక్కసారి మరొక్కసారి... ఆ ముచ్చట్లు గుర్తుకు చేసుకుందామా!

ఎన్నెన్నో గుర్తులు!



హాలీవుడ్ హీరో...



మెరిశాడు!

ఆడుతూ పాడుతూ ఆడుకునే వయసులోనే మన నేస్తం హాలీవుడ్‌లో హీరో అయిపోయాడు. ఈ ఏడాది మెరిసిన చిన్నారిగా నిలిచాడు. ఎందుకంటే తను ఇంగ్లిష్ సినిమాలో పెద్ద పాత్రనే దక్కించుకున్నాడు. అవునూ! ఈ అబ్బాయి పేరు రోనీ ఆకురాతి. వీళ్ల సొంతూరు పశ్చిమ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. అయితే వీళ్ల అమ్మా నాన్నాలతో కలిసి అమెరికాలోని ఇల్లినాయిస్‌లో ఉంటాడు. నటన మీద తనకున్న ఆసక్తిని గ్రహించిన వాళ్ల అమ్మ రోనీని యాక్టింగ్ స్కూల్లో చేర్చారు. అక్కడే తను నటన పాఠాలు నేర్చుకున్నాడు. చివరికి 'గ్రోయింగ్ అప్ స్మిత్' సినిమాలో హీరోగా నటించే అవకాశాన్ని దక్కించుకున్నాడు. అదీ అంత తేలికగా ఏం రాలేదు. ఆ పాత్ర కోసం వెయ్యి మందికి పైగా పిల్లలు పోటీపడ్డారు. అందరికంటే రోనీ హావభావాలు దర్శకుడికి బాగా నచ్చడంతో చిత్రంలో నటించే అవకాశం వచ్చింది.

జీవి కొంచెం... ఆయువు ఘనం!



ఆశ్చర్యపరిచింది!

శాస్త్రవేత్తలు ఎప్పుడూ పరిశోధనలు చేసి కొత్త కొత్త సంగతులు బయటపెడుతుంటారుగా. అలా ఈ ఏడాది ఓ ఆసక్తికరమైన విషయం తెలుసుకున్నారు. అదేంటంటే... సముద్రపు లోతుల్లో ఉండే ట్యూబ్ వార్మ్ అనే జీవుల్లో ఒకటైన 'ఎస్కర్పియా లామినటా' గురించి. దేహమంతా గొట్టాల్లా ఉండే ఈ జీవి ఏకంగా 300 ఏళ్ల కన్నా ఎక్కువే జీవిస్తుందట. అందుకే ఇప్పుడున్న జీవరాశులన్నింటిలో అత్యధికంగా బతికే ప్రాణి ఇదే కావచ్చని అనుకుంటున్నారు పరిశోధకులు. ఎక్కువగా గల్ఫ్ ఆఫ్ మెక్సికో సముద్రం లోపల ఉండే ఈ జీవి ఆకారం చిన్నది, దానికి తోడు లోతుల్లో ఉండటం వల్ల ఇప్పటి వరకు దీని గురించి తెలియలేదట. ఏది ఏమైనా భలే జీవి కదూ!

కొత్త కొత్త చాక్లెట్!



ఊరించింది!

చాక్లెట్... ఈ పేరు వింటేనే నోరూరిపోతుంది. అయితే ఇప్పటి వరకు వీటిల్లో డార్క్, మిల్క్, వైట్ చాక్లెట్లే మనకు తెలుసు. కానీ ఈ ఏడాదిలో కొత్త రంగు కొత్త రుచితో ఓ చాక్లెట్ వచ్చి వాటి పక్కన చేరిపోయింది. పేరు రూబీ చాక్లెట్. ఎరుపు గులాబీ రంగులు కల గలిపి ఉంటుంది. ఇప్పటికే తినే ఉంటారుగా. 'అదేంటీ? చిన్న చిన్న చాక్లెట్ బిళ్లలు చాలా రంగుల్లోనే ఉంటాయే మరి దీని ప్రత్యేకత ఏంటో' అనే సందేహం వచ్చిందా? అసలు విషయం ఏమంటే.. వాటన్నింటిలో కృత్రిమ రంగులు కలుపుతారు. కానీ డార్క్, మిల్క్, వైట్, రూబీ చాక్లెట్ రంగులు మాత్రం సహజసిద్ధమైనవి. ఎలాంటి రంగులు కలపకుండా తయారుచేసినవన్నమాట. రూబీ కోకో బీన్స్‌తో తయారు చేశారీ రూబీ చాక్లెట్‌ని. తెలుపు రంగు చాక్లెట్ బార్ మార్కెట్లోకి వచ్చాక అంటే దాదాపు 80 సంవత్సరాల తర్వాత మొదటిసారిగా చాక్లెట్లలో కొత్తరంగు వచ్చింది ఈ ఏడాదిలోనే.

గిరగిరా తిప్పేసింది!



ఆటాడించింది!

ఈ ఏడాదిలో పిల్లల దగ్గర్నించి పెద్దల వరకు ఎవరి చేతిలో చూసినా ఆ వస్తువే ఎక్కువగా కనిపించింది. అందరితో తెగ ఆడేసుకుంది.. ఆటాడించింది. అదేనండి... ఫిడ్జెట్ స్పిన్నర్. మీరూ కొనే ఉంటారుగా! 2017 మార్కెట్లోకి వచ్చిన బొమ్మలన్నింటిలో మొదటిస్థానం దీనిదే. ఆన్‌లైన్ వెబ్‌సైట్లలోనూ ఎక్కువగా కొనుగోలైందీ ఇదే. ఈ బొమ్మతో ఎలా ఆడాలో చూపిస్తూ చేసిన వీడియోలను కోట్ల మంది వీక్షించారు. చేతిలో పట్టేంత పరిమాణంలో మూడు రెక్కలతో ఉండే ఈ చిన్న బొమ్మ పరికరం బేరింగుల సాయంతో బొంగరంలా తిరిగేస్తుంది. ఆట విడుపుకే కాకుండా ఈ బొమ్మ ఒత్తిడిని దూరం చేస్తుందని పేరు తెచ్చుకుంది. ఈ ఏడాదిలో ఆకట్టుకున్న ఈ స్పిన్నర్‌ని ఎప్పుడో 1993లోనే కనిపెట్టారు.

ఆకు కాదిది జీవి..



మాయ చేసింది!

ఈ ఏడాది శాస్త్రవేత్తలు గుర్తించిన ఓ రకం కీటకం అందరినీ మాయ చేసింది. ఎందుకంటే అదిఅచ్చం ఆకులాగే ఉంటుంది. ఈ జీవి కాట్యాడిడ్ పురుగుల జాతిలో కొత్తది. దాని శరీరం, కాళ్లు.. శరీరభాగాలన్నీ చిగురుటాకుల్లాగే ఉంటాయి. కనుమాయ చేసేలా ఉన్న ఇది శాస్త్రవేత్తల కళ్ల నుంచీ ఇప్పటి వరకూ తప్పించుకుంది. చివరికి ఈ ఏడాదిలో మాత్రం దొరికిపోయింది. మలేసియాలో బోర్నియోలో ఈ వింత పురుగును గుర్తించారు. ఆకులు అలముల మధ్యలో ఉన్న దీన్ని పరిశీలనగా చూస్తే తప్ప ఇది జీవన్న విషయం ఎవ్వరికీ తెలియదు. వీటిల్లో ఆడకీటకాలు ఇలా గులాబిరంగులో నిగనిగలాడుతూ ఉంటాయి. మగవి ఆకుపచ్చ రంగులో ఆకులాగే ఉంటాయి.

పే...ద్ద ఫెర్రిస్ వీల్!



కిక్కిచ్చింది!

మనకు రైడ్లంటే భలే సరదా. వాటిల్లో ఎక్కాలన్నా... వాటి కబుర్లు వినాలన్నా మనకెంతో ఇష్టం మరి. అందుకే ప్రపంచంలో వింతైన భారీ రైడ్లు ఏర్పాటు చేస్తే ఆ సంగతులు వెంటనే చెప్పేసుకుంటాం. అలా ఈ ఏడాదిలో కొత్తగా వచ్చింది ఓ ఫెర్రిస్ వీల్. చైనాలోని వీఫాంగ్ నగరంలో ఏర్పాటు చేశారు దీన్ని. పెద్ద చక్రంలా ఉండి గుండ్రంగా రయ్యి రయ్యిమని తిప్పేసే ఫెర్రిస్ వీల్ తెలుసుగా. వాటిల్లోనే భిన్నమైందిది. ఆ ప్రత్యేకత ఏమిటంటే... చక్రం మధ్యలో చువ్వలు లేని ఏకైక ఫెర్రిస్ వీల్. పైగా ప్రపంచంలోని ఎత్తయిన వీల్స్‌లో ఒకటైన 'లండన్ ఐ' కన్నా ఇదే పెద్దది. 1,771 అడుగుల ఎత్తులో ఉన్న బైలాంగ్ రివర్ బ్రిడ్జ్‌పై కట్టిన ఈ జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 476 అడుగులు. మొత్తం 36 గదులతో భారీ ఉంగరంలా అందర్నీ ఆకర్షించింది. గిరగిరా తిరిగేస్తూ ఎక్కిన వారికి గుండె జారిపోయినట్టు గమ్మత్తయిన అనుభూతినిస్తోంది. తెగ ఆకట్టుకుంది.

ఎంత పనిచేసింది!



భయపెట్టింది!

ఈ ఏడాది కంప్యూటర్లు, ఫోన్లలో పిల్లల్ని భయభ్రాంతులకు గురిచేసిన గేమ్ బ్లూవేల్. బ్లూవేల్ ఛాలెంజ్ పేరుతో ఇది ఆటగాళ్లను ఆత్మహత్య చేసుకునేటట్లు ప్రేరేపించి వారి జీవితాల్ని బలితీసుకుంటుంది. నిజానికి ఈ బ్లూవేల్ డౌన్‌లోడ్ చేసుకుని ఆడే ఆట కాదు. సాఫ్ట్‌వేర్ కూడా కానే కాదు. ఇంటర్నెట్‌కు ఆకర్షితులైన పిల్లలకు ప్రత్యేక స్నేహితులుగా పరిచయం చేసుకుని రహస్యంగా ఆన్‌లైన్ ఛాలెంజ్‌లు ఇస్తుంది. బ్లేడుతో చేతిపై చిత్రాలు గీసుకోవడం లాంటి హింసతో కూడిన టాస్కులతో ప్రాణాలు తీసేస్తుంది. ఈ ఏడాదే వచ్చిన ఈ ఆట కొంత మంది ప్రాణం తీసి వారి ఇంట్లో వారికి తీరని వేదనను మిగిల్చింది. తల్లిదండ్రుల్ని ఎక్కువ కలవర పెట్టిన ఈ గేమ్ ఈ ఏడాది మనల్ని చాలానే భయపెట్టేసింది. ఈ ఆటను నిషేధించే స్థాయికి తీసుకెళ్లింది.

ఎమోజీల సందడి..



అలరించింది!

ఈ ఏడాది వచ్చిన, పిల్లలకు ఎక్కువగా నచ్చిన.. యానిమేషన్ సినిమా 'ది ఎమోజీ'. ఫోను, మెసేజింగ్ యాప్‌ల్లో మనం ఎక్కువగా ఎమోజీల్ని వాడేస్తుంటాం. వాటికే నోరుంటే అవి మాట్లాడేస్తే ఎలాగుంటుంది? అదే ఈ సినిమాలో చూడొచ్చు. దీనిలో హీరో ఎమోజీ జీన్. తోటి ఎమోజీలన్నీ ఒక్కొక్క హావ భావాన్నే పలికిస్తే తాను మాత్రం చాలా రకాల హావ భావాల్ని పలికిస్తుంది. అయితే అదే తన గొప్పదనం అని గుర్తించకుండా పక్కవాటిలా మారాలనుకుంటుంది. అందుకు కోడ్ కనిపెట్టడం, చివరికి తనలా ఉండటమే ప్రత్యేకత అని తెలుసుకోవడం కథ. అయితే ఎమోజీ బొమ్మలు మాట్లాడుకోవడం, వాటి హావభావాలు, వేషధారణ... చూస్తుంటే అన్నీ భలే గమ్మత్తుగా అనిపిస్తాయి. అందుకే ప్రపంచ దేశాలన్నీ ఈ సినిమాని ఆసక్తిగా చూశాయి. సోనీ పిక్చర్స్ తీసిన ఈ సినిమాలో వేషధారణలు తమాషాగా ఉన్నాయి. అలాంటివి ధరించి కొంత మంది వీధుల్లో ఒక్కచోట చేరారు. గిన్నిస్ రికార్డూ కొట్టారు.

(Dwaraka) https://t.me/telugudailynews

ఉక్కు రంగానికి మళ్లీ మహర్దశ

ఈనాడు, విశాఖపట్నం: అంతర్జాతీయంగా తీవ్ర సంక్షోభంలో కొట్టుమిట్టాడిన ఉక్కు రంగం క్రమంగా కోలుకుంటోంది. ప్రత్యేకించి మన దేశంలో ఉక్కుకు గిరాకీ గణనీయంగా వృద్ధి చెందుతోంది. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారి ప్రాజెక్టులు, ఆకర్షణీయ నగరాల ప్రాజెక్టులు, కొత్త రైల్వే ప్రాజెక్టులతోపాటు దేశవ్యాప్తంగా స్థిరాస్తి రంగం పుంజుకుంటుండడం, భారీఎత్తున అపార్ట్‌మెంట్ల నిర్మాణాలు జోరుగా జరుగుతుండడం, మౌలికవసతుల రంగం వృద్ధి బాటన పయనిస్తుండడం దేశంలో ఉక్కు పరిశ్రమ పుంజుకోవడానికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. దేశంలోనే అతిపెద్ద ఉక్కు కర్మాగారాల్లో ఒకటైన విశాఖ ఉక్కు సంస్థలో కూడా విక్రయాలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఒక్క డిసెంబరు నెలలోనే రూ. 1600 కోట్లకు పైగా విక్రయాలు సాధించి రికార్డు సృష్టించింది. డిసెంబరులో ఇప్పటికే నాలుగు లక్షల టన్నుల విక్రయాలు జరగ్గా ఈ నెలాఖరుకు 4.5 లక్షల నుంచి ఐదు లక్షల టన్నుల ఉక్కును విక్రయించవచ్చని విశాఖ ఉక్కు అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతోపాటు గత ఆర్థిక సంవత్సరంలో రూ. 12,706 కోట్ల విక్రయాలు నమోదవగా.. ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబరు 28 నాటికే రూ. 11,125 కోట్ల విక్రయాలు చేసింది. ఆర్థిక సంవత్సరం పూర్తయ్యేనాటికి రూ. 15,000 కోట్ల రికార్డు స్థాయి విక్రయాల దిశగా విశాఖ ఉక్కు వడివడిగా అడుగులు వేస్తోంది. వాస్తవానికి ఉక్కు ధరలు ఈ ఏడాది టన్నుపై రూ. 500 నుంచి రూ. 4 వేల వరకు పెరిగాయి. ఆస్ట్రేలియా నుంచి దిగుమతి చేసుకునే కోకింగ్‌కోల్ ధర టన్ను 190 డాలర్ల నుంచి 255 డాలర్ల పెరగడంతో పాటు ముడిఇనుము(ఐరన్‌ఓర్), ఫెర్రోఎల్లాయిస్‌లాంటి కీలక ముడిసరకు ధరలు కూడా పెరగడంతో ఉక్కు ధరలను పెంచక తప్పలేదు. అయినప్పటికీ ఎలాంటి మందగమనం లేకుండా ఉత్పత్తుల విక్రయాలు జోరుగా సాగుతున్నాయి.

విశాఖ ఉక్కుకు సొంతగనులు లేకపోవడం సంస్థను ఆర్థికంగా తీవ్రంగా దెబ్బ తీస్తోంది. విశాఖ ఉక్కుకు సొంత గనులు కేటాయించాలన్న దశాబ్దాల డిమాండు నెరవేరితే సంస్థ ఆర్థికంగానూ కోలుకుంటుందని పలువురు పేర్కొంటున్నారు. 2002 నుంచి అప్రతిహతంగా 2015 వరకు వరుసగా లాభాలు ప్రకటించిన విశాఖ ఉక్కు సంస్థ 2015-16, 2016-17 సంవత్సరాల్లో రూ. 1421 కోట్లు, రూ. 1236 కోట్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత సంవత్సరం జోరుగా విక్రయాలు సాగుతున్న నేపథ్యంలో నష్టాలు కొంత వరకు తగ్గినా సొంతగనుల కేటాయింపు జరిగితే సంస్థ వెంటనే లాభాల్లోకి వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: 2018 సంవత్సరం జయప్రదం కావాలంటే..., లక్ష్మీదేవి అనుగ్రహం కోసం సంప్రదాయరీత్యా 2018ని ఎలా స్వాగతించాలి?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్యకావ్యం) 11-00: జబర్దస్త్ (కామెడీ షో రిపీట్).

మధ్యాహ్నం

12-00: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్) 12-30: ఢీ-10 (సుప్రీం డాన్స్ షో) (రిపీట్), 2-00: సండే సూపర్‌హిట్ సినిమా: సామాన్యుడు (జగపతిబాబు).

సాయంత్రం

04-30: పుష్పకవిమానం (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...) కమల్‌హాసన్, రేవతి, ఊర్వశి నటించిన 'ఆడవాళ్ళకు మాత్రమే' - చిత్ర విశేషాలు, 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 07-00: స్వరాభిషేకం: సుమధుర స్వరకర్తలు అందించిన అపురూప గీతాలతో...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: ఇట్స్ టైమ్ టు పార్టీ 2018 (గ్రాండ్ ఈవెంట్) న్యూఇయర్ స్పెషల్ నవ్వుల నజరానా...

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

- 11:00 పోవే..పోరా రిపీట్
- 12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
- 01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
- 02:00 పటాస్ పంచెస్ రిపీట్
- 03:00 క్రాక్ కిడ్స్ రిపీట్

సాయంత్రం

- 04:00 పటాస్ రిపీట్
- 05:00 సండే కామెడీ మూవీ.. 'శ్రీ కనక మహాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్'

రాత్రి

- 07:30 పటాస్ పంచెస్ రిపీట్
- 08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
- 09:30 నా షో నా ఇష్టం రిపీట్
- 10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
- 11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ సద్గురు సన్నిధిలో (ఉ. 6:00)
- ★ మానస (ఉ. 6:30, 7:00, 10:00, 10:30, 11:00)
- ★ సైజ్ జీరో (ఉ. 7:30)
- ★ అమృతం (ఉ. 8:00, మ. 12:00, 1:00, సా. 6:00, రా. 8:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 12:30, 1:30, సా. 6:30, రా. 08:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ. 9:00, మ. 2:00, రా. 7:00, 9:00, 10:00)
- ★ డా. ఈటీవి (ఉ. 9:30, మ. 2:30, 3:30, రా. 7:30, 9:30, 10:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ. 3:00)
- ★ అమృతం చిరుధాన్యాలు స్పెషల్ (రా. 11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: మధురానగరిలో (శ్రీకాంత్, నిరోషా) 10-00: మార్నింగ్ షో: బ్రహ్మచారి (ఏఎన్నార్) మధ్యాహ్నం: 1-00: మాటినీ: మగ మహారాజు (చిరంజీవి) సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: రాజ్‌కుమార్ (శోభన్‌బాబు) రాత్రి: 7-00: ఫస్ట్ షో: నర్తనశాల (ఎన్టీఆర్, సావిత్రి) 10-00: సూపర్‌మస్తీ: వండర్‌ఫుల్ ఈవెంట్.

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఆకుకూర చిరుధాన్యాల పూరీ & బుల్గుర గోధుమ బెర్రీ క్రేప్స్, ఉ.8:30 వావ్ ఏమి రుచి - బొహెమియన్ సాస్ & ఆనియన్ రింగ్స్, ఉ.9.30: గోరు ముద్దలు - సూజీ & బ్రెడ్ పిజ్జా, ఉ.9.45: మమ్మీస్ కిచెన్ - కోకోనట్ కాజు మైసూర్ పాక్, ఉ.11.00: బాబాయ్ హోటల్ - తెలగపిండి ఎండు రొయ్యలు కూర & రొయ్యల కారం, ఉ.11.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, మ.12.00, రా.8.30: సూపర్ భీమ్ - గేమ్ షో, మ.1.00, సా.5.30: అతిథి - మీ ఇంటింటి నేస్తం (న్యూ ఇయర్ స్పెషల్స్), మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా షెఫ్ - పొటాటో వీల్స్, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - పుట్నాలపిండి పాపిడి & స్వీట్ ఊతప్పం, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15: టేస్ట్ ఆఫ్ ఇండియా (పంజాబీ క్యూసైన్) - మఖనీ ఔర్ పన్నీర్ మఖ్‌మలీ, సా.3.30: కారాలు, పొడులు - మెంతి గసాల కారం పొడి & మెంతి రోటి పొడి, సా.4.30: షాహీ దక్కని - తుటక్ & తల్వా ముర్గ్, రా.7.30: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - ఖీమ సమోసా, రా.7.45: డైట్ మెనూ - మష్రూమ్ ఆమ్లెట్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - కోడిగుడ్డు శెనగల చాట్ & గోధుమగడ్డి బాదం పాన్‌కేక్.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360 ం, 08-30 యువ (రి), 09-00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360 ం, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వైద్యరంగం@2017, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ మహాగణపతి దేవస్థానం, కల్పతి అగ్రహారం, పాలక్కడ్, కేరళ, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360ం, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి!.

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360ం, 08-30 యువ (రి), 09 -00 ఘంటారావం, 09-30 కమర్షియల్ స్లాట్, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: కొత్త ఏడాది సరికొత్తగా..., 01-00 ఈటీవీ 360ం, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర, శ్రీ నందీశ్వరస్వామి దేవస్థానం, రాయచూర్, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: వైద్యరంగం@2017, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి!, 08-00 ఈటీవీ 360ం, 09-00: మార్గదర్శి: హేమమాలిని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి!.

ఏ ఛానల్లో ఏముంది.. 31-12-2017

SVBC: **ఉదయం:** 06-30 శుభోదయం + నిత్యపూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామస్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వేదసూక్తం, 11-30 స్పెషల్ న్యూస్ - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 నరసింహ దివ్యక్షేత్రాలు, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్రనామామృతం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 విలువలు - విజ్ఞానం, 05-00 లైవ్ ఎస్.డి సేవ + స్పెషల్ న్యూస్ + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 అద్భుత ఆలయాలు - మురుడేశ్వర్ ఆలయం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 లైవ్ నామసంకీర్తనం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశ సహస్రం, 6-30 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 అర్చన, 7-30 శ్రీ కనకధారాస్తోత్రం, 8-00 పుణ్యక్షేత్రం, 9-00 వారఫలం, 10-00 వైకుంఠవైభవం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం.. జీవననాదం, 04-30 పుణ్యక్షేత్రం, 5-00 శ్రీకనక ధారస్తోత్రం, 5-30 శ్రీగణేశసహస్రం, 06-00 శ్రీ లక్ష్మీసహస్రం, 7-00 భక్తివిశేషాలు 7-30 అదృష్టం-2018, 8-30 వైకుంఠవైభవం, 9-00 వారఫలం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు 11-00 స్వాగతం-2018 (లైవ్).

జీ తెలుగు: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 జీటియమ్- టెలీషాపింగ్, 07-30 ఓం కారం, 08-00 డా. సుభాష్ చంద్ర షో, 10-00 సినిమా: సుప్రీమ్, 9-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017, **మధ్యాహ్నం:** 01-00 సినిమా: రారండోయ్ వేడుక చూద్దాం, 04-00 జీ గోల్డెన్ అవార్డ్స్ 2017 , **సాయంత్రం:** 06-00 సినిమా: శ్రీమంతుడు, **రాత్రి:** 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 గోల్డ్‌రష్ (రిపీట్), 11-00 పోలీస్ డైరీ.

స్టార్ మా: **ఉదయం:** 06-30 మ్యూజిక్ బాక్స్, 07-00 ఫిల్మ్ బేస్ట్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు - దిన ఫలం, 09-00 సినిమా: సింగం-3, **మధ్యాహ్నం:** 12-30 సినిమా: జనతా గ్యారేజ్, 04-00 సినిమా: మన్యం పులి, **సాయంత్రం:** 07-00 సినిమా: ఫిదా, 10-00 సాహో రే 2018.

జెమిని: **ఉదయం:** 06-30 టెలీషాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 స్పెషల్ ప్రోగ్రామ్, 08-30 సినిమా: కిట్టు ఉన్నాడు జాగ్రత్త, **మధ్యాహ్నం:** 11-20 సినిమా: అల్లుడు శీను, 02-25 సినిమా: టెంపర్, **సాయంత్రం:** 05-30 సినిమా: పైసా వసూల్, **రాత్రి:** 08-30 ఫిదా: మీ ఫేవరేట్ స్టార్‌తో.., 09-30 బ్లాక్ బస్టర్, 10-30 హ్యాపీ హ్యాపీ 2018.

HBO: ఉదయం: 06-14 స్టార్ ట్రెక్, 08-19 బీతోవెన్, 09-57 ది డిక్టేటర్, 11-23 ఐరన్‌మ్యాన్, మధ్యాహ్నం: 01-36 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 03-19 మడ్‌గాస్కర్: ఎస్కేప్ 2 ఆఫ్రికా, సాయంత్రం: 04-58 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 08-00 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్, 10-43 జి.ఐ.జో :రిటాలియేషన్.

Star Movies: **ఉదయం:** 06-16 పెర్సీ జాక్సన్: సీ ఆఫ్ మాన్‌స్టర్స్, 08-23 ది అడ్వెంచర్స్ ఆఫ్ టిన్‌టిన్, 10-30 జుమాంజి, **మధ్యాహ్నం:** 12-40 జూటోపియా, 02-46 ట్రోల్స్, **సాయంత్రం:** 04-34 ఇండిపెండెన్స్‌డే :రిసర్జెన్స్, **రాత్రి:** 07-06 కుంగ్ ఫూ పాండా 3, 09-00 రోగ్ వన్: ఎ స్టార్ వార్స్ స్టోరీ, 11-48 ఛాపి.

Sony PIX: ఉదయం: 06-00 ది గార్డియన్, 07-50 2012, 11-15 ది షాలోస్, మధ్యాహ్నం: 01-00 ది మమ్మీ రిటర్న్స్, 03-51 బిగ్ హీరో 6, సాయంత్రం: 06-03 ది కరాటే కిడ్, రాత్రి: 09-14 లూసి, 11-00 హిట్స్.

StarGOLD: ఉదయం: 05-30 లిటిల్ కృష్ణ 3: ది వండరస్ ఫీట్స్, 07-30 సింగం రిటర్న్స్, 10-35 సర్దార్‌జీ 2, మధ్యాహ్నం: 01-35 హౌజ్‌ఫుల్ 2, సాయంత్రం: 05-00 సన్ ఆఫ్ సర్దార్, రాత్రి: 07-55 సింగం, 11-00 బజరంగీ భాయ్‌జాన్.

అన్నదాతలో... రేపు ఉదయం 6.30 గం.లకు

1. రబీ వేరుశనగలో తిక్కా ఆకుమచ్చ తెగులు నివారణ
2. నాణ్యమైన బెల్లం తయారీ - అధిక బెల్లందిగుబడికి సూచనలు
3. పాలీహౌస్‌లో చామంతి సాగుతో లాభాలు పొందుతున్న రైతు దంపతులు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు

రైతేరాజు

టొమాటోలో నులిపురుగుల నివారణ: డైకోఫాల్ 2 మి.లీ. నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే వ్యాధి కారకాలను నియంత్రించేందుకు.. నేలను ఒక నెల ముందు 37 శాతం ఫార్మాల్డిహైడ్‌తో సూక్ష్మజీవి రహితం (స్టెరిలైజేషన్) చేయాలి. మొజాయిక్ వైరస్ బారిన పడిన మొక్కలను వెంటనే పీకి కాల్చి వేయాలి.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

వ్యవసాయ పరిజ్ఞానం - క్విజ్

1. కింది పోషక ధాతువుల్లో పంట మొక్కలు, పండ్ల వృక్షాలకు తప్పనిసరిగా వాడాల్సిన అవసరం లేని సూక్ష్మపోషకం?
ఎ) మాంగనీసు బి) బోరాన్
సి) సోడియం డి) సున్నం
2. ఖనిజాలు అనేవి ముఖ్యంగా?
ఎ) పంటల సాగుకు అవసరమైనవి
బి) పునరుత్పత్తి చేయలేనివి
సి) పరిశ్రమాభివృద్ధికి డి) ఏదీకాదు
3. భారతదేశంలో అత్యల్ప వర్షపాతం ఉన్న ప్రాంతం?
ఎ) దక్కను పీఠభూమి బి) జైసల్మేర్
సి) అనంతపురం డి) జోధ్‌పూర్
4) పొగమల్లె బెడద లేకుండా చేసేందుకు శాశ్వత నివారణ చర్య ఏది?
ఎ) వేసవి లోతు దుక్కులు చేసి రెండు, మూడు సంవత్సరాలు పంటమార్పిడి చేయాలి బి) లోతుదుక్కులు చేసి వంగ టొమాటోతో పంటమార్పిడి చేయాలి సి) లోతు దుక్కులు చేయాలి డి) పంట విరామం పాటించాలి
5. సూక్ష్మజీవులను ఉపయోగించి కాలుష్య కారకాలను నిర్మూలించే విధానాన్ని ఏమంటారు?
ఎ) బయో అక్యుమలేషన్ బి) బయోలాజికల్ కంట్రోల్ సి) బయోరెమిటేషన్ డి) బయోమ్యాగ్నిఫికేషన్
6. తెలంగాణ ప్రాంతంలో ఎక్సాలి పంటగా చెరకు నాటేందుకు అనువైన సమయం ఏది?
ఎ) ఆగస్టు నుండి సెప్టెంబరు
బి) డిసెంబరు నుండి జనవరి
సి) జనవరి నుండి మార్చి డి) జూన్ మొదటి వారం నుండి జులై ఆఖరు
7. నువ్వు పంటకు అనువైన సమయం ఏది?
ఎ) వర్షాకాలం బి) మాఘీ పంట కాలం
సి) చలి కాలం డి) వేసవి కాలము
8. కర్బూజ సాగుకు నేల ఉదజని సూచిక ఎంతుండాలి?
ఎ) 5.5 కంటే తక్కువ బి) 6.0 నుండి 7.0 వరకు మిక్కిలి అనుకూలం సి) 8.5 కంటే ఎక్కువ డి) 4.0 నుండి 5.0 వరకు మిక్కిలి అనుకూలం
9. అగాకర జాతి మొక్కల వ్యాప్తి ప్రత్యుత్పత్తి ఎలా చేస్తారు?
ఎ) విత్తనం ద్వారా బి) 5 కణుపులున్న కొమ్మల ద్వారా సి) దుంపల ద్వారా డి) వీలును బట్టి అన్ని విధానాలలో
10. వేసవి పొద్దుతిరుగుడు పంటలో ముదురు ఆకులు లేత ఆకుపచ్చరంగులోఉండి- మచ్చలుఏర్పడితే సూక్ష్మ పోషక ధాతువు లోపాన్ని సూచిస్తుంది?
ఎ) యశదం బి) మాలిబ్డినం
సి) బోరాన్ డి) సున్నం
11. ఆపిల్ బేర్ ప్రవర్ధనం ఎలా చేస్తారు?
ఎ) మొగ్గంట్ల ద్వారా బి) ఛేదనములు (కట్టింగ్స్) సి) విత్తనముల ద్వారా డి) వేర్లద్వారా

సమాధానాలు:
1) సి 2) బి 3) బి 4) ఎ 5) సి 6) బి 7) డి 8) బి 9) డి 10) బి 11) ఎ

– కూర్పు: గొంటుముక్కల రామయ్య, కర్నూలు

రబీ మొక్కజొన్న సాగులో మెలకువలు

జిల్లాలోని మెట్ట మండలాల్లో ఈ రబీలో దాదాపు 50 వేల హెక్టార్లలో మొక్కజొన్నను సాగు చేస్తున్నారు. అక్టోబరు నుంచి జనవరి రెండో వారం వరకు విత్తుతారని పశ్చిమగోదావరి జిల్లా చింతలపూడి వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ సహాయ సంచాలకులు డాక్టర్ పిజి.బుజ్జిబాబు తెలిపారు. మొక్కజొన్న విత్తే సమయంలో, పంటదశలో పాటించాల్సిన మెలకువలను వివరించారు.

సాధారణ రకానికి 7 కిలోలు, పాప్‌కార్న్ మాధురి రకాలకు 4 కిలోల విత్తనాలు విత్తనశుద్ధి చేసి ఎకరాలో విత్తాలి. 48 కిలోలు నత్రజని, 24 కిలోలు భాస్వరం, 20 కిలోలు పొటాష్‌ను ఎకరా పైరుకు వెయ్యాలి. పంట 45 రోజులప్పుడు కల్టివేటర్‌తో అంతరకృషి చేసి ఆ తర్వాత బోదె నాగలితో సాలు చేసుకోవాలి. రబీలో చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయి.

★ **గులాబీరంగు పురుగు:** ఇది పత్రహరితాన్ని తినేస్తుంది. దీని నివారణకు కార్బొఫ్యూరాన్ గుళికలు ఎకరాకు మూడు కిలోలు వాడాలి.

★ **రసంపీల్చే పురుగులు:** 30 రోజులు పైబడిన పైరులో నల్లి, పేనుబంక పురుగు ఆశిస్తాయి. పంట ఎదిగే భాగం నుంచి ఇవి రసాన్ని పీల్చేస్తాయి. వీటి నివారణకు డైమిథోయేట్ లేదా మోనోక్రోటోఫాస్ 2 మి.లీ., నీటికి చొప్పున కలిపి పైరుపై పిచికారి చెయ్యాలి.



★ **ఆకుమాడు తెగులు:** ఇది ఆశించిన ఆకులపై మచ్చలు కనిపిస్తాయి. నివారణకు 2.5 గ్రా. మాంకోజెబ్ లీటరు నీటికి కలిపి పిచికారి చెయ్యాలి.

★ **మసికుళ్లు:** నివారణకు.. పుష్పించే దశ నుంచి పంటకు నీటిఎద్దడి రాకుండా చూడాలి. పూతదశలో ముందుగా పొడతెడులు ఆశిస్తుంది. దీని నివారణకు.. ఒక గ్రాము కార్బెండిజమ్, లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చెయ్యాలి.

★ కండెపైగల పొరలు విడిపోయి గింజ మొదట్లో నల్లటి చారికలకు ఏర్పడటం పంట పరిపక్వతకు సూచన. ఈ దశలో కండెలను మొక్కల నుంచి వేరు చేసి 3, 4 రోజులు ఎండలో ఆరబెట్టాలి. తర్వాత విత్తనాలను యంత్రం సహాయంతో ఒలుచుకుంటే మేలు.

– న్యూస్‌టుడే, చింతలపూడి (ప.గో.జిల్లా)

(Dwaraka) https://t.me/telugudailynews


తంతడిలో సినిమా చిత్రీకరణ



తంతడి వాడపాలెం తీరంలో శనివారం ఆసక్తికరమైన సన్నివేశాలు, సముద్రతీరంలో తెరకెక్కించాల్సిన పాటలు చిత్రీకరించారు. - న్యూస్‌టుడే, అచ్యుతాపురం

చిలుకా క్షేమమా.. కులుకా కుశలమా!

చిలుక, గోరింకల స్నేహంపై ఎన్నో సినీ గీతాలు వచ్చాయి. వాటి స్నేహం మాటెలా ఉన్నా.. ఒకే కొమ్మపై కూర్చుని చిలుకలు, గోరింకలు దర్శనమిస్తే. ఒకదాని క్షేమ సమాచారం మరొకటి అడుగుతున్నాయా.. అన్నట్లుగా ఉంటుంది. పాయకరావుపేట మండలంలోని పెదరామభద్రపురం వద్ద ఉన్న భారీ వృక్షరాజంపై శనివారం ఈ సన్నివేశం దర్శనమిచ్చింది. ఒకే కొమ్మపై కూర్చున్న వీటిని 'న్యూస్‌టుడే' కెమెరాలో బంధించింది. – న్యూస్‌టుడే, పాయకరావుపేట



మొక్కుబడిగా జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

ఈనాడు డిజిటల్, విశాఖపట్నం: జిల్లా పరిషత్తు స్థాయీ సంఘాల సమావేశాల తీరు మారలేదు. ఎప్పటిలాగే మొక్కుబడి సమీక్షలతోనే మమ అనిపించేశారు. శనివారం జడ్పీ ఛైర్‌పర్సన్ లాలం భవాని అధ్యక్షతన జరిగిన రెండు, మూడు, నాలుగు స్థాయీ సంఘాల సమావేశాలకు అధికారగణం ఇలా వచ్చి వారి శాఖల ప్రగతిని చదివి వెళ్లిపోయారు. ఆయా సంఘాల్లో సభ్యులుగా ఉన్న జడ్పీటీసీ సభ్యులు సైతం ప్రభుత్వ శాఖల పనితీరు, సమస్యల గురించి ప్రస్తావించిన పాపాన పోలేదు. ముందుగా మునగపాక జడ్పీటీసీ సభ్యుడు దాడి లక్ష్మీసత్యనారాయణ అకాల మృతిపట్ల జడ్పీ ఛైరపర్సన్ భవాని, సీఈవో జయప్రకాశ్‌నారాయణ్, సహచర సభ్యులు ఇతర అధికారులు సంతాపం వ్యక్తం చేశారు. స్థాయీ సంఘం, సర్వసభ్య సమావేశాల్లో లక్ష్మీసత్యనారాయణ ఎంతో ఉత్సాహంతో సమస్యలను లేవనెత్తి అధికారుల పనితీరును ప్రశ్నించే వారని గుర్తు చేసుకున్నారు. అనంతరం రెండో స్థాయీ సంఘం సమావేశంలో విద్యాశాఖ ప్రగతిని డీఈవో లింగేశ్వరరెడ్డి వివరించారు. నాలుగో స్థాయీ సంఘ సమావేశంలో కేజీహెచ్ ఆర్ఎమ్‌వో బంగారయ్య, డీసీహెచ్‌వో నాయక్, డీటీహెచ్‌వో డా.వసుందర తమ పరిధిలోని వైద్యసేవలను వివరించారు. అయిదో స్థాయీ సంఘానికి దేవరాపల్లి జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి అధ్యక్షత వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు అందజేసే పాలు నాసిరకంగా ఉంటున్నాయని నీళ్లు కలిపి ఇస్తున్నట్లు తెలుస్తుందని ఐసీడీఎస్ పీడీ చిన్మయిదేవిని ప్రశ్నించారు. గృహహింస చట్టాలు, కేసులపై చర్చించి గ్రామ స్థాయిలో అందరికీ అవగాహన కల్పించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. పాల కల్తీలేకుండా చర్యలు తీసుకుంటామని పీడీ తెలిపారు. ఈ సమావేశాల సమయంలోనే కలెక్టరేట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దూరదృశ్య సమావేశం జరగడంతో ఎక్కువ మంది ఉన్నతాధికారులు ఆ సమాశానికి వెళ్లిపోవడంతో ద్వితియశ్రేణి అధికారులతో స్థాయీ సంఘాల సమావేశాలను పూర్తిచేశారు.



పాఠశాలల్లో ఎస్ఎస్ఏ నిధులతో చేపడుతున్న పనులను వివరిస్తున్న కార్యనిర్వాహక ఇంజినీరు శ్రీనివాస్

అంతలోనే ఎంత తేడా!

ఖరీఫ్‌లో అన్నదాత ఖుషీఖుషీ

రబీకి అండగా.. చెరువులు కళకళ



తాండవ ఉరకలు

ఒకప్పటి తాండవ నదికి.. ఇప్పటికీ ఎంత తేడా!

నవంబరు వస్తే చాలు నదీమ తల్లి ఎండిపోయి ఇసుకతిన్నెలతో దర్శనమిచ్చేది...

చిన్నపాటి ఆలోచన...

జల సంరక్షణలో భాగంగా నిర్మించిన రెండు ఆనకట్టలు తుని, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో సాగుభూముల దాహార్తినే తీర్చేశాయి.

పాయకరావుపేట, న్యూస్‌టుడే

తాండవా.. మా భూములు తడపవా..! అంటూ అన్నదాతలు విలవిల్లాడేవారు. ఒకవేళ నదిలో నీరు వచ్చినా రైతుల కళ్లముందే పెంటకోట వద్ద సముద్రంలోకి కలిసిపోయేది. సరిగ్గా భూములకు చేరేది అంతంతమాత్రంగానే ఉండేది. ఉంటే అతివృష్టి లేకపోతే అనావృష్టి. సక్రమంగా నీరందితే రైతుకు కుబేర వైభవం, అందకపోతే కుచేల దారిద్ర్యం అన్నరీతిగా ఉండేది. పంటలకు పూర్తిగా నీరందక ఎండిపోయి పెట్టుబడులు చేతికి రాని దుస్థితి ఉండేది. ఇలా దాదాపు 20 వేల ఎకరాల్లో పంట దైవాదీనంగా మారిన ఆనాటి పరిస్థితుల నుంచి నేడు భూమి, ముతా ఆనకట్టలతో ఎక్కడ చూసినా పచ్చని పంటలే దర్శనమిస్తున్నాయి. రెండు ఆనకట్టలను రూ. 7.50 కోట్లతో నిర్మించారు. వీటివద్ద పెద్దఎత్తున నీటి నిల్వలు అందుబాటులో ఉండటంతో పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో ఈ ఏడాది దాదాపు ఏడు వేల హెక్టార్లకుపైగా వరి పంట సాగు చేశారు. వీటికి పూర్తిస్థాయిలో నీరందడంతో ఏ ఇబ్బందులు లేకుండా వరి కోతలు పూర్తయ్యాయి. ప్రస్తుతం కుప్పలు ఒకవైపు వేస్తుండగా, మరోవైపు నూర్పులు చేస్తున్నారు. దాదాపు ఎకరాకు 30 బస్తాల వరకు ధాన్యం దిగుబడి వచ్చింది.

పాయకరావుపేట మండల పరిధిలోని పాయకరానింగారి చెరువు, గోపాలపట్నం ఆవ, కేశవరం, కుమారపురం, శ్రీరాంపురం తదితర గ్రామాల్లోనూ చెరువులు నీటితో కళకళలాడుతున్నాయి. దీంతోపాటు ముతా, భూమి ఆనకట్టల వద్ద నిండుగా తాండవ నదీజలాలు కనువిందు చేస్తున్నాయి. దీంతో రబీ సీజన్‌లో కొందరు వరి, అపరాల సాగుకు సన్నాహాలు చేస్తున్నారు. రబీలో వరి 200 ఎకరాల్లో సాధారణ విస్తీర్ణం కాగా.. దాదాపు వెయ్యి ఎకరాల్లో వరి సాగు చేసే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఆరు వేల ఎకరాల్లో అపరాలు సాగు చేయనున్నారు.



కేశవరంలో చెరువు జలకళ

విస్తీర్ణం పెరుగుతోంది

గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం నీటి నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి. రబీలో నీరు అందుబాటులో ఉండటంతో రైతులు అపరాల సాగుకు మొగ్గు చూపుతున్నారు. రబీలో ఆరు వేల ఎకరాల్లో మినుములు, పెసలు వేసే అవకాశముంది. వరి విస్తీర్ణం సాధారణం కన్నా ఎక్కువగా సాగు చేపడుతున్నారు. వెయ్యి ఎకరాల్లో వరి నాట్లు పడే అవకాముందని అంచనా వేస్తున్నాం. – సౌజన్య, వ్యవసాయాధికారి

వాకపల్లి బాధిత మహిళల తరఫున వాదనలు

★ ముగ్గురు న్యాయవాదుల పేర్లు సూచించిన ప్రభుత్వం

★ న్యాయవాది ఎంపికపై సబ్‌కలెక్టర్ అభిప్రాయ సేకరణ

జి.మాడుగుల, న్యూస్‌టుడే: వాకపల్లి బాధిత మహిళల తరఫున కోర్టులో వాదించేందుకు న్యాయవాది నియామకానికి సంబంధించి పాడేరు సబ్‌కలెక్టర్ బాలాజీ శనివారం అభిప్రాయ సేకరణ చేపట్టారు. శనివారం వాకపల్లి గ్రామాన్ని ఆయన సందర్శించారు. బాధిత మహిళల తరఫున ప్రత్యేక న్యాయవాదిని నియమించాలని కోరడంతో ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. సబ్ కలెక్టర్ వాకపల్లి గ్రామానికి వచ్చిన సమయంలో బాధిత మహిళలు ఎవరూ అందుబాటులో లేకపోవడంతో గ్రామపెద్దలు, స్థానికులతో మాట్లాడారు. ముగ్గురు న్యాయవాదుల పేర్లను ప్రభుత్వం సూచించిందని పేర్కొన్నారు. ఈ ముగ్గురిలో ఒక్కరిని 24 గంటల్లోగా ఎంచుకోవాలని గ్రామస్థులకు సూచించారు. బాధిత మహిళలు లేకపోవడంతో వారి ఇళ్లకు నోటీసులు అంటించారు. నోటీసులో ఉన్న వివరాలను గ్రామస్థులకు చదివి వినిపించారు. ముగ్గురు న్యాయవాదుల్లో ఒకర్ని ఎన్నుకుని తెలియజేస్తే 'ఎస్‌సీ.96/2017' కేసులో 11వ జిల్లా అదనపు, జిల్లా సెషన్స్ కోర్టు విశాఖపట్నంలో బాధితుల తరఫున ప్రతివాదనలు వినిపించేందుకు ప్రభుత్వం తదుపరి చర్యలు తీసుకుంటుందన్నారు. తహసీల్దార్ పాడి పంతులు, ఉప తహసీల్దార్ కుమారస్వామి, ఆర్ఐ అప్పారావు, వీఆర్వో సుబ్బమణి సబ్ కలెక్టర్ వెంట ఉన్నారు.



వాకపల్లి గ్రామస్థులతో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ బాలాజీ

వారు ఎవరు?

సిట్ నివేదికపై సర్వత్రా ఉత్కంఠ

న్యూస్‌టుడే – విశాఖపట్నం: నగర పరిధిలో భూ దస్త్రాల గల్లంతు, నిరభ్యంతర ధ్రువపత్రాల జారీలో చోటుచేసుకున్న అక్రమాలను ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నిగ్గు తేల్చడం రాజకీయ, అధికార వర్గాల్లో ప్రకంపనాలు సృష్టిస్తోంది. సిట్ ఏయే అంశాలను గుర్తించిందో ఇప్పటివరకు ప్రాథమిక సమాచారమే బయటకొచ్చింది. కేసుల వారీ వివరాలు పూర్తిస్థాయిలో వెల్లడైతే మరికొంతమంది మెడకు ఉచ్చు బిగుసుకునే పరిస్థితులున్నాయి. ప్రతీ కేసుకు సంబంధించి సిట్ పూర్తి ఆధారాలను సేకరించింది. ఆ కేసులు భవిష్యత్తులో న్యాయస్థానాల్లో విచారణకొచ్చినపుడు నీరుగారిపోకుండా పక్కాగా ఆధారాలను జత చేస్తోంది. ఇందుకోసమే విచారణ ఆరునెలల పాటు సాగిందని సిట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రతీ కేసు విషయంలోనూ న్యాయపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంది. అక్రమాలకు సంబంధించి క్షేత్రస్థాయిలోని వీఆర్వో మొదలుకుని జిల్లా స్థాయిలోని డీఆర్వో, జేసీ, కలెక్టర్ వరకు ఆయా దస్త్రాలపై సంతకాలు చేసినపుడు అనుసరించిన పద్ధతులు, ఆ దస్త్రాల కదలికలనూ గుర్తించింది. ప్రస్తుతం క్షేత్రస్థాయిలో భూముల స్థితిగతులు, కట్టడాలను ఫొటోలు, వీడియోలు తీసింది.

ఒక్కో కేసుకు కనీసం 200 పేజీలకు పైగా సమాచారాన్ని సిట్ సేకరించింది. ఇలా 425 కేసులకు సంబంధించిన దస్త్రాలు భారీ స్థాయిలో వచ్చాయి. వీటిని భద్రపర్చడంతో పాటు నిర్వహణ బాధ్యత ఎవరికి అప్పగించాలన్నదానిపై దృష్టి సారించింది. రికార్డులను నగర పోలీసు కమిషనర్‌కు అప్పగించడమా లేక కలెక్టరేట్‌కు ఇవ్వాలా అన్నదానిపై చర్చ సాగుతోంది.

భూ అక్రమాల్లో కొంతమంది సీనియర్ అధికారులతో పాటు ఐఏఎస్‌ల ప్రమేయం కూడా ఉందన్న వార్తలు రావడంతో వారెవరంటూ శనివారం వివిధ రకాలుగా ప్రచారం జరిగింది. జిల్లాలో గతంలో పనిచేసిన ఇద్దరు కలెక్టర్లు, ఒక సంయుక్త కలెక్టరుతో పాటు మరో డీఆర్వో స్థాయి అధికారి ప్రమేయం ఉందన్న ప్రచారం సాగుతోంది. గతంలో పనిచేసిన ఒక ఆర్డీవోతో పాటు పలువురు తహసిల్దార్లు కూడా ఉచ్చులో చిక్కుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. గ్రామీణ మండల పరిధిలో గతంలో తహసిల్దార్లుగా పనిచేసి ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో ఉప కలెక్టర్లు, ఆర్డీవోలుగా ఉన్న పలువురి పేర్లూ వినిపిస్తున్నాయి. సిట్ పరిణామాలు ఎటు తిరిగి ఎటు వస్తాయోనన్న ఆందోళన రెవెన్యూ వర్గాల్లో కనిపిస్తోంది.





(Dwaraka) https://t.me/telugudailynews

అరకులోయ

2 నుంచి షటిల్ పోటీలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పసుపులేటి లక్ష్మమ్మ ఆరో వర్ధంతి సందర్భంగా డివిజన్ స్థాయి షటిల్ పోటీలు నిర్వహించనున్నట్లు డాక్టర్ లక్ష్మణరావు, వినాయకరావు శనివారం చెప్పారు. అటవీ శాఖకు చెందిన మైదానంలో జనవరి 2 నుంచి 5 వరకు డబుల్స్ విభాగంలో పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 94913 33543, 94430 11477 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

ఆశ్రమ పాఠశాలల్లో యుద్ధ విద్య

- వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సభలో పీవో వెల్లడి


విద్యార్థులకు జ్ఞాపిక అందజేస్తున్న పీవో రవిసుభాష్

పాడేరు, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి కరాటే, తైక్వాండో వంటి యుద్ధ విద్యల్లో విద్యార్థులకు శిక్షణ ప్రారంభించనున్నట్లు ఐటీడీఏ పీవో రవిసుభాష్ చెప్పారు. తలార్‌సింగి ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో మూడు రోజులుగా జరుగుతున్న విద్య, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ముగిసింది. గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకలకు పీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఎంచుకున్న నమూనాలు ఇతర అంశాలతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. పీవో రవిసుభాష్, డీడీ విజయ్ కుమార్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు, సీనియరు ఉపాధ్యాయులు జాన్, కృష్ణారావు, గంగన్నపడాల్, రాజుబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు సింహాచలం, పూర్ణచంద్రరావు, శివను సత్కరించారు.

విజేతలకు జ్ఞాపికల బహూకరణ: వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ నమూనా ప్రదర్శనలను ఎంపిక చేసి వాటిని రూపొందించిన విద్యార్థులకు పీవో రవిసుభాష్ జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేశారు. పర్యావరణ విభాగంలో పినకోట ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రథమ, తలారిసింగి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ద్వితీయ, డుంబ్రిగుడ మండలం గుంటసీమ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రోత్సాహక బహుమతులను పాడేరు నెం.1 ఆశ్రమ విద్యార్థులు, కొయ్యూరు మండలం వైఎన్‌పాకలకు చెందిన విద్యార్థులు అందుకున్నారు. ఆరోగ్య విభాగంలో రవ్వలగూడ ఆశ్రమ విద్యార్థుల బృందం ప్రథమ, శ్రీకృష్ణపురం ఆశ్రమోన్నత పాఠశాల బాలికలు ద్వితీయ, హుకుంపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తృతీయ, అనంతగిరి మండలం పెద్దబిడ్డ, హుకుంపేట మండలం అల్లంపుట్టు విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులను అందుకున్నారు. సైన్సు అండ్ టెక్నాలజీ విభాగంగా హుకుంపేట, జి.మాడుగుల మండలం కొత్తూరు, ముంచంగిపట్టు మండలం పెదగూడ విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పెదబయలు మండలం అరడకోట, అనంతగిరి మండలం శివలింగపురం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. వినూత్న ప్రదర్శన విభాగంలో నర్సయ్యపేట, లోతుగెడ్డ, అనంతగిరి మండలం బొర్రా ఆశ్రమ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మోదాపుట్టు, డోకులూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులకు ఎంపికయ్యారు. వాలీబాల్‌లో డుంబ్రిగుడ, పాడేరు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఖోఖోలో పాడేరు, కొయ్యూరు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో చింతపల్లి, పెదబయలు ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ముగ్గుల పోటీలు, చెస్‌లో ప్రతిభావంతులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఏటీడబ్ల్యూవోలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.


కరాటే ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

యువ మహోత్సవంలో ఏపీఆర్ విద్యార్థుల ప్రతిభ

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద జయంత్యుత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం, యువజన సర్వీసుల విభాగం ఆధ్వర్యంలో అరకులోయ డిగ్రీ కళాశాల వేదికగా నిర్వహించిన యువ మహోత్సవంలో విద్యార్థులు ప్రతిభ చాటారు. శుక్రవారం రాత్రి వరకు జరిగిన యువ మహోత్సవంలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని పలు అంశాల్లో నైపుణ్యాలను ప్రదర్శించారు. బృంద, వ్యక్తిగతంగా ఆయా విభాగాల్లో యండపల్లివలస ఏపీఆర్ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. బృంద విభాగాల్లో భాగంగా జానపద నృత్యంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో ఏపీఆర్ బాలికల కళాశాల విద్యార్థులే నిలిచారు. జానపద గీతాలాపనలో మొదటి స్థానంలో ఏపీఆర్ విద్యార్థిని కళావతి, ద్వితీయ స్థానంలో ఏపీఆర్ బాలుర కళాశాల విద్యార్థి సాయికిరణ్, పాటల బృంద పోటీల్లో లక్ష్మీ, నిహారిక, ఒకేషనల్ విద్యార్థులు సంధ్యారాణి బృందం ప్రథమ స్థానంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జ్యోతి బృందం ద్వితీయ స్థానంలో నిలిచారు. వ్యాసరచనలో ప్రత్యూష ప్రథమ, వెంకటరావు ద్వితీయ, చిత్రలేఖనంలో సంధ్యాకుమారి ప్రథమ, క్విజ్ పోటీల్లో సంఘవి ప్రథమ బహుమతులు సాధించారు. విజేతలకు సెట్విస్ అధికారులు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకుల బృందం శనివారం బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు.


ప్రశంసాపత్రాలతో విద్యార్థులు

37 ఎకరాల్లో గంజాయి తోటల ధ్వంసం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు మండల పరిధిలోని మూడు గ్రామాలకు చెందిన 37 ఎకరాల విస్తీర్ణంలో గంజాయి తోటలను ధ్వంసం చేశామని అనకాపల్లి ఏఈఎస్ నాగేశ్వరరావు శనివారం చెప్పారు. మాకవరం పంచాయతీ లబుడుపుట్టు గ్రామంలో 20 ఎకరాలు, కితరాయిపుట్టులో 12 ఎకరాలు, రేబుగూడలో 5 ఎకరాల విస్తీర్ణంలో గంజాయి మొక్కలను ధ్వంసం చేసి దహనం చేశామన్నారు.


పెదబయలు కేంద్రంలో పరీక్షకు హాజరైన విద్యార్థులు

'ఏకలవ్య' ప్రవేశ పరీక్షకు 394 మంది హాజరు

అరకులోయ, పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏకలవ్య పాఠశాలల్లో ప్రవేశాలకు అరకులోయ, పెదబయలు కేంద్రాల్లో నిర్వహించిన ప్రవేశ పరీక్షకు 394 మంది విద్యార్థులు హాజరయ్యారు. అరకులోయ గిరిజన సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలో నిర్వహించిన పరీక్షకు అరకులోయ, డుంబ్రిగుడ, అనంతగిరి మండలాల నుంచి 149 మంది బాలికలు, 131 బాలురు హాజరయ్యారు. డుంబ్రిగుడ మండలానికి మంజూరైన ఏకలవ్య పాఠశాలను ఈ ఏడాది నుంచి తాత్కాలికంగా అరకులోయ యువజన శిక్షణ కేంద్రంలో తరగతులను ప్రారంభించనున్నారు. పాఠశాలలో ప్రవేశానికి బాలికలకు 45 సీట్లు, బాలురకు 45 సీట్లు కేటాయించినట్లు ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం చెప్పారు. పెదబయలు, ముంచంగిపుట్టు ఏకలవ్య పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాలకు బాలురు, బాలికలకు 60 చొప్పున మొత్తం 120 సీట్లు ఉండగా.. 114 మంది ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని ప్రత్యేకాధికారి మహేశ్వరరావు చెప్పారు. 120 సీట్లలో హుంకుపేట, పాడేరుకు 30, ముంచంగిపుట్టు, పెదబయలుకు 30 మంది చొప్పున సీట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

నెల రోజులకో ఉపాధ్యాయుడు

అరకులోయ, న్యూస్‌టుడే: ఏ ప్రభుత్వ పాఠశాలలోనైనా ఏడాదికో, రెండేళ్లకో ఉపాధ్యాయుడు మారడం సహజం. అరకులోయ మండలం లోతేరు స్కూల్ కాంప్లెక్సు పరిధిలోని బొరకాలువలస పాఠశాలలో నెలకో ఉపాధ్యాయుడు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నాడు. ఈ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఏడాదిగా విధులకు గైర్హాజరు అవుతుండటంతో విద్యాశాఖాధికారులు ఆయనకు ఛార్జిమెమో జారీ చేశారు. ఆయన స్థానంలో లోతేరు గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల్లో నెలకు ఒకరు చొప్పున డిప్యుటేషన్‌పై బొరకాలువలస పాఠశాలలో తరగతులు నిర్వహిస్తున్నారు.


బొరకాలువలస పాఠశాల

పూర్తిస్థాయిలో చంద్రన్న సరుకులు

అరకులోయ, న్యూస్‌టుడే: చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఈ నెల 29న 'ఈనాడు' మినీలో 'ఆ ఒక్కటీ లేకుండానే..' శీర్షికన ప్రచురితమైన వార్తకు జీసీసీ అధికారులు స్పందించారు. డీఆర్ డిపోలన్నింటికీ గోధుమపిండితో సహా ఆరు రకాల సరకులను పంపారు. పౌర సరఫరాల శాఖ అధికారులు గోధుమపిండిని కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించే ఏర్పాట్లు చేశారు. లోతేరు డిపోలో శనివారం ఆరు రకాల సరకులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.


లోతేరు డిపోలో సరకులను పంపిణీ చేస్తున్న సేల్స్‌మెన్

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం.. కేజీహెచ్‌కు తరలింపు



క్షతగాత్రులు పూజశ్రీ, చిన్నారావు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు పోలీసు స్టేషను పరిధిలో శనివారం చోటుచేసుకున్న వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పాడేరు నుంచి 19 మంది ప్రయాణికులతో చోడవరం బయలుదేరిన జీపు నక్కలపుట్టు శ్మశానం సమీపంలో అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. జీపు డ్రైవరు మద్యం మత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు చెప్పారు. ఈ ఘటనలో జీపు డ్రైవరుతోపాటు డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయతీ పాడి గ్రామానికి చెందిన బలొర్డ పూజశ్రీ గాయపడింది. ఆమెను మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తీసుకువెళ్లాలని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు. చోడవరం గ్రామానికి చెందిన జీపు డ్రైవరు సీతయ్య అలియాస్ రాంబాబు పాడేరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.


ప్రమాదానికి కారణమైన జీపు

మరో ఘటనలో జి.మాడుగుల మండలం అగంపాడు - లువ్వాసింగి మార్గంలో చోటు చేసుకుంది. రచర్ళపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న పెదబయలు మండలం బొంగరం పంచాయతీ పోతులగరువు గ్రామానికి చెందిన ముువ్వల చిన్నారావు గాయపడ్డాడు. అతడ్ని 108 వాహనంలో పాడేరు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 35325, 9494964861, 80085 35323
ఈనాడు టోల్ ఫ్రీ ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

అరకులోయ

వారపు సంతలో వైద్య శిబిరం

హుకుంపేట: వారపు సంతలో శనివారం ఖనిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంచార వైద్య సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్యాధికారి యోగేంద్రరెడ్డి వైద్య సేవలు అందించారు. పలువురికి ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. మందులు పంపిణీ చేశారు. వైద్య సిబ్బంది వెంకటరమణ, దాలినాయుడు, దోసమ్మ, లక్ష్మణరావు, సలీమ్ పాల్గొన్నారు






పెదబయలు మండలంలో మారుమూల గిరిజన గ్రామాల నుంచి సరకుల కోసం గుర్రంతో వస్తున్న గిరిజనులు, కాలినడకన వస్తున్న మహిళలు

సరకుల కోసం.. కాలినడకన

నిత్యావసర సరకుల కోసం మారుమూల గిరిజన గ్రామాలకు చెందిన ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఏడాది కిందట గిరిజన సహకార సంస్థ రేషను సరకులను లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేసేలా చర్యలు చేపట్టింది. సరకులను వాహనాలు, రహదారి సదుపాయం లేని గ్రామాలకు గుర్రాలపై తరలించే వారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయితే మన్యం వ్యాప్తంగా అమలు చేస్తామన్న అధికారులు ఆ తర్వాత చేతులెత్తేశారు. తొలుత అరకులోయ మండలంలో ప్రారంభించి, రెండో విడతలో పెదబయలు మండలంలో అమలు చేశారు. ఈ రెండు మండలాల్లో పరిశీలించి గూడెంకొత్తవీధి మండలంలోనూ ప్రారంభిస్తామని చెప్పిన అధికారులు అరకులోయ, పెదబయలు మండలాల్లోనూ నిలిపివేశారు. దీంతో కార్డుదారులకు మళ్లీ కష్టాలు మొదలయ్యాయి. మారుమూల గ్రామాలకు సమీపంలో జీసీసీ డిపోలు లేకపోవడంతో గెడ్డలు, వాగులు, గుట్టలు దాటి అష్టకష్టాలు పడుతూ సరకులు తెచ్చుకోవాల్సిన వస్తోందని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైళ్ల దూరం కాలినడకన వెళ్తే.. డిపోలు ఎప్పుడు తెరుస్తారో తెలియడం లేదని, పలు సందర్భాల్లో సరకులు తీసుకోకుండానే తిరుగుముఖం పట్టాల్సి వస్తోందని వాపోతున్నారు. అధికారులు స్పందించి పాత విధానంలో ఇంటింటికీ సరకుల పంపిణీ కార్యక్రమాన్ని పునఃప్రారంభించాలని కోరుతున్నారు. ఈ విషయాన్ని జీసీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా.. ఇంటింటికీ సరకుల పంపిణీకి రూ.లక్షల్లో ఖర్చవుతోందని, ఉన్నతాధికారులు ఆదేశిస్తే పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని చెబుతున్నారు. - న్యూస్‌టుడే, పెదబయలు

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

అరకులోయ, న్యూస్‌టుడే: పర్యటకుల నుంచి నగదు, బంగారు ఆభరణాలను అపహరించిన కేసులో నిందితుడ్ని అరెస్టు చేసి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సురేష్ చెప్పారు. తెలిపారు. పశ్చిమ బంగా ప్రాంతానికి చెందిన ఒయింద్రా మైత్రా ఈ నెల 26న కుటుంబ సభ్యులతో అరకులోయ సందర్శనకు వచ్చారు. పర్యటక శాఖకు చెందిన మయూరి హరిత హిల్ రిసార్ట్స్‌లో బస చేశారు. ఆ రోజు రాత్రి షాపింగ్ చేసేందుకు బయటకు వచ్చి రిసార్ట్స్‌కు చేరుకున్న ఆమె చేతి సంచిలో రూ.53 వేలు, 3 ఏటీఎం కార్డులు, వజ్రపు ఉంగరంతోపాటు మరో రెండు ఉంగరాలను ఉంచి నిద్రకు ఉపక్రమించారు. కేరళకు చెందిన అబ్దుల్ సలాం రిసార్ట్స్ వెనుక భాగం కిటికీ నుంచి లోపలకు ప్రవేశించి హ్యాండ్ బ్యాగ్‌ని ఎత్తుకుపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం స్థానిక రాజధాని కూడలిలో సీఐ వెంకునాయుడుతో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా.. అనుమానాస్పదంగా కనిపించిన అబ్దుల్ సలాంను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై సురేష్ చెప్పారు. నిందితుడి నుంచి నగదు, ఉంగరాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడ్ని కోర్టుకు హాజరు పరిచి న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండుకు తరలించినట్లు పేర్కొన్నారు.



నిందితుడి వివరాలు వెల్లడిస్తున్న ఎస్సై

పారదర్శకంగా జన్మభూమి మాఊరు

అరకులోయ: జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించనున్నట్లు ఎంఈవో భారతీరత్నం శనివారం చెప్పారు. పాఠశాలల్లో పచ్చదనం పరిశుభ్రత, బడి బయట పిల్లలను బడిలో చేర్పించడం తదితర కార్యక్రమాలు జన్మభూమిలో చేపట్టాలని సూచించారు. 11 వరకు ఉపాధ్యాయులకు సెలవు మంజూరు చేయడం కుదరదని స్పష్టం చేశారు. సమయపాలనతోపాటు క్రమశిక్షణ పాటించాలని కోరారు.

అనంతగిరి: సమగ్ర సమాచారంతో జన్మభూమి గ్రామ సభలకు హాజరు కావాలని మండల ప్రత్యేకాధికారి మోహన్‌రావు చెప్పారు. జన్మభూమి కార్యక్రమంపై అధికారులకు శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. తహసీల్దారు, ఎంపీడీవోతోపాటు మరో బృందాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎంపీపీ పైడితల్లి మాట్లాడుతూ.. గతంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతుల్లో ఎన్నింటిని పరిష్కరించారని ప్రశ్నించారు. వాటికి సంబంధించిన వివరాలతో 2 నుంచి ప్రారంభం కానున్న జన్మభూమి గ్రామ సభలకు రావాలని సూచించారు.

సమస్యలు పరిష్కరించకుండా ఎందుకు?

అనంతగిరి గ్రామీణం: ప్రజా సమస్యలను పరిష్కరించలేని జన్మభూమి గ్రామసభలను నిర్వహించడం వల్ల ఉపయోగం ఏంటని వైకాపా ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాధర్‌స్వామి శనివారం ప్రశ్నించారు. ప్రజల నుంచి వినతులను తీసుకోవడం, జన్మభూమి కార్యక్రమం ముగిసిన తర్వాత వాటికి బుట్టదాఖలు చేయడం జరుగుతోందన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణాల పరిశీలన



కుంతుర్లలో స్థానికులతో మాట్లాడుతున్న పీవో

హుకుంపేట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గ్రామాల్లో నిర్మాణంలోనున్న మరుగుదొడ్లను ఐటీడీఏ పీవో రవిసుభాష్ శనివారం పరిశీలించారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోని కుటుంబాలకు రేషన్ కట్ చేస్తామని స్పష్టం చేశారు. మట్టుజోరు పంచాయతీ కుంతుర్ల, మద్దిపుట్టు, తడిపుట్టు, ఉర్రాడ గ్రామాల్లో పర్యటించిన పీవో మరుగుదొడ్ల నిర్మాణాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. కుంతుర్ల గ్రామంలో తాగునీటి సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు కోరగా జనవరి 26 లోగా మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే తాగునీటి వసతి కల్పిస్తామని హామీ ఇచ్చారు. సర్పంచులు సాంబ, వాసుదేవ్, ఎంపీడీవో రామచంద్రమూర్తి, సీడీపీవో నాగమణి, వీఆర్వో సత్యారావు పాల్గొన్నారు.

పెదబయలు గ్రామీణం: మండలంలోని పర్రెడ గ్రామంలో ఓడీఎఫ్ నిర్మాణాలను మండల పర్యవేక్షణాధికారి వేణుగోపాల్‌రావు పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల్లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. గ్రామంలో ప్రభుత్వ స్థలం ఉంటే అందులో సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. మండల ప్రత్యేకాధికారి త్రినాథరావు, వీఆర్వో చంద్రకళ పాల్గొన్నారు.



పర్రెడలో నిర్మాణాలను పరిశీస్తున్న వేణుగోపాల్‌రావు



బెట్టు కాటాతో తూకం వేస్తున్న వ్యాపారి

బెట్టు కాటాలతో గిరిజనులకు టోపీ

హుకుంపేట: వారపు సంతల్లో వ్యాపారులు బెట్టు కాటాలతో గిరిజనులకు కుచ్చుటోపీ పెడుతున్నారు. రైతులు పండించిన పంటను వారపు సంతలకు తీసుకువచ్చి విక్రయిస్తున్నారు. విక్రయించగా వచ్చిన సొమ్ముతో పండక్కు కుటుంబం మొత్తానికి నూతన వస్త్రాలు కొనుగోలు చేస్తున్నారు. ఈ క్రమంలో వ్యాపారులు బెట్టు కాటాలతో వ్యవసాయ ఉత్పత్తులను తూకం వేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. బస్తాకు 3 నుంచి 5 కేజీల వరకు తేడా వస్తోందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సంతల్లో వ్యాపారుల ఆగడాలను నిలువరించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరముంది.



అరకులోయ శారదానికేతన్ పాఠశాలకు వెళ్లే మార్గంలో గోతులు పూడుస్తున్న విద్యార్థులు

శ్రమదానంతో గోతుల పూడ్చివేత

అరకులోయ, న్యూస్‌టుడే: నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. పాఠశాలకు వెళ్లే చిన్నారులతో ఆటోలు వస్తుంటాయి. మురుగు నీరు రహదారిపైకి చేరడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సమస్యను పలుమార్లు పెదలబుడు పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదు. దీంతో పాఠశాల విద్యార్థులే స్పందించారు. శ్రమదానంతో రహదారిపై గోతులను పూడ్చివేసి మురుగు సమస్యకు పరిష్కారం చూపారు. శారద నికేతన్‌కు చెందిన విద్యార్థులు ప్రధానోపాధ్యాయిని లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పలుగు, పారలతో మురుగు నీటిని దారి మళ్లింపు పనులు చేపట్టారు. రహదారిపై పడిన గోతుల్లో రాళ్లు వేసి పూడ్చారు. చిన్నారుల చొరవను స్థానికులు అభినందించారు.

హుకుంపేట: స్థానిక కేజీబీవీ విద్యార్థినులు పాఠశాల ఆవరణలో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. వ్యర్థాలను పోగు చేసి నిప్పు పెట్టారు. పూల మొక్కల చుట్టూ పెరిగిన కలుపు మొక్కలను తొలగించి పాదులు చేసి నీరు పోశారు. ఉపాధ్యాయులతో కలిసి కూరగాయల మొక్కలు, పూల మొక్కలు నాటారు. ఉపాధ్యాయిని వసంతకుమారి, సిబ్బంది రత్నకుమారి, స్వాతి, భారతి, విద్యార్థినులు పాల్గొన్నారు.



శ్రీమతి & శ్రీ లోతేటి లక్ష్మి గారు
ప్రధానోపాధ్యాయులు
G.P.S. School, కిల్లోగూడ, దుంబ్రిగూడ మండలం

పదవీ విరమణ శుభాకాంక్షలు

పవిత్రమైన ఉపాధ్యాయవృత్తిని చేపట్టి ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన శ్రీమతి "లోతేటి లక్ష్మి" గారు నేడు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు తెలియజేస్తూ...

భర్త: లోతేటి కృష్ణ
(Retd) వర్క్ ఇన్‌స్పెక్టర్ (TW Dept)

కుమారులు - కోడళ్ళు
డా॥ లోతేటి శివకుమార్ - హర్షిత
MD, DNB
కమ్యూనిటీ హెల్త్ మెడిసిన్,
ఫ్యామిలి మెడిసిన్, ఫిజియోథెరపిస్ట్
డా॥ లోతేటి విజయభాస్కర్ - డా॥ శాంతి
DA, DNB MD
ఎనస్థటిస్ట్ గైనకాలజిస్ట్

కుమార్తె - అల్లుడు
లోతేటి జ్యోతి - గంటా రామ్‌కుమార్
(ఇంగ్లీషు ట్రైనర్) (రియల్ ఎస్టేట్)
మనుమడు: మోహిత్ వంశీకృష్ణ
మరియు కుటుంబ సభ్యులు

మనుమలు: షాలోమ్‌గ్రేస్, జాషువ అభినవ్, జోయిల్ ఎలీషా, జోనాథన్‌అషీష్, జోయన్న అభిగేయిల్

(Dwaraka) https://t.me/telugudailynews

చోడవరం

వెండితెర

శ్రీసాయిలక్ష్మి: 2 కంట్రీస్, సాయిలక్ష్మి: ఎంసీఏ, సాయిసిరిమాక్స్: ఒక్క క్షణం, ఎల్‌కె.పూర్ణా: మళ్లీరావా రవిటాకీస్(కొత్తకోట): 2 కంట్రీస్ శ్రీ వెంకటేశ్వర(రావికమతం): ఎంసీఏ కనకరత్నం(మాడుగుల): ఒక్క క్షణం

అన్నమాచార్య కీర్తనలు

కె.కోటపాడు: సీతారామ భజన మండలి ఆధ్వర్యంలో శుక్ర, శని వారాల్లో అన్నమాచార్య కీర్తనలు ఆలపించారు. చోడవరానికి చెందిన సుశీల, లావణ్య పాల్గొన్నారు.

శిక్షణకు దరఖాస్తులు

చోడవరం : షెడ్యూల్ కులాల ఆర్థిక సహకార సంస్థ, విశాఖకు చెందిన టెక్ మహేంద్ర సంయుక్తంగా ఎస్సీ యువతీ యువకులకు ఆరు నెలల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నాయి. శిక్షణ అనంతరం కొలువు మంజూరు చేస్తారని జిల్లా షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. కంప్యూటర్‌కు సంబంధించి ఎంసీఏ, బీసీఏ, బీఎస్సీ, బీకామ్‌లతో పాటు బి.టెక్ చదివిన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని పేర్కొన్నారు. 21 నుంచి 27 ఏళ్ల వయసు కలిగిన ఉండాలని, ఇతర వివరాలకు 0891-2549860 ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు.

పట్టణంలో.. కొత్త సంవత్సర సందడి

వెలసిన పూల, పండ్ల దుకాణాలు
కొనుగోలుదారులతో సందడి



గ్రీటింగ్ కార్డులు కొనుగోలు చేస్తున్నయువత



ఇళ్ల ముంగిట ముగులు వేసుకునేందుకు రంగుల అమ్మకాలు

చోడవరం, న్యూస్‌టుడే: నూతన సంవత్సర వేడుకలకు మరొక రోజు గడువు ఉండగా... చోడవరం పట్టణంలో సందడి మొదలైంది. ఒకప్పుడు ఈ వేడుకలు అవసరమైన వస్తువులు కొనేందుకు విశాఖ లేదా అనకాపల్లి వెళ్లేవారు. ప్రస్తుతం ఆ అవసరం లేకుండా అన్ని రకాల వస్తువులు అమ్మే దుకాణాలు ఇక్కడే వెలశాయి. పట్టణంలోని బేకరీలు, మిఠాయి దుకాణాలు కొనుగోలుదారులను ఆకర్షించేలా అందంగా తీర్చిదిద్దారు. ఇక పండ్ల దుకాణదారులు రాజమండ్రి, విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి పండ్లను దిగుమతి చేసుకున్నారు. నాలుగు రోజుల మందు నుంచే ఆపిల్, కమల, నారింజ, దానిమ్మ వంటి రకాలు అమ్మకాలు సిద్ధం చేశారు. టెంట్లు వేసి మరీ అమ్మకాల స్టాళ్లు ఏర్పాటు చేశారు. రాజమండ్రి నుంచి వ్యాపారులు ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చి ఈ అమ్మకాలు చేస్తున్నారు. సాధారణ రోజుల కన్న కొత్త సంవత్సరంలో వ్యాపారం బాగుందని పండ్ల వ్యాపారి అప్పారావు తెలిపారు. పట్టణంలోని పాత బస్టాండు, కొత్తూరు కూడలి, వినాయకుని గుడి వద్ద పూల వ్యాపారులు ఉన్నారు. గతం కన్నా బొకేలకు డిమాండ్ పెరిగింది. సాధారణ బొకేలతో పాటు విశాఖ నుంచి ఆధునిక హంగులతో అందంగా తయారు చేసిన పూల బొకేలను తెచ్చి అమ్మకానికి ఉంచారు. వ్యాపారంలో పోటీ వచ్చి లాభాల తగ్గినట్లు పూల వ్యాపారి నూకునాయుడు చెప్పారు. గ్రీటింగ్స్ కార్డులు అమ్మే దుకాణాలు కూడా పత్యేకంగా వెలశాయి. విజయవాడ నుంచి గ్రీటింగ్స్‌ను తెప్పించి అమ్ముతున్నారు. చరవాణిలో సంక్షిప్త సందేశాలు పంపిస్తుండటంతో గ్రీటింగ్ కార్డుల అమ్మకాలు బాగా పడిపోయాయిని వ్యాపారి రాము తెలిపారు.

గర్భిణులకు హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరి

చోడవరం గ్రామీణం : గర్భిణుల హెచ్ఐవీ పరీక్షల నివేదికను వైద్యసిబ్బంది తప్పనిసరిగా చూడాలని ఐసీటీసీ కౌన్సిలర్ రావి వెంకటరాజు పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో శనివారం స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు హెచ్ఐవీ ఎయిడ్స్, పల్స్‌పోలియో కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటరాజు మాట్లాడుతూ గర్భిణులు ప్రసవాలకు వచ్చేటప్పుడు హెచ్ఐవీ నివేదిక చూడటంతో అశ్రద్ధ వహించవద్దని కోరారు. గర్భిణుకి హెచ్ఐవి ఉంటేవెంటనే మాత్ర ఇవ్వాలని, బిడ్డ పుట్టిన వెంటనే సిరప్ ఇవ్వాల్సి ఉందన్నారు. వచ్చే నెల 28వ తేదీన జరగునున్న పల్స్ పోలియో గురించి ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు.



మాట్లాడుతున్న వెంకటరాజు

వాసవి క్లబ్ అధ్యక్షుడిగా అశోక్‌కుమార్



బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని దిబ్బిడి- బుచ్చెయ్యపేట వాసవి క్లబ్ అధ్యక్షుడిగా కంచెర్ల అశోక్ కుమార్ ఎన్నికయ్యారు. శనివారం దిబ్బిడి శివాలయంలో క్లబ్ సమావేశం జరిగింది. 2018 సంవత్సరానికి దిబ్బిడి - బుచ్చెయ్యపేట వాసవి క్లబ్‌కు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. క్లబ్ అధ్యక్షుడిగా కంచెర్ల అశోక్‌కుమార్, కార్యదర్శిగా సుతాపల్లి లక్ష్మీనారాయణమూర్తి, కోశాధికారిగా గెల్లి గోవిందరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షుడు ఎం.శ్రీనివాస గుప్తా, జి.జగన్నాథరావు, తక్షణ అధ్యక్షుడు ఎం.వి.ఎస్.ప్రకాశరావు పాల్గొన్నారు.

జిల్లా యువ మోర్చా క్రీడా విభాగం కన్వీనర్‌గా శ్రావణకుమార్



నియామకపత్రం అందుకుంటున్న శ్రావణకుమార్

చోడవరం గ్రామీణం : భారతీయ జనతా పార్టీ యువ మోర్చా క్రీడా విభాగం జిల్లా కన్వీనర్‌గా చోడవరానికి చెందిన ఆకుల శ్రావణకుమార్ నియామితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ యువమోర్చ జిల్లా అధ్యక్షుడు ఎన్.గంగరాజు నుంచి నియామకపత్రం అందుకున్నారు. ఈ పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని శ్రావణ్‌కుమార్ అన్నారు. సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించడంతో పాటు పార్టీ అభివృద్ధికి తోడ్పడతానని చెప్పారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

రావికమతం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలపై రూపొందించిన ఫ్లెక్సీని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం ఐసీడీఎస్ అధికారులు, ప్రజాప్రతినిధులు సంయుక్తంగా ఆవిష్కరించారు. బాల్య వివాహాల్ని ఆపండి, బాల్యానికి భరోసా ఇవ్వండి అంటూ వరల్డ్ విజన్ ఈ ఫ్లెక్సీని ముద్రించింది. కలెక్టర్ ఆదేశాల మేరకు మండల పరిషత్, రెవెన్యూ కార్యాలయాలతోపాటు ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద ప్రదర్శిస్తామని, అలాగే జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి కార్యక్రమం సందర్భంగా జరిగే గ్రామసభల్లో బాల్య వివాహాలపై ప్రజల్లో అవగాహన కల్పించనున్నట్టు ఐసీడీఎస్ సీడీపీవో వి.మంగతాయారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మహేష్, మరుపాక ఎంపీటీసీ సభ్యుడు రాంబాబు, మేడివాడ సర్పంచి రామారావు, మాజీ సర్పంచి అర్జున, ఉప సర్పంచిలు శంకరరావు, గల్లా రాజు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రామలక్ష్మి, హైమవతి పాల్గొన్నారు.



ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ట్యాంకర్‌తో తాగునీటి సరఫరా



బానయ్య కోనేరు నివాసితులకు పంచాయతీ ట్యాంక్ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీరు

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ వాసులను తాగునీటి సమస్య వెంటాడుతూనే ఉంది. గౌరీపట్నం వద్ద పెద్దేరు నదిలోని తాగునీటి ట్యాంకు మరమ్మతులకు గురికావడంతో పది రోజులకు పైగా బానయ్యకొనేరు, దుడ్డువీధి తదితర ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు తాగునీరు సరఫరా కావడం లేదు. నివాసితులు నిత్యం నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. దీంతో పంచాయతీ పాలకులు రోజు తప్పించి రోజు ప్రజలకు ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా చేస్తున్నారు. శనివారం బానయ్యకోనేరులో నివాసితులకు తాగునీరు సరఫరా చేశారు. త్వరీతగతిన ట్యాంక్‌కు మరమ్మతులు పూర్తిచేసి తాగునీరు సరఫరా చేయాలని మహిళలు కోరుతున్నారు.

కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద శనివారం కల్లుగీత కార్మికులు ధర్నా నిర్వహించారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో కల్లుగీత శ్రామిక సహకార సంక్షేమ సంఘం నుంచి బుచ్చెయ్యపేటకు కేటాయించిన రుణాలు ఇవ్వాలని వీరంతా డిమాండ్ చేశారు. పంగిడి, సీతయ్యపేట, ఎర్రవాయి, అగ్రహారం తదితర గ్రామాల్లోని కల్లుగీత కార్మికులు 150 మందికి ప్రభుత్వం ద్వారా రాయితీ రుణాలు ఇవ్వాలని, 50 ఏళ్ల దాటిన కల్లుగీత కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. సంఘాలుగా ఏర్పడి ఏడాది కావొస్తున్నా నేటికీ రుణాల ఊసేలేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందరావు, మేడిశెట్టి పడమటయ్య తదితరులు పాల్గొన్నారు.

రావికమతం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేస్తూ శనివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద కల్లుగీత కార్మికులు ఆందోళన చేపట్టారు. సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మేడివాడ, కొత్తకోట, రావికమతంలోని మూడు కల్లుగీత కార్మిక సంఘాలకు చెందిన కల్లుగీత కార్మికులు పాల్గొన్నారు. వ్యక్తిగత రుణాలు కోసం సంఘాలుగా ఏర్పడాలని అధికారులు చెప్పడంతో మేడివాడ, రావికమతం, కొత్తకోటల్లోని 150 మంది కల్లుగీత కార్మికులు మూడు సంఘాలుగా ఏర్పడినా ఇంత వరకు రుణాల ఊసేలేదని ఆ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈమేరకు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీడీవో జయప్రకాశరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు జి.రాములు, జి.చిన్నాలు తదితరులు పాల్గొన్నారు.



బుచ్చెయ్యపేటలో ఆందోళన చేస్తున్న కల్లుగీత కార్మికులు

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 35325, 8008550721, 80085 35323
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

చోడవరం

కొత్తపెంటలో మేలుకొలుపు

కొత్తపెంట (దేవరాపల్లి), న్యూస్‌టుడే: ధనుర్మాస పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కొత్తపెంటలో భక్తులంతా ప్రతి రోజు తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల వరకు మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. గ్రామంలోని వీధుల్లో స్వామివారి చిత్రపటాన్ని ఊరేగిస్తూ తిరుగుతున భక్తబృందాన్ని వాకిట్లో ముగ్గులు వేసి ప్రజలు ఆహ్వానిస్తున్నారు



సమస్యల పరిష్కార వేదిక జన్మభూమి - మా ఊరు


సమావేశంలో మాట్లాడుతున్న రావికమతం ఎంపీడీవో జయప్రకాశరావు

రావికమతం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని సమస్యల పరిష్కార వేదికగా ఉపయోగించుకుని విజయవంతానికి కృషి చేయాలని ఎంపీడీఓ జయప్రకాష్‌రావు కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమం నిర్వహణపై అధికారులు, ప్రజాప్రతినిధులు, వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఈ జన్మభూమిలో అర్హులందరికీ పింఛన్లు, రేషన్‌కార్డులు వంటివి పంపిణీ చేస్తామన్నారు. గడచిన నాలుగు విడతలుగా జన్మభూమి కార్యక్రమాల ఖర్చులన్నీ తామే భరిస్తున్నామని, ప్రభుత్వం మండలానికి రూ.1.75 లక్షలు ఇస్తోందని, ఆ డబ్బులన్నీ ఏం చేస్తున్నారని మేడివాడ సర్పంచి అరిశంకల రామారావు, మరుపాక ఎంపీటీసీ సభ్యుడు జెర్రిపోతుల రాంబాబు అధికారులను ప్రశ్నించారు. సాంకేతిక సమస్యలు కారణంగా గడచిన నాలుగేళ్లుగా వచ్చిన డబ్బుంతా ట్రెజరీలోనే ఉందని, ఆ సమస్య పరిష్కారమైన వెంటనే ఎవరెంత ఖర్చుచేశారో ఇచ్చేస్తామని ఎంపీడీవో వివరణ ఇచ్చారు. తమ పంచాయతీ నుంచి 120 పింఛన్లగా ఆన్‌లైన్ చేయించగా కేవలం 20 పింఛన్లే మంజూరయ్యాయని, ప్రజలు అడిగితే ఏం సమాధానం చెప్పాలని మేడివాడ సర్పంచి రామారావు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు సిద్ధయ్య, ఈవోపీఆర్డీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆదాయమే లక్ష్యం

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: వచ్చే నెల రెండు నుంచి 11వ తేదీ వరకూ జరుగునున్న ఐదో విడత జన్మభూమిని ప్రజాప్రతినిధులు, అధికారులు విజయవంతం చేయాలని ఎంపీపీ గూనూరు కొండతల్లి పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులతో పాటు మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి నెలకు రూ.10వేలు ఆదాయం వచ్చే విధంగా సీఎం చంద్రబాబునాయుడు కృషిచేస్తున్నారని తెలిపారు. రెండో తేదీన అడ్డూరు, గంధవరం, భోగాపురం, వెంకన్నపాలెం గ్రామాల్లో ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం ప్రజాప్రతినిధుల నుంచి సూచనలు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జి.వి. చిట్టిరాజ్, తహసీల్దార్ రవి, ఉప తహసీల్దార్ రాజా, పంచాయతీ విస్తరణాధికారి ఆంజనేయులు, వైస్ ఎంపీపీ భూతనాథ్ నానికుమార్, మాజీ ఎంపీపీ గూనూరు పెదబాబు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గూనూరు కొండతల్లి

సమష్టిగా విజయవంతం చేయాలి

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: జనవరి రెండు నుంచి నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో సన్నాహక సమావేశం జరిగింది. ఎంపీపీ చోడే కొండమ్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దాడి సూర్య నాగేశ్వరరావు మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బత్తుల తాతయ్యబాబు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు అప్పారావు, ఎంపీడీవో కొండలరావు, తహసీల్దారు కె.వి.వి. శివ, తమరాణ దాసు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాగేశ్వరరావు

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు


ప్రమాదానికి గురైన జీపు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు పోలీసు స్టేషను పరిధిలో శనివారం చోటుచేసుకున్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పాడేరు నుంచి 19 మంది ప్రయాణికులతో చోడవరం బయలుదేరిన జీపు నక్కలపుట్టు శ్మశానం సమీపంలో అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. జీపు డ్రైవరు మద్యం మత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు చెప్పారు. ఈ ఘటనలో జీపు డ్రైవరుతోపాటు డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయతీ పాడి గ్రామానికి చెందిన బలోర్ద పూజశ్రీ గాయపడింది. ఆమెను మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తీసుకువెళ్లాలని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు. చోడవరం గ్రామానికి చెందిన జీపు డ్రైవరు సీతయ్య అలియాస్ రాంబాబు పాడేరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం సాకేత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం.కోడూరు జిల్లా పరిషత్ పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు ఎన్. నాగు సహకారంతో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు ఏర్పాటు చేశారు. ఆరు, ఏడు, ఎనిమిది తరగతులు విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై, 9, 10 తరగతుల విద్యార్థులకు నీరు-చెట్టు పర్యావరణంపై డ్రాయింగ్ పోటీలు, ఏర్పాటు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు జనవరి 11వ తేదీ సాకేత్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవ సందర్భంగా చోడవరం ప్రేమ సమాజంలో బహుమతులు అందిస్తామని ఉపాధ్యాయులు పిల్లా సూర్యప్రకాశరావు, ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకేత్ ఫౌండేషన్ కార్యదర్శి ఎం.గౌతమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఫిల్టర్ కొన్నారు... కనిపించకుండా పెట్టారు...

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో కొత్తగా కొనుగోలుచేసిన తాగునీటి ఫిల్టర్ రోగులకు అందుబాటులో లేకుండా పోయింది. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నిధుల నుంచి దీన్ని కొనుగోలు చేశారు. అయితే ఇంతవరకూబాగానే ఉన్నా రోగులకు ఈ ఫిల్టర్ అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడింది. మెడాల్ పరీక్షలు చేసే చిన్నపాటి గదిలో కనిపించి..కనిపించనట్లుగా ఫిల్టర్‌ను పెట్టారు. దీంతో ఆసుపత్రికి వచ్చే రోగులు తికమకపడాల్సిన వస్తోంది.


మెడాల్ పరీక్షల కేంద్రంలో ఏర్పాటుచేసిన వాటర్ ఫిల్టర్

చంద్రన్న బీమా సాయం అందజేత


దొండపూడి (రావికమతం): మండలంలోని దొండపూడిలో మృతిచెందిన చెట్టిమోజి అబద్ధం కుటుంబానికి శనివారం చంద్రన్న బీమా పథకం కింద రూ. అయిదు వేల తక్షణ ఆర్థిక సాయాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన చెట్టిమోజి అబద్ధం శుక్రవారం మృతి చెందింది. దీంతో ఆమె కుటుంబానికి చంద్రన్న బీమా పథకం కింద రూ.30 వేలు ఆర్థిక సాయం మంజూరైంది. శనివారం మృతురాలి కుమార్తె దండేటి కృష్ణవేణికి తక్షణ ఆర్థిక సాయంగా రూ.అయిదు వేల నగదును సర్పంచి గట్రెడ్డి తాతబాబు, ఉప సర్పంచి వెదురుపర్తి వెంకటాచారి, ఎంపీటీసీ సభ్యురాలు నేతల దుర్గాలమ్మఅందజేశారు. బీమా మిత్ర పుష్ప పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ మోటూరి సంజీవరావు గారు
ఫైర్ ఆఫీసర్, ఫైర్ స్టేషన్, చోడవరం

విధి నిర్వహణలో ఫైర్ ఆఫీసర్‌గా అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు మీ భావిజీవితం ఆనందమయం కావాలని కోరుకుంటూ...



K. విజయప్రసాద్
పుష్కల గ్యాస్ ఏజెన్సీస్
కొత్తవూరు జంక్షన్, చోడవరం

వరహాపురం - కొత్తపల్లి రహదారి విస్తరణ

చోడవరం, న్యూస్‌టుడే: చీడికాడ మండలం వరహాపురం నుంచి జి.కొత్తపల్లి వరకు రహదారుల భవనాల శాఖ రహదారిని విస్తరించేందుకు రూ.3.3 కోట్లు విడులయ్యాయని ఆ శాఖ చోడవరం కార్యాలయ సహాయక ఇంజినీరింగు అధికారి శ్రీనివాస్ తెలిపారు. 10 అడుగుల వెడల్పు ఉన్న ఈ రహదారిని 20 అడుగులకు విస్తరించనున్నారు. రహదారి పనుల నిమిత్తం త్వరలోనే టెండర్లు పిలుస్తారని చెప్పారు. ఇప్పటికే చోడవరం నుంచి వరహాపురం రహదారిని రూ. అయిదు కోట్లతో విస్తరిస్తున్నారు. ఈ పనులతో చోడవరం నుంచి చీడికాడ వెళ్లే రహదారిని జి.కొత్తపల్లి వరకు ఎనిమిది కిలోమీటర్లు విస్తరిస్తున్నట్లు అవుతుందన్నారు. శారదానదిపై కలిగొట్ల, గవరవరం వద్ద వంతెన నిర్మాణాల పనులకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. కలిగొట్ల వంతెన పనులు ప్రారంభమయ్యాయి. గవరవరానికి సంబంధించి ప్రాథమిక పనులకు గుత్తేదారుడు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. కొత్త సంవత్సరంలో ఈ పనులన్నీ తుది దశకు చేరుకుంటాయని సహాయక ఇంజినీరు అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు.


విస్తరించనున్న రహదారి ఇదే..



శ్రీమతి & శ్రీ గుమ్మడి మేరీరత్నం గారు
(W/o యాపాడ వెంకటరమణ)
గ్రేడ్ - 2 - H.M
Z.P. హైస్కూల్ - మామిడిపాలెం, అనకాపల్లి మండలం

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు

ఉపాధ్యాయ వృత్తిలో అంకిత భావంతో సేవలందించి ఎందరో విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్ది, నేడు ఉద్యోగ విరమణ చేయుచున్న మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ భావిజీవితం ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ...

కుమార్తె - అల్లుడు
Y. ప్రశాంతి - B. ప్రశాంత్
MBA; M. Pharmacy - Software (DUBAI)
కుమారుడు - కోడలు
Y. తేజవర్ధన్ - భార్గవి
M.Tech; MBBS; మెడికల్ ఆఫీసర్ VSP
మనుమడు: Y. అయాన్ష్

మరియు ఇతర కుటుంబ సభ్యులు

(Dwaraka) https://t.me/telugudailynews

ఎలమంచిలి

భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు

చూచుకొండ(మునగపాక): భూసార పరీక్షలకు అనుగుణంగానే పంటల సాగు, ఎరువుల మోతాదు వినియోగించాలని అనకాపల్లి ఏరువాక శాస్త్రవేత్తలు కె.మోసా, ఆర్.బి.ప్రదీప్‌కుమార్ సూచించారు. చూచుకొండలో శనివారం పొలం పిలుస్తోంది నిర్వహించారు. చెరకుతోటలు నరికి, వరిపైర్లు కోసి మళ్లీ పంటలు వేసేందుకు దుక్కులు దున్నుతున్నారన్నారు. ఇదే సమయంలోనే నమూనాలు సేకరించాలని పేర్కొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైంది

మునగపాక: అన్ని వృత్తులకంటే ఉపాధ్యాయ వృత్తే ఎంతో ఉన్నతమైనదని మునగపాక సర్పంచి టెక్కలి రమణబాబు, పాలసంఘం అధ్యక్షుడు కాండ్రేగుల జగ్గారావు అన్నారు. మునగపాక జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎనిమిదేళ్లుగా సాంఘికశాస్త్రం ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ ఈనెల 31తో పదవీ విరమణ చెందుతున్న సరస్వతుల వీరభద్రశర్మను ఎ.పి.టి.ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం సత్కరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ఎలమంచిలి : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు కోరారు. శనివారం రాత్రి విశాఖలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని నాలుగు మండలాల అధికారులు, మున్సిపల్ అధికారులతో జన్మభూమి కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 2 నుంచి 11 నియోజకవర్గంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. జన్మభూమి మాఊరు విధివిధానాలు వివరించారు. అధికారులు సమయపాలన పాటించాలన్నారు. ప్రజలకోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రతి అధికారి విజయవంతం చేయాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, నాలుగు మండలాల, ఎంపీపీలు, తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు, ఇంజినీర్లు, పాల్గొన్నారు.

15వ వార్డు కౌన్సిలర్ తొలగింపు

సమావేశాలకు హాజరుకాకనే..

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి మున్సిపాలిటీలో 15వ వార్డు వైకాపా కౌన్సిలర్ వరుసగా సమావేశాలకు రాకపోవడంతో ఆయన్ని కౌన్సిల్ నుంచి తొలగించాలని నిర్ణయించామని స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. శనివారం ఆమె అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం, బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ వరుసగా మూడు సమావేశాలకు వైకాపా కౌన్సిలర్ ఖస్పా రవికుమార్ హాజరు కాకపోవడం వల్ల నిబంధనల ప్రకారం ఆయన్ని తొలగించాల్సి ఉందన్నారు. అందువల్ల పాలకవర్గం సమావేశంలో ఈమేరకు అతన్ని తొలగించడానికి తీర్మానం చేస్తున్నామన్నారు. అలాగే మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి కౌన్సిలర్లతో ఒక కమిటీని వేస్తున్నామన్నారు. రెల్లికాలనీ వరకు రూ.10 లక్షలతో రోడ్లు వేస్తున్నామన్నారు. అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు, కాలువలు, శ్మశానవాటికల అభివృద్ధి పనులకు తీర్మానం చేశారు. వార్డులో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్లు వార్డుల్లో పర్యటించాలని కోరారు. అనంతరం బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పన్నుల ద్వారా రూ.2.60 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేశారు. పన్నుల విధానం పారదర్శకతను కౌన్సిలర్ పిట్టా శ్రీను అభినందించారు. ఛైర్‌పర్సన్, కౌన్సిలర్ల గౌరవ వేతనాలు బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. మున్సిపల్ కమిషనర్ వేగి సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ కొఠారు సాంబ, కౌన్సిలర్లు ఆడారి ఆనంద్‌కుమార్, ఎల్లపు గోపి, బొద్దపు నాగేశ్వరరావు, కూచి దత్తాత్రేయ పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు; మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్

ఎలమంచిలి, న్యూస్‌టుడే: అంకితభావంతో పనిచేసిన ప్రతి అధికారికి ప్రజల్లో గుర్తింపు ఉంటుందని స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. ఎలమంచిలి మున్సిపాలిటీలో మేనేజర్‌గా పనిచేసి పదవీ విరమణ పొందిన ఒమ్మి సన్యాసిరావు దంపతులను శనివారం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. కమిషనర్ సత్యనారాయణ, టీపీఓ గౌరు, డీఈఈ సురుష్‌కుమార్, ఆత్మ ఛైర్మన్ విజయబాబు, తెదేపా పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి పిట్టాశ్రీను, కౌన్సిలర్లు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎర్రవరం (ఎలమంచిలి), న్యూస్‌టుడే: ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రోడ్లన్నీ సిమెంట్ రోడ్లుగా మారుస్తామని స్థానిక మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వవార్డు ఎర్రవరంలో రూ.6 లక్షల వ్యయంతో నిర్మించతలపెట్టిన సిమెంట్ రోడ్డు పనులకు శనివారం ఆమె శంకుస్థాపన చేశారు. తెదేపా పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి పిట్టా శ్రీను మాట్లాడుతూ ఎర్రవరం అభివృద్ధికి ఛైర్‌పర్సన్ అత్యధికంగా నిధులు ఇస్తున్నారన్నారు. పాలసంఘం అధ్యక్షులు సేనాపతి లచ్చిరాజు మున్సిపల్ డీఈఈ సురేష్‌కుమార్, టీపీఓ.గౌరు, ఏఈ. కోటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: జనవరి రెండో తేదీ నుంచి 11వతేదీ వరకు జరిగే అయిదో విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్థానిక ఎంపీపీ కన్నం అనిత కోరారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఆమె అధ్యక్షతన శనివారం సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పలుశాఖల అధికారులతో జన్మభూమి-మాఊరు నిర్వహణపై సమావేశం జరిగింది. ఇందులో ఎంపీపీ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందించేందుకు ప్రయత్నించాలన్నారు. కొత్తవారికి రేషన్‌కార్డులు అందించడంతోపాటుగా సామాజిక, వ్యక్తిగత సమస్యలపై అర్జీలు స్వీకరించి వాటిని పరిష్కరించే చర్యలు తీసుకుంటామని చెప్పారు. తహసీల్దారు ఎస్.ఎ.మహేశ్వరరావు, ఎంపీడీఓ పి.నిర్మల, ఈఓఆర్డీ పి.పద్మజ, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ అనిత



మహిళలను ఉద్దేశించి మాట్లాడుతున్న అమలకృష్ణ

ప్రణాళికతో విపత్తుల నుంచి రక్షణ

తిమ్మరాజుపేట (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: ముందస్తు ప్రణాళిక, అవగాహన ద్వారా విపత్తుల నుంచి ప్రాణ, ఆస్తినష్టాలు లేకుండా బయటపడవచ్చని యునిసెఫ్ ప్రతినిధి అమలకృష్ణ తెలిపారు. తిమ్మరాజుపేటలో పీఏసీఎస్‌లో శనివారం సృజన, ఎన్‌వైఎస్‌ల సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విపత్తులను ఎదుర్కోవడంపై ఒకరోజు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపత్తులు ఎదుర్కోవడంలో మహిళల పాత్ర చాలా కీలకమన్నారు. స్థానిక జనమిత్ర సొసైటీని కూడా యునిసెఫ్ ప్రతినిధులు సందర్శించి పనితీరు తెలుసుకున్నారు. 55 గ్రామాల నుంచి రూ.కోట్లలో టర్నోవర్ నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎన్‌వైఎస్ కార్యదర్శి కర్రి రమేష్‌బాబు, సృజన సంస్థల కార్యదర్శి హరినాథ్‌మెహర్, డీడీఎంఏ ప్రతినిధి పావని, డీఆర్‌డీఏ ఏపీడీ రామ్మోహన్, రిసోర్స్‌పర్సన్ మళ్ల నాగేశ్వరరావు, ఎన్‌వైఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

సురభి నాటకోత్సవాల గోడపత్రం ఆవిష్కరణ

మునగపాక : మునగపాకలో జనవరి 2 నుంచి 4వ తేదీ వరకు నిర్వహించే 'సురభి' నాటకోత్సవాలు విజయవంతం చేయాలని నిర్వాహకులు పెంటకోట రమణబాబు, ఆడారి గణపతి, అచ్చింనాయుడు, నేమాలి పూర్ణ శంకరరావు, కాండ్రేగుల చందు కోరారు. మునగపాకలో శనివారం సురభి నాటకోత్సవాల గోడపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకల సందర్భంగా నాటకోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీ వేంకటేశ్వర నాట్యమండలి వారిచే శ్రీకృష్ణలీలలు, జైపాతాల భైరవి, మాయాబజార్ నాటకాలు ప్రదర్శిస్తున్నట్టు తెలిపారు.



గోడపత్రం ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

చెరువు భూమిలో ఆక్రమణల తొలగింపు

దొప్పెర్ల (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: మండలంలో దొప్పెర్లలోని చెరువు భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న పునాదులను శనివారం రెవెన్యూ అధికారులు ధ్వంసం చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, అదనపు ఎస్సై మల్లేశ్వరరావు దగ్గరుండి పొక్లెయిన్ సహాయంతో స్తంభాలను, పునాదిని తొలగించారు. ఈసందర్భంగా ఆర్ఐ జయలక్ష్మి మాట్లాడుతూ దొప్పెర్ల పరిధిలో సర్వేనెంబర్ 45/1లో 20.48 ఎకరాల చెరువు భూమి ఉందని. . వీటిలో 9 ఎకరాలు భూమి చెరువు ఉండగా మిగిలిన భూమిలో సరుగుడు తోటలు సాగుచేస్తున్నారని తెలిపారు. ఈచెరువు భూమిలో గ్రామానికి చెందిన ఆరుగురు రైతులు సరుగుడు సాగుచేయగా ఆవుగంటి చిన్నారావు, జోగినాయుడు, తాతారావు ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నారన్నారు. ఈ ఇళ్లపై నెలకొన్న వివాదంలో భాగంగా ఆక్రమిత స్థలాన్ని ఖాళీ చేశామని పేర్కొన్నారు.



అక్రమ నిర్మాణాన్ని పొక్లెయిన్‌తో ధ్వంసం చేయిస్తున్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి

భాజపా ఓబీసీ విభాగం అధ్యక్షునిగా శ్రీనివాసరావు

అచ్యుతాపురం : భాజపా ఓబీసీ విభాగం అధ్యక్షులుగా మండల కేంద్రానికి చెందిన కొల్లి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలకేంద్రంలో శనివారం భాజపా ఏబీసీ విభాగం సమావేశం మండల అధ్యక్షులు రాజాన రాజు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికల్లో ప్రధాన కార్యదర్శిగా అప్పల బత్తుల సన్నాసి, ఉపాధ్యక్షులుగా బండారు రాము, రాజులను, కార్యదర్శిగా బత్తిన శ్రీను, దోని అచ్చియ్యలు ఎంపిక చేశారు. అనంతరం వీరు తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో భాజపా నాయకులు అప్పలకొండ కుమార్ ఓమ్మిరాజు, రాజాన సన్యాసినాయుడు, రాజాన రాజు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భాజపా నాయకులు

ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలి

మోసయ్యపేట (అచ్యుతాపురం) : ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే కేన్సర్ నుంచి రక్షణ పొందవచ్చని మహాత్మాగాంధీ కేన్సర్ ఆసుపత్రి వైద్యులు సుభద్ర తెలిపారు. స్థానిక శ్రీభవాని విద్యానికేతన్ వద్ద శనివారం ఉచిత కేన్సర్ నిర్ధారణ పరీక్షలు, అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వైద్యులు సుభద్ర మాట్లాడుతూ మహిళల్లో కేన్సర్ లక్షణాలు ఎక్కువగా కనిపిస్తున్నాయన్నారు. గర్భస్తముఖ ద్వార కేన్సర్, రొమ్ము కేన్సర్ ఎక్కువగా వస్తున్నట్లు పేర్కొన్నారు. వీటి లక్షణాలను ప్రాథమిక స్థాయిలో గుర్తిస్తే ఎటువంటి సమస్య లేకుండా జయించవచ్చని వైద్యులు మహేంద్రగిరి అన్నారు. అనంతరం 243 మంది మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ కూండ్రపు సంతోష్, ప్రిన్సిపల్ కె.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సన్యాసినాయుడు, గోవింద, రామకుమార్, రామలక్ష్మి పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న కేన్సర్ ఆసుపత్రి వైద్యులు

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 80085 50725, 80085 35323
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888 ప్రతిరోజు ఉదయం 8 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

ఎలమంచిలి

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అచ్యుతాపురం: యూటీఎఫ్ క్యాలెండర్‌ను మండల విద్యాశాఖ అధికారి దేవ రాయల్ ఆవిష్కరించారు. శనివారం ఎంఆర్సీ భవనంలో సంఘం నాయకుల సమక్షంలో 2018 సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్, డైరీలను ఆయన ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులకు మంచి జరగాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు సత్యనారాయణ పాల్గొన్నారు.

పనులు చేసినా బిల్లులు ఇవ్వలేదు

మునగపాక, న్యూస్‌టుడే: 'పొట్టకూటి కోసం ఉపాధి హామీ పథకంలో కష్టించి పనులు చేశాం. ఆరుమాసాలు గడుస్తున్నా నేటికీ అనేకమందికి పేమెంట్లు చేయలేదు. అలాంటప్పుడు ఇక ప్రజావేదికలెందు'కని మునగపాక మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, ఉపాధి కూలీలు అధికారుల్ని నిలదీశారు. మునగపాక మండలంలో చేపట్టిన పనులు, పింఛన్లు, ఉపకార వేతనాల పంపిణీపై శనివారం మునగపాక ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో ప్రజావేదిక నిర్వహించారు. ఇందులో పాల్గొన్న డ్వామా ఎ.పి.డి.ఓ ఎం. ఆనందరరావు, డ్వామా అధికారులు మణికుమార్, గౌరీశంకర్‌ల దృష్టికి పలు సమస్యలను తీసుకొచ్చారు. సాగునీటి కాలువల్లో పూడికతీత పనులు చేపట్టామని, బిల్లులు చేయలేదని వేగి ధనలక్ష్మి అధికారులకు విన్నవించారు. ఇదే సమస్య మునగపాక, గణపర్తి, తోటాడ, మెలిపాక తదితరగ్రామాల్లో ఉందని సి.పి.ఎం నాయకులు ఆళ్ల మహేశ్వరరావు, రాజాన బుజ్జిబాబులు తెలిపారు. మెలిపాకలో వర్మీకంపోస్టు యూనిట్ల నిర్మాణంలో పలు అక్రమాలు చోటుచేసుకొన్నాయని గుంట్ల అప్పారావు తెలిపారు. సిమెంట్ రహదారులు నిర్మించినా నేటికీ బిల్లులు కాలేదని మాజీ సర్పంచి కర్రి నాగేశ్వరరావు అధికారులకు విన్నవించారు. విజిలెన్స్ అధికారిణి చంద్రకళ, మాజీ ఎంపీపీ ఆడారి మంజు, ఎంపీడీఓ డి. శాంతలక్ష్మి, తహసీల్దార్ జి.రాంబాబు, పలుగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనుల వివరాలు తెలియజేస్తున్న ఎ.పి.ఓ గౌరి



స్వచ్ఛభారత్ నిర్వహిస్తున్న కార్మికులు

బ్రాండిక్స్‌లో స్వచ్ఛభారత్

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: స్థానిక సెజ్‌లోని బ్రాండిక్స్ కర్మాగారంలో శనివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. బ్రాండిక్స్ నుంచి ర్యాలీగా వెళ్లిన ఉద్యోగులు సెజ్‌రోడ్డులో ఏపీఐఐసీ వన్‌స్టాప్ కార్యాలయం వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని సేకరించారు. 50 మంది వరకు ఉద్యోగులు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని చెత్తను ప్లాస్టిక్ కవర్లలో సేకరించారు. ప్రతి శనివారం స్వచ్ఛ బ్రాండిక్స్‌ను నిర్వహిస్తామని బ్రాండిక్స్ భాగస్వామి దొరైస్వామి గత శనివారమే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.



అనవసర పంతాలతో సమయం వృథా

పూడిమడక (అచ్యుతాపురం), న్యూస్‌టుడే: ప్రజలు అనవసర పంతాలకు పోయి సమయాన్ని, ధనాన్ని వృథా చేసుకోవద్దని ఎలమంచిలి కోర్టు సీనియర్ సివిల్‌జడ్జి విశ్వనాథం సూచించారు. పూడిమడక గ్రామంలో శనివారం రాత్రి న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీమార్గానికి మించిన మార్గం మరొకటి ఉండదన్నారు. సివిల్ తగాదాలు కోర్టుబయట పరిష్కరించుకుంటే మంచి జరుగుతుందన్నారు. అవగాహన లేకుండా కోర్టును ఆశ్రయించడం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి కిషోర్‌బాబు, లీగల్‌సెల్ న్యాయవాదులు అచారి, ప్రసాద్, ఎస్సై మల్లేశ్వరరావు, మేరుగు బాపునాయుడు, ఉమ్మిడి అప్పారావు, గంగిరి రాజు, దోని కాసుబాబు, గనగళ్ల బాపయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతుతున్న సీనియర్ సివిల్‌జడ్జి విశ్వనాథం

సర్కిల్‌లో తగ్గిన ప్రమాదాలు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి సర్కిల్‌లో రోడ్డు ప్రమాదాలు తగ్గాయని స్థానిక సీఐ కెకెవీ.విజయ్‌నాథ్ అన్నారు. శనివారం రాత్రి సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. హెల్మెట్‌లపై విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల చాలామంది వీటి వాడుతున్నారన్నారు. ఈకారణంగా ఈఏడాది ప్రమాదాలు కాస్త పెరిగినా మరణాలు బాగా తగ్గాయన్నారు. జాతీయరహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వీటని తగ్గించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. జాతీయరహదారిపై రెండు గస్తీవాహనాలు ఇవ్వడం వల్ల 108 కంటే మా వాహనాలే ఎక్కువ సేవలు అందిస్తున్నాయన్నారు. కొత్త సంవత్సర వేడుకలు పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం 6 నుంచి సోమవారం ఉదయం 6 వరకు సర్కిల్ పరిధిలోని అచ్యుతాపురం, ఎలమంచిలి, రాంబిల్లి మండలాల్లో ప్రధాన రహదారులపై చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. యువకులు మద్యం తాగి కేసుల పాలవ్వద్దన్నారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ విజయ్‌నాథ్

సమయానికి దుకాణాలు మూసివేయాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: నియమిత సమయానికి మద్యం దుకాణాలు మూసివేయాలని సీఐ. కెకెవీ.విజయనాథ్ కోరారు. శనివారం రాత్రి ఆయన సర్కిల్ పరిధిలోని మద్యం దుకాణాలు, బార్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. రాత్రి 1 గంట వరకు మద్యం అమ్ముకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చిదని నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకోమన్నారు. మద్యం దుకాణాల వద్ద నిఘా పెడతామన్నారు.

గొలుసు దుకాణాలపై దాడులు

మునగపాక, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటాపురం, గంటవానిపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న మద్యం గొలుసు దుకాణాలపై శనివారం దాడులు జరిపినట్టు మునగపాక ఎస్సై అల్లు స్వామినాయుడు తెలిపారు. రెండు గొలుసు దుకాణాల్లో 31 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని ఇద్దరిని అరెస్టు చేసినట్టు ఎస్సై పేర్కొన్నారు. మద్యం దుకాణాలు రాత్రి తొమ్మిదిన్నరతో మూసివేయాలని, లేకుంటే యజమానులపై చర్యలు తప్పవని అన్నారు.

మునగపాక, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రశాంత వాతావరణ కల్పించాలని మద్యానికి దూరంగా ఉండాలని మునగపాక ఎస్సై అల్లుస్వామినాయుడు కోరారు. మండలంలోని నాగులాపల్లి, ఒంపోలు గ్రామాల్లో ట్రాఫిక్ నిబంధనలుపైనా, మద్యం సేవించొద్దంటూ శనివారం అవగాహన కల్పించారు.



మేలుకొలుపులో మహిళలు

దీపాలతో మేలుకొలుపులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి పట్టణంలో సుప్రభాత బృందం శనివారం తెల్లవారుజామున మేలుకొలుపులు కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలంతా చేతిలో దీపాలతో పట్టుకుని వీధుల్లో మేలుకొలుపులు చేస్తూ ర్యాలీగా తరలివెళ్లారు. తులసీనగర్ రామాలయం నుంచి ధర్మవరం భావనారుషి గుడి వరకు వీరు పురవీధుల్లో తిరిగారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు వీరు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోవింద నామస్మరణ చేశారు. ప్రతిఒక్కరిలో భక్తిభావాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నిర్వాహకులు చెప్పారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి, కౌన్సిలర్ మళ్ల శైలజ, తులసీ నగర్ సుప్రభాత బృందం మహిళలు పాల్గొన్నారు.

ప్రతి పాడిరైతు లక్షాధికారి కావాలి

వెంకటాపురం, తోటాడ(మునగపాక), న్యూస్‌టుడే: ప్రతి పాడిరైతు లక్షాధికారిగా ఎదగాలన్నదే విశాఖడెయిరీ లక్ష్యమని కృషి ఐకాన్ కృషి ఆసుపత్రి సి.ఈ.ఓ ఆడారి ఆనందకుమార్ అన్నారు. వెంకటాపురం, తోటాడ పాలసొసైటీల్లో శనివారం పాడిరైతులకు సంక్రాంతి బోనస్‌ను ఆయన చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడిని అభివృద్ధి చేసేందుకు హరియాణా రాష్ట్రం నుంచి మేలుజాతి పశువులను విశాఖడెయిరీ తీసుకొచ్చి రైతులకు పంపిణీ చేస్తుందన్నారు. రైతులు సద్వినియోగం చేసుకుని మినీ డెయిరీలను ఏర్పాటుచేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. సర్పంచులు సుందరపు వెంకట కనక అప్పారావు, దాడి వీరమహాలక్ష్మినాయుడు, పాలసొసైటీ అధ్యక్షుడు సుందరపు తాతాజీ, మళ్ల నాయుడు, పాడిరైతులు పాల్గొన్నారు.



పాడిరైతులకు బోనస్ పంపిణీ చేస్తున్న ఐకాన్ కృషి ఆసుపత్రి సి.ఈ.ఓ ఆనంద్‌కుమార్

పదవీ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ ఒమ్మి సన్యాశిరావు గారు
మేనేజర్: యలమంచిలి మున్సిపాలిటీ

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలు పొంది నేడు పదవీ విరమణ చేయుచున్న మీకు మా శుభాకాంక్షలు

పిళ్లా రమాకుమారి, ఛైర్‌పర్సన్ & పాలకవర్గం సభ్యులు	వేగి సత్యనారాయణ, కమిషనర్
D. సురేష్ కుమార్, DEE	P. గౌరు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్
B.M.M. పట్నాయక్, RO	పల్లా శ్రీనివాసరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్
T. నాగేంద్రవర్మ, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్	మరియు సిబ్బంది

పురపాలక సంఘం - యలమంచిలి

ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ భీశెట్టి లక్ష్మణరావు గారు
LFL H.M. మండల ప్రాథమిక పాఠశాల (RS రోడ్), యలమంచిలి

విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి 34 సంవత్సరాలుగా ఎందరో విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దిన మీరు ధన్యులు. మీ భావి జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ..

భార్య: లక్ష్మి (ఈశ్వరి)

కుమార్తెలు: కర్రి వెంకట శ్రీలక్ష్మి, ఎం. ఫణిశ్రీ స్వర్ణలత
అల్లుళ్లు: కర్రి మహలక్ష్మినాయుడు, ఎం. జయదేవ్
మనుమలు: సోనిక, కౌశిక్ నారాయణ
మరియు కుటుంబ సభ్యులు

(Dwaraka) https://t.me/telugudailynews

పాడేరు

ప్రకృతి వ్యవసాయంపై గిరి రైతులకు శిక్షణ

చింతపల్లి: ప్రకృతి వ్యవసాయంపై శిక్షణకు చింతపల్లి సబ్ డివిజన్ నుంచి 39 మంది రైతుల బృందం శనివారం బస్సులో అమరావతి బయలుదేరి వెళ్లింది. పది రోజులపాటు ప్రకృతి వ్యవసాయంపై రైతులకు ప్రత్యేక శిక్షణ కొనసాగనుందని ఏడీఏ నవీన్ చెప్పారు. చింతపల్లి, గూడెంకొత్తవీధి, కొయ్యూరు మండలాల్లో ఎంపిక చేసిన రైతులను శిక్షణకు పంపుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపీపీ మచ్చమ్మ బస్సును జెండా ఊపి ప్రారంభించారు.

మౌలిక వసతుల కల్పనకు సహకారం

పాడేరు: గిరిజన గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం సహకారం అందిస్తోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్‌కుమార్ చెప్పారు. అమరావతి నుంచి శనివారం నిర్వహించిన వీసీలో ఐటీడీఏ కార్యాలయం నుంచి పీవో రవిసుభాష్ పాల్గొన్నారు. వేసవి ప్రారంభమయ్యేలోగా గిరిజన గ్రామాల్లో తాగునీటి సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని దినేష్‌కుమార్ ఆదేశించారు.

విశాఖ మన్యంలో మైనింగ్ మాఫియా చాపకింద నీరులా విస్తరిస్తోంది. వ్యవసాయ పనులకు పనికి రాని కొండల్లో నిక్షిప్తమై ఉన్న ఖనిజ సంపదను తవ్వి వెలికి తీసేందుకు అడ్డదారుల్లో అనుమతులు సంపాదించేందుకు యత్నిస్తున్న ఉల్లంఘనులు తాజాగా గిరిజనుల జీవనాధారమైన కాఫీ తోటల్లో ఉన్న లేటరైట్‌ను తవ్వేందుకు సన్నద్ధమవుతోంది. వీరికి రాజకీయ పార్టీలకు చెందిన కొందరు నాయకులు సహాయ సహకారాలు అందిస్తున్నారన్న విమర్శలున్నాయి.


గొందిపాకలు సమీపంలో సాగవుతున్న కాఫీ తోటలు

తవ్వకాలకు అనుమతి కోరుతూ దరఖాస్తు

ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టిన అధికారులు

అడ్డుకునేందుకు సన్నద్ధమైన గొందిపాకలు రైతులు

కాఫీ తోటల్లో లేటరైట్ చిచ్చు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

చింతపల్లి మండలం గొందిపాకలు పరిధిలో సాగవుతున్న కాఫీ తోటల్లో లేటరైట్ నిల్వలు ఉన్నాయి. ఈ ఖనిజాన్ని తవ్వుకుపోయేందుకు మైనింగ్ వ్యాపారులు పావులు కదుపుతున్నారు. దీంతో కాఫీ తోటలు, సాగే జీవనాధారంగా ఉన్న గిరిజన కుటుంబాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోంది. గతంలో చింతపల్లి, గూడెంకొత్తవీధి మండలాల్లోని రాజుపాకలు, చాపరాతిపాలెం గ్రామాల్లో లేటరైట్ తవ్వకాలకు బినామీ పేర్లతో అనుమతులు పొంది తవ్వకాలు జరిపారు. గిరిజనులు ఎంత వ్యతిరేకించినా రాజకీయ నాయకుల అండదండలతో తవ్వకాలను యథావిధిగా సాగించారు. గొందిపాకలు గ్రామంలో 18 హెక్టార్ల విస్తీర్ణంలో గిరిజనులు సాగు చేస్తున్న కాఫీ తోటల్లో లేటరైట్ తవ్వకాలు చేపట్టేందుకు ముగ్గురు బినామీలతో దరఖాస్తు చేయించారు. ఈ నెల 13న రెవెన్యూ అధికారులు గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టారు. మూడు దశాబ్దాలుగా కాఫీ తోటలనే నమ్ముకుని జీవనం సాగిస్తున్న తమకు లేటరైట్ తవ్వకాల పేరుతో కడుపు కొడతారా అని అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనింగ్ వ్యాపారులు ప్రయత్నాలు విరమించుకోకపోవడంతో బాక్సైట్ తరహాలో పోరాటం చేసేందుకు సన్నద్ధం కావాలని గ్రామస్థులు నిర్ణయించారు. ఇందులో భాగంగా ఈ నెల 20న వారంతా సమావేశమయ్యారు.

ప్రాణాలు పోయినా అడ్డుకుంటాం



ఏడు ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారు. జీవనాధారమైన కాఫీ తోటల్లో లేటరైట్ తవ్వకాలు చేపడితే ఒప్పుకోం. అవసరమైతే చుట్టుపక్కల గ్రామస్థులతో కలిసి పోరాటం చేస్తాం. ప్రాణాలు పోయినా తవ్వకాలను అడ్డుకుంటాం.

– అబ్బాయినాయుడు, కాఫీ రైతు, గొందిపాకలు

కుటుంబాలతో రోడ్డున పడతాం



కాఫీ తోటల్లో లేటరైట్ తవ్వకాలు చేపడితే కుటుంబాలు రోడ్డున పడతాయి. ఐదు ఎకరాల్లో కాఫీ సాగు చేస్తున్నారు. సుమారు 200 ఎకరాల్లో కాఫీ తోటలపైనే గిరిజనులు ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. తవ్వకాలు చేపడితే కాఫీ తోటలతోపాటు గిరిజన కుటుంబాలకూ నష్టం కలుగుతుంది.

– వెంకటేశ్వర్లు, కాఫీరైతు, గొందిపాకలు

అనుమతులు ఇవ్వలేదు



గొందిపాకలు సమీపంలోని కాఫీ తోటల్లో లైటరైట్ తవ్వకాల కోసం దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటి వరకు ఎవరికీ, ఎక్కడా లేటరైట్ తవ్వకాలు జరిపేందుకు అనుమతులు ఇవ్వలేదు. గొందిపాకలు గ్రామానికి చెందిన కాఫీ రైతులు సమస్యలను వివరిస్తూ వినతి పత్రం అందజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తా.

– ఉమామహేశ్వరరావు, తహసీల్దారు, చింతపల్లి

పల్లె కబుర్లు

పాడేరు: ఉద్యోగ భద్రత కోరుతూ ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఆరోగ్య సహాయకులు చేపట్టిన రిలే దీక్షలు కొనసాగుతున్నాయి. సీఐటీయూ పాడేరు డివిజన్ నాయకులు నాగరాజు, లక్ష్మణ్, తెదేపా నాయకులు నాగరాజు, రాజారావు శనివారం శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

పాడేరు పట్టణం: వైకాపా పాడేరు మండల కార్యవర్గం ఎన్నిక కొత్తపాడేరులోని అర్‌అండ్‌బీ అతిథి గృహంలో జరిగింది. అధ్యక్షునిగా కూడా సింహాచలం ఎన్నికయ్యారు. నాయకులు ఎస్వీ రమణ, వెంకట గంగారావు, బొంజునాయుడు, విజయలక్ష్మి, సురేష్ రత్నాబాయి, హనుమంతరావు, సురేష్‌కుమార్, సత్యనారాయణ పాల్గొన్నారు.

జి.మాడుగుల: విద్యార్థులు క్రమశిక్షణతో ఉత్తమ పౌరులుగా ఎదగాలని వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షి సాగర్ సూచించారు. కొత్తూరు కేజీబీవీలో విద్యా వికాసంపై విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ప్రత్యేకాధికారిణి జ్యోతిబాయి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: జన్మభూమి గ్రామ సభలను విజయవంతం చేయాలని ఎంపీపీ వరహాలమ్మ కోరారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహణపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ ప్రేమాకరరావు, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ విజయ్‌కుమార్, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ప్రభుత్వం చేస్తున్న యత్నాలకు వ్యతిరేకంగా జన్మభూమి గ్రామసభల్లో ప్రజాప్రతినిధులు తీర్మానం చేయాలని సీపీఐ అనుబంధ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రాజబాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు విష్ణుమూర్తి శనివారం డిమాండ్ చేశారు. సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు మూకుమ్మడిగా నిరసన తెలియజేస్తేనే గిరిజనులకు మేలు జరుగుతుందన్నారు.

సీలేరు: నూతన సంవత్సర వేడుకల పేరిట మద్యం సేవించి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని సీఐ నారాయణరావు స్పష్టం చేశారు. సీలేరులో శనివారం సిబ్బందితో వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానితుల సంచారంపై నిఘా పెంచామన్నారు.

37 ఎకరాల్లో గంజాయి తోటల ధ్వంసం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు మండల పరిధిలోని మూడు గ్రామాలకు చెందిన 37 ఎకరాల విస్తీర్ణంలో గంజాయి తోటలను ధ్వంసం చేశామని అనకాపల్లి ఏఈఎస్ నాగేశ్వరరావు శనివారం చెప్పారు. మాకవరం పంచాయతీ లబుడుపుట్టు గ్రామంలో 20 ఎకరాలు, కితరాయి పుట్టులో 12 ఎకరాలు, రేబుగూడలో 5 ఎకరాల విస్తీర్ణంలో గంజాయి మొక్కలను ధ్వంసం చేసి దహనం చేశామన్నారు.

సమగ్ర వ్యవసాయ విధానాలతో అధిక దిగుబడులు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: సమగ్ర వ్యవసాయ విధానాలతో అధిక దిగుబడులు సాధించవచ్చని చింతపల్లిలోని ఎన్జీ రంగా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త దేశగిరి శేఖర్ చెప్పారు. అసరాడ గ్రామంలో ఆత్మ సహకారంతో రైతులకు సమగ్ర వ్యవసాయ విధానాలపై శనివారం అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు శివకుమార్, రమేష్‌నాయక్, విజయలక్ష్మి పాల్గొన్నారు.


సాగులో మెలకువలను వివరిస్తున్న శాస్త్రవేత్తలు

ఆశ్రమ పాఠశాలల్లో యుద్ధ విద్య

వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సభలో పీవో వెల్లడి


విద్యార్థులకు జ్ఞాపిక అందజేస్తున్న పీవో రవిసుభాష్

పాడేరు, న్యూస్‌టుడే: మన్యం వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో వచ్చే ఏడాది నుంచి కరాటే, తైక్వాండో వంటి యుద్ధ విద్యల్లో విద్యార్థులకు శిక్షణ ప్రారంభించనున్నట్లు ఐటీడీఏ పీవో రవిసుభాష్ చెప్పారు. తలార్‌సింగి ఆశ్రమోన్నత పాఠశాల ప్రాంగణంలో మూడు రోజులుగా జరుగుతున్న విద్య, వైజ్ఞానిక ప్రదర్శన శనివారం ముగిసింది. గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకలకు పీవో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ఎంచుకున్న నమూనాలు ఇతర అంశాలతో రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. పీవో రవిసుభాష్, డీడీ విజయ్ కుమార్, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రమేష్‌బాబు, సీనియరు ఉపాధ్యాయులు జాన్, కృష్ణారావు, గంగన్నపడాల్, రాజుబాబు, వ్యాయామ ఉపాధ్యాయులు సింహాచలం, పూర్ణచంద్రరావు, శివను సత్కరించారు.

విజేతలకు జ్ఞాపికల బహూకరణ: వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ నమూనా ప్రదర్శనలను ఎంపిక చేసి వాటిని రూపొందించిన విద్యార్థులకు పీవో రవిసుభాష్ జ్ఞాపిక, ప్రశంసాపత్రాలు అందజేశారు. పర్యావరణ విభాగంలో పినకోట ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రథమ, తలారిసింగి ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ద్వితీయ, డుంబ్రిగుడ మండలం గుంటసీమ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానాల్లో నిలిచారు. ప్రోత్సాహక బహుమతులను పాడేరు నెం.1 ఆశ్రమ విద్యార్థులు, కొయ్యూరు మండలం వైఎన్‌పాకలకు చెందిన విద్యార్థులు అందుకున్నారు. ఆరోగ్య విభాగంలో రవ్వలగూడ ఆశ్రమ విద్యార్థుల బృందం ప్రథమ, శ్రీకృష్ణపురం ఆశ్రమోన్నత పాఠశాల బాలికలు ద్వితీయ, హుకుంపేట ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తృతీయ, అనంతగిరి మండలం పెద్దబిడ్డ, హుకుంపేట మండలం అల్లంపుట్టు విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులను అందుకున్నారు. సైన్సు అండ్ టెక్నాలజీ విభాగంగా హుకుంపేట, జి.మాడుగుల మండలం కొత్తూరు, ముంచంగిపట్టు మండలం పెదగూడ విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పెదబయలు మండలం అరడకోట, అనంతగిరి మండలం శివలింగపురం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు. వినూత్న ప్రదర్శన విభాగంలో నర్సయ్యపేట, లోతుగెడ్డ, అనంతగిరి మండలం బొర్రా ఆశ్రమ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. మోదాపుట్టు, డోకులూరు ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ప్రోత్సాహక బహుమతులకు ఎంపికయ్యారు. వాలీబాల్‌లో డుంబ్రిగుడ, పాడేరు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఖోఖోలో పాడేరు, కొయ్యూరు ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. బాలికల విభాగంలో చింతపల్లి, పెదబయలు ఆశ్రమ పాఠశాలల విద్యార్థినులు ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ముగ్గుల పోటీలు, చెస్‌లో ప్రతిభావంతులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందజేశారు. ఏటీడబ్ల్యూవోలు, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు.


కరాటే ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 35325, 83330 00930, 80085 35323
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888
ప్రతిరోజూ ఉదయం 8 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews

పాడేరు

సినిమా వెంకటరమణ హాలో

2 నుంచి షటిల్ పోటీలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పసుపులేటి లక్ష్మమ్మ ఆరో వర్ధంతి సందర్భంగా డివిజన్ స్థాయి షటిల్ పోటీలు నిర్వహించనున్నట్లు డాక్టర్ లక్ష్మణరావు, వినాయకరావు శనివారం చెప్పారు. అటవీ శాఖకు చెందిన మైదానంలో జనవరి 2 నుంచి 5 వరకు డబుల్స్ విభాగంలో పోటీలు జరుగుతాయన్నారు. వివరాలకు 94913 33543, 94430 11477 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.



గిరి యువతకు ప్రాధాన్యం

ఉపాధి కల్పన దిశగా ఐటీడీఏ చర్యలు

తాజంగిలో గుడారాల నిర్వహణ బాధ్యతలు

చింతపల్లి, న్యూస్‌టుడే

పర్యటక రంగం ద్వారా నిరుద్యోగ గిరిజన యువతకు ఆదాయం వచ్చేలా ఐటీడీఏ బృహత్తర ప్రణాళికకు శ్రీకారం చుట్టింది. ప్రాజెక్టు అధికారి తీసుకున్న నిర్ణయంతో తాజంగి, లంబసింగి ప్రాంతాలకు చెందిన నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి.


తాజంగి, లంబసింగి యువకులతో మాట్లాడుతున్న డీఎస్పీ అనిల్

తాజంగిలో గుడారాలను అద్దెకు ఇచ్చి ఆదాయాన్ని పొందే బాధ్యతను అక్కడి పంచాయతీలోని యువతకు అప్పగించనుండగా లంబసింగి కూడలిలో పర్యటకుల వాహనాల దారిమళ్లింపు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పారిశుద్ధ్యం మెరుగుపరచడం వంటి బాధ్యతలను లంబసింగి యువతకు అప్పగించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

లంబసింగిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ఏటా శీతాకాలంలో ఇక్కడకు వచ్చే పర్యటకుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. లంబసింగిలో చలితోపాటు పొగమంచు అందాలను పర్యటకులు ఆస్వాదిస్తున్నారు. ఇక్కడకు చేరువలో ఉన్న తాజంగి జలాశయం పర్యటకంగా ఆకట్టుకుంటోంది. వారాంతపు రోజుల్లో దూర ప్రాంతాల నుంచి ఇక్కడకు వచ్చే పర్యటకులకు స్థానికంగా వసతులు లేకపోవడంతో వారంతా ఇబ్బందులు పడుతున్నారు.

పీవో చొరవతో.. : తాజంగి జలాశయంలో బోటు షికారును విశాఖకు చెందిన ఓ ప్రైవేటు సంస్థ కొద్ది రోజుల కిందట ప్రారంభించింది. అధికారిక అనుమతులు లేవంటూ రెవెన్యూ, పోలీసు అధికారులు బోటు షికారును మరుసటి రోజే నిలిపేశారు. దీంతో జలాశయం ఒడ్డున గుడారాలను ఏర్పాటు చేసి ఆ సంస్థ పర్యటకులకు అద్దెకు ఇస్తోంది. డిమాండు అధికంగా ఉండటంతో అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని పర్యటకులు, స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఐటీడీఏ పీవో రవిసుభాష్ జలాశయాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. స్థానిక యువతకు ఉపాధి కల్పించాలన్న ఆలోచనతో గుడారాల నిర్వహణ బాధ్యతలను వారికి అప్పగిస్తామని ప్రకటించారు. ఇందుకు అవసరమైన సామగ్రిని ఐటీడీఏ ద్వారా సమకూరుస్తామని పేర్కొన్నారు. యువత ఎంపిక బాధ్యతను పోలీసు శాఖకు అప్పగించారు. దీంతో తాజంగి, లంబసింగి పంచాయతీలకు చెందిన గిరిజన యువకులు సుమారు వంద మంది చింతపల్లి వచ్చి డీఎస్పీ అనిల్‌ను ఇటీవల కలిశారు. వీరి నుంచి దరఖాస్తులు స్వీకరించిన పోలీసులు వివరాలు నమోదు చేశారు.


తాజంగి జలాశయం వద్ద గుడారాలను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో రవిసుభాష్ (పాత చిత్రం)

ఉపాధి అవకాశాలు మెరుగు



డిగ్రీలు, పీజీలు చదువుకుని గ్రామాల్లో ఖాళీగా ఉంటున్న యువకులు లంబసింగి, తాజంగి ప్రాంతాల్లో అధికంగా ఉన్నారు. పర్యటకంగా ఈ ప్రాంతాలు వృద్ధి చెందుతున్నాయి. ఎక్కడి నుంచో వచ్చే ప్రైవేటు సంస్థలు, వ్యక్తులకు ఆస్కారం ఇవ్వకుండా స్థానికంగా ఉంటున్న గిరిజన యువతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. **– నారాయణరావు, తాజంగి**


డీఎస్పీ అనిల్‌కు ఫిర్యాదు చేస్తున్న ఏపీవో లక్ష్మీనారాయణమూర్తి

ఎంపీడీవోపై ఏపీవో ఫిర్యాదు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి మండల పరిషత్తు అభివృద్ధి అధికారి భాగ్యారావుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉపాధి హామీ పథకం ఏపీవో లక్ష్మీనారాయణమూర్తి శనివారం డీఎస్పీ అనిల్‌కు ఫిర్యాదు చేశారు. లక్ష్యాలను పూర్తి చేయడం లేదన్న కారణాన్ని సాకుగా చూపి ఎంపీడీవో కొద్దికాలంగా వేధింపులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకున్నందుకు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులను ఉద్దేశించి అనుచిత వాఖ్యలు చేశారన్నారు. ఆడియో టేపుల ఆధారంగా ఎంపీడీవోపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకోవాలని కోరారు. ఏపీవోకు మద్దతుగా ఎంపీపీ మచ్చుమ్మ, ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడు ఉల్లి సత్యనారాయణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బోయిన సత్యనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు బేరా సత్యనారాయణపడాల్, లోతుగెడ్డ సర్పంచి సావిత్రి డీఎస్పీని కలిసిన వారిలో ఉన్నారు. డీఎస్పీ అనిల్ మాట్లాడుతూ.. శాఖాపరమైన విచారణ కోసం ఫిర్యాదును ఉన్నతాధికారులకు పంపుతానని చెప్పారు.

ఎంపీడీవోను కొనసాగిస్తే జన్మభూమిని బహిష్కరిస్తాం : వ్యక్తిగత సెలవులో వెళ్లిన ఎంపీడీవో భాగ్యారావును తిరిగి విధుల్లో కొనసాగిస్తే జన్మభూమి కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని ఎంపీపీ మచ్చుమ్మ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధులన్న గౌరవం లేకుండా చులకన చేసి అనుచితంగా మాట్లాడిన ఎంపీడీవోను ఇక్కడి నుంచి బదిలీ చేయాలని డిమాండు చేశారు. ఈ మేరకు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో తీర్మానించి జడ్పీ సీఈవోకు పంపినట్లు పేర్కొన్నారు. ఎంపీడీవోపై హోం శాఖ మంత్రికీ ఫిర్యాదు చేసినట్లు ఎంపీపీ మచ్చుమ్మ చెప్పారు.

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ఒకరి పరిస్థితి విషమం.. కేజీహెచ్‌కు తరలింపు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: పాడేరు పోలీసు స్టేషను పరిధిలో శనివారం చోటుచేసుకున్న వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పాడేరు నుంచి 19 మంది ప్రయాణికులతో చోడవరం బయలుదేరిన జీపు నక్కలపుట్టు శ్మశానం సమీపంలో అదుపు తప్పి ప్రమాదానికి గురైంది. జీపు డ్రైవరు మద్యం మత్తులో ఉండటం వల్లే ప్రమాదం జరిగిందని ప్రయాణికులు చెప్పారు. ఈ ఘటనలో జీపు డ్రైవరుతోపాటు డుంబ్రిగుడ మండలం కితలంగి పంచాయతీ పాడి గ్రామానికి చెందిన బలొర్ద పూజశ్రీ గాయపడింది. ఆమెను మెరుగైన వైద్యం కోసం కేజీహెచ్‌కు తీసుకువెళ్లాలని వైద్యులు కుటుంబ సభ్యులకు సూచించారు. చోడవరం గ్రామానికి చెందిన జీపు డ్రైవరు సీతయ్య అలియాస్ రాంబాబు పాడేరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మరో ఘటనలో జి.మాడుగుల మండలం అగంపాడు - లువ్వాసింగి మార్గంలో చోటు చేసుకుంది. రచర్లపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపు తప్పి కింద పడింది. ద్విచక్ర వాహనం నడుపుతున్న పెదబయలు మండలం బొంగరం పంచాయతీ పోతులగరువు గ్రామానికి చెందిన ముర్వల చిన్నారావు గాయపడ్డాడు. అతడ్ని 108 వాహనంలో పాడేరు ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



క్షతగాత్రులు పూజశ్రీ, చిన్నారావు


ప్రమాదానికి కారణమైన జీపు

ధర ప్రకటించకుండా కాఫీ సేకరణ తగదు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కాఫీ గింజలకు ధర ప్రకటించకుండా సేకరణ ప్రారంభించడం తగదని, ఇది రైతులను మోసగించడమే అవుతుందని డీసీసీ అధ్యక్షుడు బాలరాజు అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ.. కాఫీ గింజలు జీసీసీకే విక్రయిస్తామని రైతులతో ఎండీ సమక్షంలో జీసీసీ సిబ్బంది ప్రమాణం చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా అబద్ధాలు చెప్పారని, గతంలో కాఫీ గింజలకు ఇస్తామన్న ధరలు ఇవ్వలేదని గుర్తు చేశారు. గతేడాది 5 వేల టన్నుల కాఫీ గింజలు కొనుగోలు చేస్తే, 3600 టన్నులే కొనుగోలు చేసినట్లు ప్రకటించారని, దీనిపై అపెక్స్ కమిటీ వాస్తవాలను వెల్లడించాలని డిమాండు చేశారు. జీసీసీ ఎండీ తీరు, క్షేత్ర స్థాయిలో కాఫీ సేకరణ జరుగుతున్న తీరుపై ప్రభుత్వానికి లేఖలు రాసినట్లు చెప్పారు. చింతపల్లి, చౌడుపల్లి సర్పంచులు దేమడమ్మ, అప్పలమ్మ, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మి, నూకరత్నం, నాయకులు కృష్ణపడాల్, సుబ్బారావు పాల్గొన్నారు.

'జన్మభూమి' వినతులకు ఆధార్ తప్పనిసరి

చింతపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న జన్మభూమి మాఊరు గ్రామ సభల్లో సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అందించే వినతులతోపాటు ఆధార్ కార్డు నకలును తప్పనిసరిగా జతచేయాలని చింతపల్లి మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ చెప్పారు. మండల పరిషత్తు సమావేశంలో జన్మభూమి కార్యక్రమానికి సంబంధించి కార్యనిర్వాహక సమావేశం శనివారం జరిగింది. ఎంపీపీ మచ్చుమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశానికి తహసీల్దార్ ఉమామహేశ్వరరావు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. జన్మభూమి కార్యక్రమం పారదర్శకతతో డిజిటలీకరణ విధానంలో జరగనుందన్నారు. ఎంపీటీసీ సభ్యుల ఫోరం మండల అధ్యక్షుడు ఉల్లి సత్యనారాయణ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బోయిన సత్యనారాయణ, తెదేపా మండల అధ్యక్షుడు సత్యనారాయణపడాల్, వైస్ ఎంపీపీ లక్ష్మి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పదవీ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ డా॥ ఓంగ్రు గోపాలరావు గారు
మెడికల్ ఆఫీసర్ MBBS
PHC మినుములూరు, పాడేరు మండలం

సహృదయులు, కార్యదీక్షాపరులు, వృత్తినే దైవంగా భావించిన నా భర్త శ్రీ డా॥ "ఓంగ్రు గోపాలరావు" గారు నేడు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి ఇవే మా శుభాకాంక్షలు.

భార్య: శ్రీమతి అనంతలక్ష్మి

అక్కలు - బావ
వల్లా బుల్లమ్మ - బుల్లిబాబు
గుడిసా భానుమతి - -

మేనల్లుళ్లు: డా॥ గుడిసా నరసింహమూర్తి
Asst Professor M.Sc (Ag) Ph.D.
గుడిసా బాలకృష్ణ, BE
D.R. (Stamps & Registration) V.J.W.
అన్నయ్య కుమారుడు : డా॥ ఓంగ్రు దిలీప్‌కిరణ్, DSP

కుమార్తెలు - అల్లుడు
డా॥ ఓంగ్రు చందనరేఖ - -
B.D.S.
డా॥ ఓంగ్రు శ్రీలత - G.V.V. ప్రసాద్
MBBS, DGO PG. H.M.
అన్నయ్య: ఓంగ్రు రామమూర్తి
(Retd.) Addl. Registrar (AP Co-Operative Societies)
తమ్ముడు: ఓంగ్రు సాంబమూర్తి

మరియు ఇతర కుటుంబసభ్యులు

పదవీ విరమణ శుభాకాంక్షలు



శ్రీమతి & శ్రీ లోతేటి లక్ష్మి గారు
ప్రధానోపాధ్యాయులు
G.P.S. School, కిల్లోగూడ, డుంబ్రిగూడ మండలం

పవిత్రమైన ఉపాధ్యాయవృత్తిని చేపట్టి ఎందరో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసిన శ్రీమతి "లోతేటి లక్ష్మి" గారు నేడు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి హృదయపూర్వక హార్ధిక శుభాకాంక్షలు తెలియజేస్తూ...

భర్త: లోతేటి కృష్ణ
(Retd) వర్క్ ఇన్‌స్పెక్టర్ (TW Dept)

కుమార్తె - అల్లుడు
లోతేటి జ్యోతి - గంటా రామ్‌కుమార్
(ఇంగ్లీషు ట్రైనర్) (రియల్ ఎస్టేట్)
మనుమడు: మోహిత్ వంశీకృష్ణ
మరియు కుటుంబ సభ్యులు

కుమారులు - కోడళ్ళు
డా॥ లోతేటి శివకుమార్ - హర్షిత
MD, DNB
కమ్యూనిటీ హెల్త్ మెడిసిన్, ఫ్యామిలి మెడిసిన్, ఫిజియోథెరపిస్ట్
డా॥ లోతేటి విజయభాస్కర్ - డా॥ శాంతి
DA, DNB MD
ఎనస్థటిస్ట్ గైనకాలజిస్ట్

మనుమలు: షాలోమ్‌గ్రేస్, జాషువ అభినవ్, జోయల్ ఎలీషా, జోనాధన్‌అషీష్, జోయన్న అభిగేయల్

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

మాడుగుల

వెండితెర

శ్రీసాయిలక్ష్మి: 2 కంట్రీస్
సాయిలక్ష్మి: ఎంసీఏ
సాయిసిరిమార్క్స్: ఒక్క క్షణం
ఎల్‌కె.పూర్ణా: మళ్లీరావా
రవిటాకీస్(కొత్తకోట): 2 కంట్రీస్
శ్రీ వెంకటేశ్వర(రావికమతం): ఎంసీఏ
కనకరత్నం(మాడుగుల): ఒక్క క్షణం

ఎక్సైజ్ స్టేషన్‌లో వాహనాల వేలం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల ఎక్సైజ్ స్టేషన్‌లో ఎక్సైజ్ సీఐ టి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వివిధ కేసుల్లో పట్టుబడిన మూడు వాహనాలను శనివారం ఉదయం వేలం వేశారు. రెండు కార్లు, ఒక ద్విచక్ర వాహనం వేలం పాట నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

కోనాం-ఐనాడ మార్గంలో కొట్టుకుపోయిన కాలిబాట వంతెన



చీడికాడ, న్యూస్‌టుడే

జిల్లాలో కోనాం మధ్యతరహా జలాశయం స్పీల్‌వే గేట్లు దిగువ బొడ్డేరు నదిపై కోనాం-ఐనాడ మార్గంలో కాలిబాట వంతెన కొట్టుకుపోయి నెలలు గడుస్తున్నా అధికార యంత్రాంగం కనీసం స్పందించలేదు. దీంతో పాడేరు, చీడికాడ మండలాలకు చెందిన దాదాపుగా 60 గిరిజన గ్రామాలకు రహదారి సమస్య ఏర్పడింది. అధికారులు సైతం స్పందించకపోడంతో పాడేరు మండలం ఐనాడ పంచాయతీకి చెందిన గిరిజనులు సమష్టిగా తరలివచ్చి కోనాం జలాశయం దిగువ కొట్టుకుపోయిన కాజ్‌వే స్థానంలో తాత్కాలికంగా రాళ్లను సేకరించి చిన్న కాలిబాటను శ్రమదానంతో ఏర్పాటు చేసుకున్నారు. శుక్ర, శనివారాల్లో శ్రమదానంతో రాకపోకలను కాస్త తాత్కాలికంగా కాలిబాట సిద్ధమైంది.

కదలిన గిరిజనులు..

సమకూరిన కాలిబాట

కోనాం-ఐనాడ మార్గంలో తీరిన రాకపోకల సమస్య

పాడేరు, చీడికాడ మండలాల్లో 60 గిరిజన గ్రామాలకు ప్రయోజనం

పాడేరు మండలం ఈదులపాలెం నుంచి చీడికాడ మండలం కోనాంకు రూ.13 కోట్లతో 11 కిలోమీటర్ల మేర తారురోడ్డుని ఐటీడీఏ నిర్మిస్తోంది. అయితే జలాశయం దిగువన బొడ్డేరు నదిపై వంతెన నిర్మించ లేదు. దీంతో ఇక్కడి వారికి కాలిబాటే ఆధారం. మూడు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకు జలాశయం వరద గేట్లు ఎత్తడంతో ఈ కాలిబాట పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో చక్కటి రోడ్డున్నా.. కాలిబాట కొట్టుకుపోవడంతో పాడేరు, చీడికాడ మండలాలకు చెందిన దాదాపు 60కి పైగా గిరిజన గ్రామాలకు రహదారి సమస్య ఏర్పడింది. ఆయా ప్రాంతాల్లోని గిరిజనులంతా తమ నిత్యావసరాలకు సైతం గురువారం జరిగే కోనాం గిరిజన వారపు సంతకు రావాల్సిందే. రహదారి ఉన్నా బొడ్డేరు నదిపై వంతెన లేకపోవడంతో నదిలో నుంచి రాకపోకలు సాగించలేక గిరిజనులు నరకం చూస్తున్నారు. అత్యవసర సమయాల్లో నాటు పడవలపై ప్రమాదకరంగా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. ప్రభుత్వం పక్కా ఇళ్లు, మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినా రహదారి సమస్యతో ఆ పనులు చేపట్టలేదు. దీంతో అభివృద్ధి కుంటుపడుతోంది.

తాత్కాలిక కాలిబాట..

జలాశయం దిగువ బొడ్డేరు నదిపై కాలిబాట వంతెన కొట్టుకుపోయి నెలలు గడుస్తున్నా.. అధికారులు పట్టించుకోకపోవడంతో పాడేరు మండలం ఐనాడ పంచాయతీకి చెందిన పదుల సంఖ్యలో గిరిజనులు భారీగా తరలివచ్చి జలాశయం పరిసర ప్రాంతాల్లో రాళ్లను సేకరించి తాత్కాలికంగా రాకపోకలకు కాలిబాటన శ్రమదానంతో ఏర్పాటు చేసుకున్నారు. 50 మంది గిరిజనులు శుక్ర, శనివారాల్లో శ్రమదానం చేపట్టి రాతిబాట సిద్ధం చేసుకున్నారు. దీంతో తాత్కాలికంగా రహదారి సమస్య తీరింది. నెలలు తరబడి రాకపోకలు నిలిచిపోయినా అధికారులు పట్టించుకోకపోయినా.. గిరిజనులు సమష్టిగా కదిలొచ్చి తాత్కాలికంగా కాలిబాట ఏర్పాటు చేసుకోవడంపై పలువురు వారిని అభినందించారు. ప్రస్తుతం వీరికి రాకపోకల సమస్య తీరింది.



రహదారి నిర్మించుకుంటున్న ఐనాడ గిరిజనులు

వంతెన నిర్మించాలి



కోనాం జలాశయం దిగువ బొడ్డేరు దిగువ కాలిబాట కొట్టుకుపోయిన స్థానంలో వంతెన నిర్మించాలి. ఇక్కడ ఇటీవల వరదలకు కాలిబాట వంతెన కొట్టుకుపోయింది. అప్పటి నుంచి రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ఏడాది క్రితం చక్కటి తారురోడ్డు నిర్మించినా.. ఇక్కడ వంతెన లేకపోవడంతో రహదారి సమస్యగా మారింది. అధికారులు స్పందించి వంతెన ఏర్పాటు చేయాలి. తాత్కాలికంగా రాకపోకలకు శ్రమదానంతో కాలిబాటను ఏర్పాటు చేసుకుంటున్నాం.

– చుంబొయిన రాజబాబు, గత్తం అచ్చన్న, ఐనాడ, పాడేరు మండలం

అభివృద్ధి పనుల కోసమే...



కోనాం వద్ద కాలిబాట కొట్టుకుపోవడంతో అభివృద్ధి పనులకు ఆటంకం కలుగుతోంది. దీంతో మేమంతా సమష్టిగా వచ్చి రాళ్లను సేకరించి తాత్కాలికంగా కాలిబాటను ఏర్పాటు చేసుకున్నాం. ఇక్కడ ప్రతి ఏడాది వరదలకు జలాశయం దిగువ బొడ్డేరు నదిపై కాలిబాట కొట్టుకుపోవంతో రాపోకలకు పెద్ద సమస్యగా ఏర్పడుతోంది.

– రంసాల అప్పన్నదొర, కిల్లి జమ్మన్న పడాల్, ఐనాడ, పాడేరు

పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం సాకేత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయుడు ఎన్. నాగు సహకారంతో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఆరు, ఏడు, ఎనిమిది తరగతులు విద్యార్థులకు స్వచ్ఛభారత్‌పై, 9, 10 తరగతుల విద్యార్థులకు నీరు-చెట్టు పర్యావరణంపై ఈ పోటీలు, ఏర్పాటు చేశారు. గెలుపొందిన విద్యార్థులకు జనవరి 11వ తేదీ సాకేత్ ఫౌండేషన్ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా చోడవరం ప్రేమ సమాజంలో బహుమతులు అందిస్తామని ఉపాధ్యాయులు పిల్లా సూర్యప్రకాశరావు, ప్రశాంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సాకేత్ ఫౌండేషన్ కార్యదర్శి ఎం.గౌతమ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



చిత్రలేఖన చేస్తున్న విద్యార్థులు

జటిలమవుతున్న ట్రాఫిక్ సమస్య

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు జటిలమవుతోంది. అధికారులు ఈ సమస్యను పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గాంధీ పార్క్, రాజవీధికి వెళ్లే రహదారులు నిత్యం రద్దీగా ఉంటున్నాయి. రాజవీధికి వెళ్లే రోడ్డులో వ్యాపారులు తమ దుకాణాలకు వచ్చే సిమెంట్, ఐరన్, కిరాణా దుకాణాలకు చెందిన లారీలకు లోడింగ్, అన్‌లోడ్ చేస్తుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు ముందుకు వెళ్లే అవకాశం లేకుండా పోతోంది. వారపు సంత రోజు అయితే ఈ సమస్య మరింత తీవ్రమవుతోంది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



రహదారికి అడ్డంగా భారీ వాహనాలు

కొత్తపెంటలో మేలుకొలుపు కార్యక్రమం

కొత్తపెంట (దేవరాపల్లి): ధనుర్మాస పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని కొత్తపెంటలో భక్తులంతా ప్రతి రోజు తెల్లవారుజామున 4 గంటల నుంచి 6 గంటల వరకు మేలుకొలుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో పుట్లూరు నారాయణస్వామి, భక్తబృందం, దేవానంద స్వామివారి భక్తబృందం, భజనగురువు మునుబర్తి సుబ్రహ్మణ్యాచారి, మండల సమర సత ఫౌండేషన్ సమన్వయ కర్త కె.ముత్యాలనాయుడు, తదితరులు పాల్గొంటున్నారు.



కొత్తపెంటలో దేవుడి చిత్రపటాన్ని ఊరేగిస్తున్న భక్తులు



అంగన్‌వాడీ కార్యకర్తలకు వంట పాత్రలు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలు

జెడ్.కొత్తపట్నం (రావికమతం), న్యూస్‌టుడే: మండలంలోని జెడ్.కొత్తపట్నం పంచాయతీ పరిధిలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు శనివారం వంట పాత్రలు అందజేశారు. పంచాయతీ కేంద్రం జెడ్.కొత్తపట్నంలో రెండు, శివారు గిరిజన గ్రామాలైన పాత ధర్మవరం, కొత్త ధర్మవరంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ప్రభుత్వం ఆదేశాల మేరకు పంచాయతీ సాధారణ నిధులు నుంచి నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు రూ. 20 వేలు విలువైన గ్యాస్ స్టవ్, గ్యాస్ కుక్కర్, స్టీలు గిన్నెలు, కంచాలు, గ్లాసులు తదితర వంట పాత్రలు, సామగ్రిని కొనుగోలు చేసి శనివారం వాటిని అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రజాప్రతినిధులు గాలి తాతాజీ, రమణాజీ, ప్రధానోపాధ్యాయుడు ఎం రామయ్య అందజేశారు.

యాదవుల్ని బీసీ-ఎలో చేర్చాలి

రైవాడ (దేవరాపల్లి), న్యూస్‌టుడే: యాదవుల్ని బీసీ-ఎలో చేర్చాలని అఖిల భారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పినబోయిన అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. రైవాడలో ఆ సంఘం మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు చల్లా తాతయ్యలు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా మండల శాఖ అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు మహాసభలో పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ నాయకులు చల్లా నాయుడు, దుక్కా సత్తిబాబు, కాగిత సూరిబాబు, కోన సత్యం, యలమంచిలి అప్పారావు, కడుగొట్ల చినబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అప్పారావు

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం
మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 35325, 80085 51330, 80085 35323
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి
1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

మాడుగుల

పాడి రైతులకు ఏటా బోనస్

సింగందొరపాలెం (కె.కోటపాడు), న్యూస్‌టుడే: పాడి రైతులకు ప్రతి ఏటా పండగల సందర్భాల్లో బోనస్‌లను అందిస్తున్నది విశాఖ డెయిరీ ఒక్కటేనని ఆ డెయిరీ సహాయక మేనేజర్ శ్రీను అన్నారు. సింగందొరపాలెంలో ఈ గ్రామ పాడి రైతులకు సంక్రాంతి బోనస్ రూ.4.74లక్షలను అధ్యక్షుడు రొంగలి మురళీకృష్ణతో కలిసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు నాగేశ్వరరావు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు జవాబుదారీగా

జన్మభూమి మా ఊరు



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి రమణమూర్తి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: ప్రజలకు జవాబుదారీగా జన్మభూమి మా ఊరు కార్యక్రమాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మండల నోడల్ అధికారి డీవీ రమణమూర్తి, ఎంపీపీ సబ్బవరపు పుష్పావతి అధికారులకు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో జన్మభూమి నిర్వహణపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అంకితభావంతో జన్మభూమి కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలన్నారు. నోడల్ అధికారి డీవీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే ప్రతీ అర్జీకి తక్షణ పరిష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం జన్మభూమి కార్యక్రమాలను అన్ని గ్రామాల్లో నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన పథకాలన్నీ కార్యక్రమాలన్నీ అమలు కావాలన్నారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వివరించండి

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమష్టిగా జనవరి రెండో తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో డేవిడ్ రాజ్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జన్మభూమి కార్యక్రమంపై ముందస్తు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డేవిడ్‌రాజ్ మాట్లాడుతూ ప్రతి సర్పంచి, కార్యదర్శులు ఆయా గ్రామాల్లో నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంలో చేసే అభివృద్ధి పనుల నివేదిక తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచిలు, కార్యదర్శిలు, మండల స్థాయి అధికారులు , ఎంపీపీ ఒంట్రు గంగమ్మ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో డేవిడ్‌రాజ్

అందరి సహకారంతో విజయవంతం చేయాలి

మండల సమన్వయాధికారి సత్యనారాయణ



సమావేశంలో మాట్లాడుతున్న మండల సమన్వయాధికారి సత్యనారాయణ చిత్రంలో ఎంపీపీ, కళావతి



హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు

చీడికాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమం జనవరి రెండో తేదీ నుంచి ప్రారంభమవుతుందని, అధికారులకు ప్రజాప్రతినిధులు సంపూర్ణ సహకారం అందించి విజయవంతంగా నిర్వహించాలని మండల సమన్వయాధికారి టి.సత్యనారాయణ కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జన్మభూమి-మాఊరు కార్యక్రమంపై అవగాహన, కార్యచరణ ప్రణాళిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమన్వయాధికారి మాట్లాడుతూ జన్మభూమి నిర్వహించే గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పశు వైద్యశాలల ఆధ్వర్యాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, సంబంధిత శాఖల ప్రదర్శన చేయాలని ఆయన సూచించారు. మండల పరిషత్తు అధ్యక్షురాలు కుచ్చు కళావతి మాట్లాడుతూ జన్మభూమి-మాఊరు కార్యక్రమం పండగ వాతావరణం తలపించేలా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.ఎం. గ్లాడ్స్, తహసీల్దార్ పి.భాగ్యవతి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు పాల్గొన్నారు. 2న ఉదయం 10 గంటలకు ఎంపీడీఓ బృందం జి.కొత్తపల్లి, మధ్యాహ్నం పెదగోగాడ, తహసీల్దారు బృందం ఉదయం చుక్కపల్లి, మధ్యాహ్నం చెట్టుపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తాయన్నారు.

ప్రజలు మెచ్చుకునేలా....

దేవరాపల్లి, న్యూస్‌టుడే: జనవరి రెండు నుంచి నిర్వహించనున్న జన్మభూమి - మన ఊరు కార్యక్రమాన్ని ప్రజలు మెచ్చుకునే రీతిలో నిర్వహిద్దామని అధికారులకు మండల ప్రత్యేక అధికారి మహలక్ష్మి సూచించారు. జన్మభూమి - మన ఊరు కార్యక్రమాన్ని ఏ విధంగా నిర్వహించాలన్న దానిపై ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ఆహ్లాదకరమైన వాతావరణంలో జరపాలన్నారు. ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో డి.చంద్రశేఖర్, తహసీల్దార్ వైఎస్ నాగరాజు, ఎంఈవో సీహెచ్ రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



అధికారుల సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి మహలక్ష్మి, ఎంపీడీవోచంద్రశేఖర్ తదితరులు

రైతుల కోసం ఎన్నో పథకాలు



పాడి రైతులకు బోనస్ అందజేస్తున్న పాల సంఘం అధ్యక్షుడు అప్పన్నదొర తదితరులు

ములకలాపల్లి (దేవరాపల్లి) న్యూస్‌టుడే: మండలంలోని ములకలాపల్లిలోని పాడి రైతులకు సంక్రాంతి పండగను పురస్కరించుకుని విశాఖ డెయిరీ బోనస్ మంజూరు చేసింది. 165 మంది రైతులకు రూ.రెండు లక్షల 50వేలు విడుదల చేసింది. ఈ మొత్తాన్ని పాల సంఘం అధ్యక్షుడు బంటు అప్పన్నదొర శనివారం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విశాఖ డెయిరీ సూపర్‌వైజర్ టి.గోవిందరావు మాట్లాడుతూ 120 మంది పాడి ఉత్పత్తిదారులకు సుఖీభవ, 90 మందికి జనశ్రీ పథకాలు, 130 పాడి పశువులకో బీమా పథకాన్ని వర్తింపజేశామన్నారు. ఈ కార్యక్రమంలో వేతన కార్యదర్శి తమడాన ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యానికి ప్రతి ఆశా కార్యకర్త పాటుపడాలి

చౌడువాడ (కె.కోటపాడు), న్యూస్‌టుడే: ప్రజల ఆరోగ్యానికి ప్రతి ఆశా కార్యకర్త పాటుపడాలని చౌడువాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్యం విస్తరణాధికారి కేవీ రాజశేఖర్ సూచించారు. ఇక్కడ ఆరోగ్య కేంద్రంలో మండలానికి చెందిన ఆశా కార్యకర్తలతో ఆయన శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యకరంగా ఉండాలంటే తొలుత వారి ఇళ్లలోను, బయట పరిసర ప్రాంతాల్లోను పరిశుభ్రత చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గర్భిణులకు సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.



ఆశ కార్యకర్తలకు సూచనలు ఇస్తున్న రాజశేఖర్



తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు శిక్షణ



శిక్షణ పొందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు విజయనగరంలో శనివారం శిక్షణ కార్యక్రమం జరిగింది. మండలానికి చెందిన ముఖ్య నాయకులంతా ఇందులో పాల్గొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు ఎలా చేరువ చేయాలనే అంశంపై అవగాహన పొందారు. శిక్షణ పొందిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జయరామ్, రైవాడ జలాశయ నీటి సంఘ ఛైర్మన్ బొడ్డు తాతయ్యబాబు, నేతలు చీపురుపల్లి రామారావు, ఈశ్వరరావు, రొంగలి అప్పలనాయుడు, యడ్ల తాతబాబు, బండారు దేముడుబాబు తదితరులు ఉన్నారు.

నిధులు మంజూరుకు ఎమ్మెల్సీ హామీ

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.భీమవరం నుంచి ఎం.అలమండకు వెళ్లే రహదారి మరమ్మతుల నిధుల మంజూరుకు ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ శాసనమండలి సభ్యుడు పీవీఎస్ మాధవ్ హామీ ఇచ్చారని ఈ గ్రామానికి చెందిన పెద్దలు తెలిపారు. వీరు శనివారం విశాఖలో ఎమ్మెల్సీ మాధవ్‌ను ఆయన స్వగృహంలో కలిశారు. రహదారి పరిస్థితిని వివరించారు. నవంబర్ 9 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాన్ని ఆయన చూపించారు. దీనికి స్పందించిన మాధవ్ వెంటనే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి రోడ్డు మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవానితోను మాట్లాడి సమస్యను వివరించగా ఆమె కూడా సానుకూలంగా స్పందించినట్లు ఎ.భీమవరం సర్పంచి తర్రా నారాయణరావు, మాజీ సర్పంచి జగన్నాథం, ఎంపీటీసీ మాజీ సభ్యుడు తాడి రమణ తదితరులు తెలిపారు.



ఎమ్మెల్సీ మాధవ్‌కు వినతి పత్రం అందజేస్తున్న ఎ.భీమవరం గ్రామస్థులు

సాధికార మిత్రలు అంకిత భావంతో పనిచేయాలి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: సాధికార మిత్రలు అంకితభావంతో పనిచేయాలని వెలుగు ఏపీఎం బండారు చంద్రకళ సూచించారు. మండలానికి చెందిన సాధికార మిత్రలతో ముగింపు సమావేశం శనివారం ఇక్కడ జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకానికి సాధికార మిత్రలు బాధ్యతలు వహించి అప్పగించిన కుటుంబాలకు అన్నీ వర్తింపచేయాలన్నారు. ప్రభుత్వ ఆశయానికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. కె.కోటపాడు మండలంలో 660 మంది సాధికార మిత్రలకు శిక్షణనిచ్చినట్లు ఆమె తెలిపారు.

కె.కోటపాడులో అన్నమాచార్య కీర్తనలు

కె.కోటపాడు, న్యూస్‌టుడే: సీతారామ భజన మండలి ఆధ్వర్యంలో కె.కోటపాడులో రెండు రోజులుగా అన్నమాచార్య కీర్తనలను ఆలపిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం నుంచి ప్రారంభమైన ఈ కీర్తనలు శనివారం అర్ధరాత్రి వరకు వరకు కొనసాగాయి. చోడవరానికి చెందిన సుశీల, కోరుకొండ లావణ్య గీతాలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో పి.రాంబాబు, పి.వర్ధిని, పాటూరి జానకీ తదితరులు పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

నర్సీపట్నం

సంక్షేమమిత్రలతో నేడు సమావేశం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని సంక్షేమ మిత్రలతో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం నర్సీపట్నంలో సమావేశమవుతారని వెలుగు ఏపీఎం సత్తిబాబు తెలిపారు. ఇందులో డీఆర్‌డీఏ పథక సంచాలకులు సత్యసాయి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.

పింఛన్ల పంపిణీకి రూ. 10, 20 నోట్లు!

మాకవరపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: మాకవరపాలెం మండలంలోని పింఛన్ల పంపిణీకి బ్యాంకుల నుంచి రూ. 10, రూ. 20నోట్లు సరఫరా అయ్యాయి. ఆయా గ్రామాల్లో పింఛన్ల పంపిణీ బాధ్యత చేపట్టే వీఆర్వోలు, గ్రామ కార్యదర్శులకు శనివారం అప్పగించారు. పంచాయతీల్లో రూ.6 లక్షల నుంచి రూ. 8లక్షల వరకు పంపిణీ చేయనున్నారు. చిల్లర నోట్లతో పింఛన్ల పంపిణీ ఆలస్యమవుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.

ప్రోత్సాహక పురస్కారాలు

★ సంస్థలకు అవార్డుల బహూకరణ

★ ముగిసిన సర్వేక్షణ్ సన్నాహక చర్యలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే

మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షణ్ -2018 పోటీల్లోని కీలక అంశాన్ని అధికారులు, కౌన్సిలర్లు విజయవంతంగా పూర్తి చేశారు. పురపాలక సంఘం పరిధిలోని వివిధ సంస్థల నిర్వాహకులను ఇందులో భాగస్వాములను చేసి ముందుగా వారితో పూర్తిస్థాయి పరిశుభ్రతను పాటింపచేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వీరికి స్వచ్ఛ అవార్డులను బహూకరించి ప్రోత్సహించాలని కూడా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. వీటిని మున్సిపల్ అధికారులు పక్కాగా అమలు చేశారు. మున్సిపాలిటీలోని ఆసుపత్రులు, పాఠశాలలు, థియేటర్లు, హోటళ్లు ఇతర సంస్థల నిర్వాహకులకు ముందుగానే అధికారులు పరిశుభ్రత గురించి అన్ని విషయాలను వివరించారు. పురపాలక సంఘం స్వచ్ఛ సర్వేక్షణ్ - 2018 పోటీలకు సిద్ధమవుతున్న మేరకు మున్సిపాలిటీలోని సంస్థలన్నీ శుభ్రంగా ఉంచాల్సిన అవసరాన్ని వీరికి తెలియజేశారు. ఇలా ఈ సంస్థల నిర్వాహకులను స్వచ్ఛత దిశగా ప్రోత్సహించారు. వీటిలో పరిశుభ్రతను తనిఖీ చేసేందుకు ఏర్పాటైన కమిటీ పరిశీలన కూడా పూర్తి చేసి ఇప్పుడు స్వచ్ఛతకు ఎంపికైన సంస్థల నిర్వాహకులను సత్కరించారు. అందరిలోనూ చైతన్యం తీసుకువచ్చేందుకు అధికారులు అన్ని వర్గాల వారితో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలోని ప్రైవేటు క్లినిక్ వైద్యులు, ఉపాధ్యాయులు, థియేటర్లు, పెట్రోల్ బంకుల యజమానులు తదితరులతో సమావేశాలు చేపట్టి స్వచ్ఛ అవార్డులపై వివరించారు. పరిశుభ్రతకు పాటించాల్సిన నిబంధనలు వీటిలో పేర్కొన్నారు. వీటిలో స్వచ్ఛతను గుర్తించేందుకు అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ సభ్యులు పాఠశాలలు, ఆసుపత్రులు, థియేటర్లలో స్వచ్ఛతకు తీసుకుంటున్న చర్యలను స్వయంగా పరిశీలించారు. వీరి తనిఖీ పూర్తి అయిన మేరకు ఇప్పుడు స్వచ్ఛతకు ఎంపికైన సంస్థలను శనివారం ఏర్పాటైన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రకటించారు.

ఇటీవల పాఠశాలలోని మరుగుదొడ్లను తనిఖీ చేసిన కమిటీ సభ్యులు



అవార్డులకు ఎంపిక

కమిటీ పరిశీలన పూర్తి అయిన మేరకు ప్రాథమికంగా గుర్తించిన సంస్థల నిర్వాహకులను అవార్డులకు ఎంపిక చేశారు. వీరిని కౌన్సిల్ సమావేశానికి ఆహ్వానించి పురస్కారాలను అందజేశారు. ఎంపికైన వాటిలో స్వచ్ఛ వైద్యాలయానికి సంబంధించి డాక్టరు మారుతీ కృష్ణ ప్రైవేటు క్లినిక్, స్వచ్ఛ పాఠశాలగా- ముస్లింబడి వాకర్స్ క్లబ్, లక్ష్మీవిలాస్, రాజుడీలక్స్ థియేటర్, లక్ష్మీగణేష్ హోటల్ తదితర సంస్థలు ఉన్నాయి. వీటి నిర్వాహకులందరికీ జ్ఞాపికలను అందజేసి సత్కరించారు.



అవార్డులు అందుకున్న సంస్థల నిర్వాహకులు

సన్నాహక చర్యలు పూర్తి



మున్సిపాలిటీలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై చాలా రోజుల నుంచి చేపడుతున్న సన్నాహక చర్యలు ఇప్పుడు పూర్తి చేశాం. ఈ నేపథ్యంలో ప్రాథమికంగా కొన్ని సంస్థలకు అవార్డులను బహూకరించాం. జనవరి 4వ తేదీతో సన్నాహక చర్యలకు గడువు ముగుస్తుంది. అనంతరం దిల్లీకి చెందిన క్వాలిటీ కంట్రోల్ బృందం సభ్యులు మున్సిపాలిటీకి వచ్చి అన్నింటినీ పరిశీలించి మార్కులు కేటాయిస్తారు. మున్సిపాలిటీలో అందరూ పూర్తి స్థాయిలో సహకరించినప్పుడే సర్వేక్షణ్‌కు గుర్తింపు దక్కుతుంది.

– జంపా సురేంద్ర,
మున్సిపల్ కమిషనరు, నర్సీపట్నం

జన్మభూమిని విజయవంతం చేయాలి

నర్సీపట్నం, న్యూస్‌టుడే: జనవరి రెండో తేదీ నుంచి నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని పురపాలక సంఘం ఛైర్‌పర్సన్ చింతకాయల అనిత కోరారు. ఇక్కడి మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటైన కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆమె.. స్వచ్ఛ సర్వేక్షణ్ పోటీల్లో మున్సిపాలిటీకి ర్యాంకు రావడానికి వీలుగా పార్టీలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలన్నారు. వైస్‌ఛైర్మన్ సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ మున్సిపాల్టీలో ఈ దఫా జన్మభూమి చివరిరోజు జనవరి 11న ఎన్టీఆర్ స్టేడియంలో కొత్త వారికి పింఛన్లు, రేషన్ కార్డులు తదితర ప్రభుత్వ పథకాల పంపిణీ చేస్తామన్నారు. జన్మభూమి సందర్భంగా కౌన్సిలర్లు అంతా మొక్కలు నాటడం, పాఠశాలలకు రంగులు వేయడం తదితర ఏదైనా ఒక ప్రత్యేక కార్యక్రమంతో తమ వార్డులను ముస్తాబు చేయాలన్నారు.

వచ్చేనెల 15న ప్రాంతీయ ఆసుపత్రిలో సదరం శిబిరాన్ని నిర్వహిస్తామన్నారు. మున్సిపల్ కమిషనరు జంపా సురేంద్ర పాల్గొన్నారు.



నర్సీపట్నంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ అనిత

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: జన్మభూమి గ్రామసభలు అభివృద్ధి ప్రణాళికలకు దోహదపడేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని మండలాధ్యక్షురాలు సుకల రమణమ్మ తెలిపారు. మండల పరిషత్తు సమావేశమందిరంలో ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీల సభ్యులు, వివిధ శాఖల అధికారుల సమావేశంలో ప్రసంగిస్తూ పంచాయతీస్థాయి నుంచి అభివృద్ధి ప్రణాళికలకు రూపకల్పన జరుగుతుందని తెలిపారు. మూడేళ్లగా చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలతో సభలకు హాజరుకావాలని అధికారులకు సూచించారు. ఎం.పి.డి.ఓ. జయమాధవి మాట్లాడుతూ జనవరి 2న అమలాపురం, 3న చెట్టుపల్లి, 4న ధర్మసాగరం, 5న గబ్బాడ, 6న గురంధరపాలెం, 8న కె.ఎల్.పురం, 9న నీలంపేట, 10న వేములపూడి, 11న ఎరకన్నపాలెం గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరుగుతాయని తెలిపారు. ఈవోఆర్డీ ప్రేమలీల, మండల వైస్‌ఛైర్మన్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

గొలుగొండ, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమం విజయవంతం చేసేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణ కోరారు. శనివారం మండల పరిషత్తు కార్యాలయంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, వివిధ శాఖల అధికారులకు అవగాహన సదస్సులో మాట్లాడారు. ఎంపీడీఓ సువర్ణరాజు, తహసీల్దార్ అంబేడ్కర్, అధికారులు పాల్గొన్నారు.

నాతవరం: సంబరంలా జన్మభూమి నిర్వహించాలని ఎంపీపీ సన్యాసిదేముడు పేర్కొన్నారు. ఎంపీడీవో యాదగిరేశ్వరావు అధ్యక్షతన శనివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యులు కె.సత్యనారాయణ, తాండవ ఛైర్మన్ పి.కొండబాబు తహసీల్దారు కనకారావు ఎంపీటీసీ అపిరెడ్డి మాణిక్యం తదితరులు హాజరయ్యారు.

పథకాలపై అవగాహన కల్పించండి

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులకు చేరేలా సంక్షేమ మిత్రలు చూడాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ జిల్లా వనరుల కార్యకర్త (డి.ఆర్.పి) ఎం.రాజశేఖర్ అన్నారు. శనివారం పెదబొడ్డేపల్లి మెప్మా కార్యాలయంలో నిర్వహించిన వివిధ వార్డుల సంక్షేమమిత్రల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా అమలు చేయనున్న పెళ్లి కానుకలు అర్హులకు అందేలా చూడాలన్నారు. దీపం, పథకం, విద్యోన్నతి, అన్నసంజీవిని, ఎన్‌టీఆర్ భరోసా, స్త్రీనిధి, బ్యాంకు లింకేజి, ఉపకారవేతనాలు, ఫించన్లు ఇలా అన్ని పథకాలపైనా మహిళలు అవగాహన పెంచుకోవాలన్నారు. ఒక్కొక్కరికీ 35 కుటుంబాల బాధ్యత ప్రభుత్వం అప్పగించబోతోందన్నారు. జనవరి రెండో తేదీ నుంచి జరగనున్న జన్మభూమి సభల్లో సంక్షేమమిత్రలను పరిచయం చేస్తామని తెలిపారు. పలువురు డ్వాక్రా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాకవరపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: మాకవరపాలెం మండలంలోని పంచాయతీలకు చెందిన సాధికార మిత్రలకు శిక్షణ శనివారంతో ముగిసింది. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ప్రధాన లక్ష్యంగా నియమించిన సాధికార మిత్రలకు ఈనెల 27 నుంచి మూడురోజుల పాటు స్థానిక స్త్రీశక్తి భవనంలో వివిధ అంశాలు, ప్రభుత్వ కార్యక్రమాలను వివరించాల్సిన అంశాలు, విధులపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఐకేపీ ఏపీఎం జగన్నాథం మాట్లాడుతూ మండలంలో 659 మంది మహిళలను సాధికార మిత్రలుగా నియమించామన్నారు. జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో తమ పాత్ర వహించేందుకు సాధికార మిత్రలను సంసిద్ధులను చేసినట్లు ఆయన వివరించారు.



సూచనలు ఇస్తున్న జిల్లా వనరుల కార్యకర్త రాజశేఖర్



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మరో అవకాశం ఇవ్వరూ!

నాతవరం, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషను నుంచి సకాలంలో సమాచారం అందని కారణంగా రాయితీ రుణం పొందేందుకు వీలు లేకపోయిందని దళిత ప్రగతి ఐక్యసంఘం జిల్లా అధ్యక్షులు కె.మరిడియ్య, సీపీఐ మండల కార్యదర్శి డి.అజయబాబు తదితరులు కలెక్టరు కార్యాలయంలో శనివారం ఫిర్యాదు చేశారు. మండలానికి సంబంధించి 51మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా వీరికి ఈనెల 27న ఎంపిక పరీక్షకు హాజరు కావాలని పంపిన సమాచారం 28న అందాయన్నారు. కార్పొరేషను సిబ్బంది తీరుతో ఎంపికకు హాజరు కాలేకపోయారని వీరికి మరో అవకాశం కల్పించేందుకు కలెక్టరు చొరవ చూపాలనికోరారు.

కానరాని ముందుచూపు

మాకవరపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏలేరు కాలువ గట్లు గగుర్పాటు కలిగిస్తున్నాయి. మండలంలోని వజ్రగడ, దాలింపేట, కొండల అగ్రహారం, లచ్చన్నపాలెం, పైడిపాల, మాకవరపాలెం, రాచపల్లి, రామన్నపాలెం తదితర గ్రామాల గుండా ఈ కాలువ ప్రవహిస్తోంది. దీని గట్లను పటిష్టపరిచడంతో పాటు, పరిశుభ్రంగా మార్చేందుకు ఏటా అధికారులు రూ.కోట్ల వ్యయంతో పనులు చేపడుతున్నా, స్థానికులు మాత్రం కాలువల గట్లను బహిరంగ మలమూత్ర విసర్జనతో పాటు డంపింగ్ యార్డులుగా మారుస్తున్నారు. గ్రామాల్లో చెత్తకుండీలు ఏర్పాటు చేయకపోవడంతో నేరుగా కాలువగట్లపై వ్యర్థాలను పోస్తున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు పంచాయతీలు చొరవ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



లచ్చన్నపాలెం సమీపంలో ఏలేరు కాలువ చెంత చెత్త

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నంబర్లు
80085 50729, 80085 35323
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews



నర్సీపట్నం

తెరపై ఈనాడు

శ్రీకన్య: ఎంసీఏ
సాయిశ్రీకన్య: ఒక్క క్షణం
కన్యమినీ: ప్రాజెక్టు జడ్
కన్య: జుమాంజీ
బంగార్రాజు: 2 కంట్రీస్
రాజు మూవీ మ్యాక్స్: హలో
వెంకటవేమ (వేములపూడి): 2 కంట్రీస్

ఆలయం ముందు పందిరి నిర్మాణం

చెర్లోపాలెం (నాతవరం), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రాచీన ఆలయాల అభివృద్ధికి లెక్కల ఎన్నారై ఫౌండేషను ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని ఫౌండేషను ముఖ్య ప్రతినిధి లెక్కల వెంకటేశ్వరావు పేర్కొన్నారు. ఇప్పటికే చెర్లోపాలెంలో సుమారు రూ.3లక్షలతో రామాలయం ముందు ఇనుప రేకులతో పందిరి నిర్మించగా, ఇప్పుడు ఇదే పంచాయతీలోని పార్వతీపురంలో రామాలయం ఎదురుగా ఉన్న స్థలంలో పందిరి నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు.

మద్యం సీసాలు స్వాధీనం

యరకన్నపాలెం (నర్సీపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: యరకన్నపాలెంలో ఓ పాన్‌షాపులో శనివారం పది మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్టు గ్రామీణ ఎస్సై టి.శ్రీను తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేశామన్నారు.

ప్రజాప్రతినిధుల కోసం ఎదురుచూపు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు పెద్దగా హాజరుకాలేదు. ఎంపీపీ చిన్నయ్యమ్మ, మండల ఉపాధ్యక్షుడు వబ్బులరెడ్డి వెంకటరమణ, ఎంపీడీఓ ఉదయశ్రీ సమావేశాన్ని ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధుల కోసం ఉదయం 11.30 గంటల వరకు ఎదురు చూశారు. వైకాపాకు చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరైనప్పటికీ తెదేపాకు చెందిన వారు రాలేదు. దీంతో సమావేశంలో అధికారులు తమ వద్ద ఉన్న సమాచారం మాత్రమే చదివి వినిపించారు. పార్టీలకు అతీతంగా పథకాలు అమలు చేస్తున్నామని చెబుతున్నా తెదేపాకు చెందిన వారికే పథకాలు అందిస్తున్నారని తూటిపాల సర్పంచి ప్రసాద్ ఆరోపించారు. అర్హులైనప్పటికీ తాము ఇచ్చిన పేర్లకు పింఛన్లు, ఇళ్లు మంజూరు చేయడంలేదని కొండల అగ్రహారం, పైడిపాల, తూటిపాల వైకాపా సర్పంచులు పోలిరెడ్డి అచ్చియ్యమ్మ, రుత్తల జ్యోతి, ప్రసాద్ ప్రశ్నించారు. తెదేపా పార్టీకి చెందిన వారికే పథకాల పంపిణీలో ప్రాధాన్యం ఇవ్వడం సబబుకాదని ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి 2 నుంచి 11 వరకు గ్రామాల్లో నిర్వహించనున్న జన్మభూమి సభల్లో ప్రజలు తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ చిన్నయ్యమ్మ కోరారు. పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హులందరికీ పథకాలు అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని ప్రభుత్వం నుంచే వచ్చే వాటిని ఆధారంగా తీసుకుని గ్రామాల వారీగా ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. వ్యవసాయ భూముల్లో మట్టి పరీక్షల అనంతరం ప్రభుత్వం రైతులకు కార్డులు అందిస్తుందని ఈ కార్డు ఉంటేనే రైతులకు ప్రభుత్వం రాయితీపై ఇచ్చే ఎరువులు అందజేస్తామని మండల వ్యవసాయాధికారిణి హేమ తెలిపారు. నర్సీపట్నం డివిజన్ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల అభివృద్ధికి రూ. 23 కోట్లు మంజూరయ్యాయని మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపినట్లు ఇన్‌ఛార్జి ఎంఈఓ సాయిశైలజ తెలిపారు. రేషన్ కార్డులు లేని వారికి జన్మభూమి కార్యక్రమంలో కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టామని తహసీల్దారు తారకేశ్వరి అన్నారు. పలు ప్రాంతాలకు వెళ్లే రహదారులను అభివృద్ధి చేసేందుకు సుమారు రూ. 23 కోట్లు మంజూరయ్యాయని, ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తే పనులు ప్రారంభిస్తామని ఆర్‌అండ్ బి ఏఈ సాగర్ తెలిపారు. ఉపాధి హామీ పథకంలో పనులు చేసే వారికి 9900 జాబ్‌కార్డులు ఇచ్చినట్లు ఏపీఓ డి.వి.యరకయ్య తెలిపారు. కార్డులు లేకపోయినా పనులు కల్పిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలు శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రుత్తల చిన్నయ్యమ్మ



ధ్రువపత్రాల పరిశీలన

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పురపాలక సంఘం పరిధిలో బీసీ (ఏ) వారికి అందజేయనున్న రుణాలకు సంబంధించి శనివారం దరఖాస్తుదారుల ధ్రువపత్రాలను పరిశీలించారు. పట్టణపేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల మొత్తం 30 మంది నుంచి ఆన్‌లైన్లో దరఖాస్తులు స్వీకరించారు. వయస్సు, చదువులతో నిమిత్తం లేకుండా సంబంధిత వర్గానికి చెందిన వారికి రూ.30 వేలు చొప్పున రుణం మంజూరు చేయడానికి వీలుగా దరఖాస్తులు ఆహ్వానించారు. ఇందులో రూ.27 వేలు రాయితీగా లభించనున్నది. వీటికి సంబంధించి స్థానిక స్వశక్తి భవనంలో వీరి ధ్రువపత్రాలను పరిశీలించారు.



ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న మేనేజరు రాఘవాచార్యులు

నాణాల పంపిణీ

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఎస్‌బీఐ ప్రధాన శాఖ శనివారం చిల్లర నాణాల పంపిణీ మేళా నిర్వహించింది. ఈ ప్రాంతంలో చిల్లర కొరతను తీర్చడానికి వీలుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చీఫ్ మేనేజరు చిక్కం శ్రీనివాసరావు తెలిపారు. ఎన్ని వేల రూపాయలకైనా చిల్లర ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రూపాయి, రెండు, అయిదు నాణాలను పంపిణీ చేస్తున్నామన్నారు. సంచుల్లో ఉంచిన వీటితో దుకాణదారుల వద్దకే వెళ్లి అవసరమైన వారికి వీటిని అందజేస్తున్నామని, వంద, రెండు వందల రూపాయలకు కూడా చిల్లర ఇస్తామన్నారు. ఈ మేళాలో బ్రాంచి కార్యదర్శి కల్యాణం తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు మోసా అప్పలరాజు డిమాండ్ చేశారు. విశాఖలో మత్స్యకారులు చేస్తున్న రిలే నిరాహారదీక్షకు సంఘం తరపున మద్దతు ఇచ్చామని, సంఘ సభ్యులంతా దీక్షల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. పాయకరావుపేటలో ర్యాలీ చేయనున్నట్లు వెల్లడించారు. తీరప్రాంత గ్రామాల్లో రోజూ నిరసన కార్యక్రమాలు కొనసాగించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు.

పిల్లలు అదరగొట్టేశారు!

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: దాదాపు 150 రకాల వంటకాలు, వివిధ రకాల పండ్లు, వందల రకాల పూలతో శనివారం అమరావతి స్కూల్లో నిర్వహించిన ప్రదర్శన ఆకట్టుకుంది. వ్యవసాయ ప్రదర్శనలో అన్ని రకాల కూరగాయలు, బొమ్మలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి తయారుచేసిన వంటకాలు సందర్శకులకు అందజేసి రుచి చూపించారు. సేకరించిన పూలను కనువిందుగా అమర్చారు. పాఠశాల కరస్పాండెంట్ కోటేశ్వరరావు, దేవి పద్మజ ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని పిల్లల్లో చైతన్యం నింపేందుకు ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామని వారు తెలిపారు. ప్రదర్శన తిలకించేందుకు వచ్చిన వారితో సందడి నెలకొంది.



తయారుచేసిన ఆహార పదార్థాలను రుచి చూపిస్తున్న విద్యార్థులు



(Dwaraka) https://t.me/telugudailynews

పాయకరావుపేట

పేదల సమస్యలు ప్రభుత్వం దృష్టికి..

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ మైనారిటీల బహుజనుల అభివృద్ధి సాధన సమితి మండల యూత్ అధ్యక్షునిగా తిమ్మాపురానికి చెందిన చెవ్వేటి నాగేంద్రబాబుని నియమించినట్లు జిల్లా అధ్యక్షులు వెంకట్రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలలో ఉన్న పేదల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

క్యాలెండర్ విడుదల

పాయకరావుపేట, న్యూస్‌టుడే: వచ్చే ఏడాదికి సంబంధించిన క్యాలెండర్‌ను శనివారం పాస్టర్ సుధాకర్‌రాజు విడుదల చేశారు. మండలంలోని అరట్లకోటలోని చర్చిలో జరిగిన కార్యక్రమంలో దీన్ని అందరికీ అందజేశారు. యేసు బోధనలతో కూడిన క్యాలెండర్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు కె.కుమార్, బి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న రోడ్డు పనులు

కేశవరం నుంచి వెంకటనగరం వెళ్లే రోడ్డు పనులు ఊపందుకున్నాయి. ఈ రహదారికి కొత్తరూపు తెచ్చేందుకు రూ.50 లక్షలు కేటాయించగా ఇటీవలే ఎమ్మెల్యే వంగలపూడి అనిత పనులకు శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం పాత రోడ్డును పొక్లెయిన్‌తో తొలగిస్తున్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా పిచ్చిమొక్కలు తొలగించి చదును చేస్తున్నారు. తీరప్రాంత గ్రామాలైన రాజానగరం, వెంకటనగరం, పాల్మన్‌పేట, కొర్లాంపేట, రాజయ్యపేట, తూర్పు గోదావరి జిల్లా అద్దరిపేట, ఉప్పాడ మీదుగా కాకినాడ వెళ్లేందుకు ఇదే దగ్గర దారి. గతంలో రోడ్డు పూర్తిగా ధ్వంసం కావడంతో పెద్దగుంతలు ఏర్పడ్డాయి. దీంతో ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఈ పరిస్థితిని గుర్తించి రోడ్డుకు కొత్తరూపు తెచ్చేందుకు నిధులు మంజూరు చేయడంతో కష్టాలు తీరనున్నాయి.

– న్యూస్‌టుడే, పాయకరావుపేట



తాగునీరు వృథా



పైపులైను మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం కారణంగా తాగునీరు వృథాగా పోతోంది. మండలంలోని వెంకటనగరం గ్రామానికి తాగునీటిని అందించేందుకు శ్రీరాంపురంలో బోరు వేసి అక్కడి నుంచి పైపులైను ద్వారా నీటిని ఇక్కడికి తరలిస్తున్నారు. కేశవరం సమీపంలోని పైపులైను నుంచి నీరు వృథాగా పంట కాలువలోకి చేరుతోంది. దీంతో ట్యాంకులోకి నీరు చేరక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి లీకేజీలు అరికట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పాయకరావుపేట

పోలీసు కేసులూ ఆధార్‌కు అనుసంధానం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మద్యం తాగి వాహనాలు నడపవద్దంటూ శనివారం పేట పోలీసులు ప్రచారం నిర్వహించారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపి పట్టుబడితే కేసులు నమోదు చేస్తామని, ఈ వివరాలను ఆధార్‌కు అనుసంధానం చేస్తామని ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు. దీనివల్ల యువత భవిష్యత్తులో ఇబ్బందులు పడే అవకాశముందని చెప్పారు. ఏదైనా ఉద్యోగానికి వెళుతున్న సమయంలో విచారణలో ఈ వివరాలు వెల్లడవుతాయని వివరించారు. అల్లర్లకు పాల్పడిన వారిపై రౌడీషీట్లు తెరుస్తామని పేర్కొన్నారు. మండలంలో 144వ సెక్షన్ అమలులో ఉన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సంక్షేమ పథకాలు

కైలాసపట్నం (కోటవురట్ల), న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎస్సీ, ఎస్టీల ప్రజలందరూ వినియోగించుకోవాలని పశుసంవర్ధకశాఖ ఏడీ శ్రీధర్ అన్నారు. కైలాసపట్నంలో మన కోడి పథకం ద్వారా రాజుగోపాలపురంలో ఎస్సీ, ఎస్టీలకు కోడి పిల్లలను పశువైద్యాధికారి నరేష్, జడ్పీటీసీ సభ్యురాలు వెంకటలక్ష్మితో కలిసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏడీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి మన కోడి పథకం ప్రవేశపెట్టిందన్నారు. దీని ద్వారా 4 వారాల వయస్సు గల కోడిపిల్లలను అందిస్తున్నామన్నారు. మండలానికి 100 యూనిట్లు వచ్చాయని, అందులో మొదటి విడతగా 59 యూనిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు.

సమస్యలపై అధికారులను ప్రశ్నించండి

కోటవురట్ల, న్యూస్‌టుడే : జన్మభూమి కార్యక్రమంలో గ్రామ సమస్యలపై అధికారులను ప్రశ్నించాలని మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు అన్నారు. శనివారం కోటవురట్లలో వైకాపా బూత్ కన్వీనర్లు, నాయకులతో ఆయన సమావేశమయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జన్మభూమి సభల్లో సమస్యలపై అధికారులను నిలదీయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు వంతర వెంకటలక్ష్మి, మాజీ సర్పంచి రాజులనాయుడు, నాయకులు కిల్లాడి శ్రీనివాసరావు, చామంతుల శ్రీను, రమణ, బాబులు తదితరులు పాల్గొన్నారు.



నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ సూర్యనారాయణరాజు

స్వయం ఉపాధి కల్పన

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రూ.50 లక్షల విలువజేసే స్వయం ఉపాధి పథకాలను లబ్ధిదారులకు అందజేసినట్లు ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ కె.సౌమిత్రి తెలిపారు. శనివారం ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఆటోలు, కెమెరాలు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అర్హులైన వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.లక్ష, రూ.2 లక్షల విలువైన యూనిట్లను మంజూరు చేసినట్లు వివరించారు. సకాలంలో వాయిదాలు చెల్లించాలని సూచించారు. మరింత మందికి నిబంధనల ప్రకారం రుణాలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ రాజేంద్రనాథ్, ఫీల్డ్‌అధికారి కె.సతీష్ తదితరులు పాల్గొన్నారు.



ఆటోను అందజేస్తున్న ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ సౌమిత్రి

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలని జాతీయ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు మోసా అప్పలరాజు డిమాండ్ చేశారు. విశాఖలో మత్స్యకారులు చేస్తున్న రిలే నిరాహారదీక్షకు సంఘం తరపున మద్దతు ఇచ్చామని, సంఘ సభ్యులంతా దీక్షల్లో పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ప్రకటించారు. పాయకరావుపేటలో ర్యాలీ చేయనున్నట్లు వెల్లడించారు. తీరప్రాంత గ్రామాల్లో రోజూ నిరసన కార్యక్రమాలు కొనసాగించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. సానుకూలంగా నిర్ణయం ప్రకటించేంత వరకు ఉద్యమం కొనసాగుతుందని మోసా అప్పలరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మత్స్యకార నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రల పంపిణీ

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: పోషకాహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పంచాయతీల నుంచి వంటపాత్రలు అందజేస్తోందని సర్పంచి కాకర నాగవర ప్రసాద్ అన్నారు. శనివారం గ్రామంలోని మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు వంటపాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14వ ఆర్థిక సంఘం నిధులతో ఒక్కో అంగన్‌వాడీకి రూ.5 వేల విలువైన వంటపాత్రలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి కాశీ తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమి సభలను విజయవంతం చేయాలి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జన్మభూమి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో సిద్ధం కావాలని ఎంపీడీవో ఎ.ఎ.సాంబశివరావు తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలు, గత జన్మభూమిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన నివేదికలను సిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ పి.వెంకటనారాయణ తదతరులు పాల్గొన్నారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: జనవరి 2 నుంచి జరిగే జన్మభూమి, మాఊరు కార్యక్రమాలను విజయవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి శ్రీధర్ అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించడానికి అధికారులు సిద్ధపడాలన్నారు. సంక్షేమ పథకాలను అందించడానికి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామాల్లో ఎక్కడా కూడా చెత్త, చెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రోజుకు నాలుగు పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కళ్యాణి, తహసీల్దార్ శ్రీనివాస్, ఈఓఆర్డీ ప్రభాకరరావు పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో జనవరి 2న నియోజకవర్గస్థాయిలో ప్రారంభించే జన్మభూమి మావూరు కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ఎంపీడీఓ పి.ఉమామహేశ్వరరావుతో పాటు పలువురు అధికారులు శనివారం పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి వీరు చేరుకుని వేదిక నిర్మాణం తదితర అంశాలను పరిశీలించారు. ఈ సభకు ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు వస్తారని, దీనిలో భాగంగా ప్రజలు భారీగా హాజరు కానున్నారని ఎంపీడీఓ వెల్లడించారు. ఈఓఆర్డీ పి.ఎస్.కుమార్, వ్యవసాయాధికారి శ్రీకాంత్, ఏపీఓ గాడి నానిబాబు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీధర్

విద్యార్థుల్లో సృజనాత్మకత పెంపు

అడ్డురోడ్డు (ఎస్.రాయవరం), న్యూస్‌టుడే: వ్యర్థ పదార్థాలతో వివిధ రకాలైన ఆకృతులు తయారు చేయించి విద్యార్థులతో సృజనాత్మకతను పెంపొందించడానికి కృషిచేస్తున్నట్లు శ్రీఆదర్శ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు సత్యవంశీ తెలిపారు. పాఠశాలలోని ఆరు నుంచి ఎనిమిది తరగతుల విద్యార్థులతో మట్టి, వాడిన కాగితాలు, ప్లాస్టిక్, విరిగిన గాజు తదితర వ్యర్థాలతో వివిధ రకాలైన ఆకృతులను తయారు చేశారు. విద్యార్థులంతా నాలుగు రోజుల పాటు కష్టపడి ఆకృతులను తయారు చేసినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు సంబంధించిన తరగతికి బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సీతారామరాజు, ఉపాధ్యాయులు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



వ్యర్థాలతో తయారుచేసిన ఆకృతులతో విద్యార్థులు

ఈనాడు దినపత్రిక మరియు తెలుగువెలుగు, బాలభారతం
మాస పత్రికలు కావలసినవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
80085 50729, 80085 35323
ఈనాడు టోల్ ఫ్రీకు ఉచితంగా ఫోన్ చేయండి 1800-425-8888
ప్రతిరోజు ఉదయం 9 గం. నుండి సాయంత్రం 5.30 గం. వరకు

(Dwaraka) https://t.me/telugudailynews



పాయకరావుపేట



సంక్షేమమిత్రలతో నేడు సమావేశం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని సంక్షేమ మిత్రలతో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదివారం నర్సీపట్నంలో సమావేశమవుతారని వెలుగు ఏపీఎం సత్తిబాబు తెలిపారు. ఇందులో డీఆర్‌డీఏ పథక సంచాలకులు సత్యసాయి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని వివరించారు.

జైలుకెళ్లిన నాయకులను బయటకు తెస్తాం

ఇంటింటికీ తెదేపా ముగింపు సభలో నేతల హామీ



కోలాటం ఆడుతున్న బాలికలు

ఉపమాక(నక్కపల్లి), న్యూస్‌టుడే: బంగారమ్మపేట కేసు విషయంలో జైలు కెళ్లిన తెదేపా నాయకులు, మత్స్యకారులను బయటకు తీసుకురావడానికి చట్టపరిధిలో ప్రయత్నిస్తున్నట్లు మంత్రి అయ్యన్నపాత్రుడు, ఎంపీ ఎం.శ్రీనివాసరావు, ఎమ్మెల్యే అనిత పేర్కొన్నారు. నక్కపల్లి మండలం ఉపమాకలో ఇంటింటికీ తెదేపా ముగింపు కార్యక్రమం ఎమ్మెల్యే వంగలపూడి అనిత అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఏ సంబంధం లేకపోయినా నాయకులంతా కేసులో ఇరుక్కుని జైలుశిక్ష అనుభవిస్తున్నారని, వీరిని బయటకు తీసుకువచ్చే విధంగా మరింతగా ప్రయత్నించాలని విశాఖ డెయిరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ చేసిన విన్నపంపై వీరిద్దరూ స్పందించారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడిగి తెలుసుకుంటున్నారని వివరించారు. వీరిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకునేదిలేదని, వీరిని బయటకు తీసుకురావడం మా బాధ్యతన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేశారని, కేవలం నిరుద్యోగ భృతి మాత్రమే మిగిలుందని, రెండు మూడు నెలల్లోనే దీన్ని కూడా అందిస్తామని అయ్యన్న పేర్కొన్నారు. వివాహాలు చేసేకునే వెనుకబడిన వర్గాలవారికి నగదు సాయం ఇవ్వనున్నారని తెలిపారు. సంక్రాంతి కానుకల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 1.42కోట్ల కుటుంబాలకు లబ్ధి జరుగుతుందని, ఒక్కో కిట్ విలువ రూ. 280అని వివరించారు. నక్కపల్లి నుంచి ఉపమాక వరకు ఉన్న రహదారిని విస్తరించనున్నట్లు వెల్లడించిన ఆయన ఇందుకోసం రూ. 3కోట్లు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఎమ్మెల్యే అనిత ఈ మూడున్నరేళ్ల కాలంలో నియోజకవర్గంలో ఎవరూ చేయలేనంతగా రూ.900కోట్లతో అభివృద్ధి చేశారని వెల్లడించారు. ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు మాట్లాడుతూ గుర్తించిన సమస్యలను వదిలేయకుండా బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయింపు చేస్తారన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను మాట్లాడుకోవాలంటే చాలా సమయం పడుతుందన్నారు. ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాయకరావుపేటలో తాత్కాలిక పద్ధతిని నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఉందని, తగిన స్థలం చూపితే శాశ్వత కేంద్రాన్ని ఏర్పాటు చేసి, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా కృషిచేస్తానని మాజీ ఎమ్మెల్యే గంటెల సుమన చేసిన వినతికి స్పందించి ఆయన ఈ హామీ ఇచ్చారు. నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి రూ. 10లక్షలతో అంబులెన్స్ సదుపాయం కల్పిస్తున్నారని, వారం రోజుల్లో దీన్ని ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. ఉపమాకలో తాగునీటి ఇబ్బంది తీర్చడానికి రూ. 7లక్షలు కేటాయించారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలు తెదేపాకే ఎప్పుడూ పట్టం కడతారని, చరిత్ర చూస్తే ఇందుకు సాక్ష్యంగా నిలుస్తుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ తోట నగేశ్ మాట్లాడుతూ వేల కిలోమీటర్ల సీసీరోడ్లు నిర్మాణం జరిగిందన్న ఆయన అభివృద్ధి కోసం ఎమ్మెల్యే పరితపిస్తున్నారన్నారు. మంత్రి అయ్యన్న, ఎంపీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే సుమన తదితరులను పార్టీ నాయకులు సత్కరించారు. నాయకుల రాక సందర్భంగా చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. ఈ సమావేశంలో నాలుగు మండలాల అధ్యక్షుడు కురందాసు నూకరాజు, వెంకటరాజు, కాశీనాయుడు, చిట్టిబాబు, కొప్పిశెట్టి బుజ్జి, హరి తదితరులు పాల్గొన్నారు.

ఉపమాక వెంకన్నను మంత్రి అయ్యన్నపాత్రుడు, ఇతర నేతలు శనివారం దర్శించుకున్నారు. ముందుగా ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకోగా ఆలయ ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, నర్సింహాచార్యులు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందించారు. మంత్రికి సరిగా స్వాగతం పలికి, గౌరవం చేయలేదంటూ ఎమ్మెల్యే ఆలయ అధికారులపై మండిపడ్డారు. ఎన్నిసార్లు చెప్పినా నిర్లక్ష్యంగా ఉన్నారంటూ అసహనం వ్యక్తం చేశారు.



హాజరైన పార్టీ శ్రేణులు

పేదలకు ఉచితంగా సరకులు

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో శనివారం ఓ దాత ఉచితంగా పేదలకు నిత్యావసర సరకులు అందజేశారు. నక్కపల్లికి చెందిన తిరునగరి నారాయణరావు జ్ఞాపకార్థం ఆయన సోదరుడు తిరువెంగళయ్య ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని పేదలకు బియ్యం, పప్పు, అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయిదేళ్లగా ఈ కార్యక్రమం చేపడుతున్నామని వివరించారు. ఆయన వెంట సత్యసాయి భజన మండలి సభ్యుడు కొత్త భగవాన్ తదితరులున్నారు.

పెదతీనార్ల ఎంపీటీసీ సభ్యుడి మృతి

పెదతీనార్ల(నక్కపల్లి), న్యూస్‌టుడే: పెదతీనార్ల ఎంపీటీసీ అర్జిల్లి పూసపాటి(44) శనివారం మృతిచెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన విశాఖలో చికిత్స పొందుతూ శనివారం మరణించాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంగలపూడి అనిత ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రన్నబీమా కింద వచ్చిన తొలిసాయం వీరికి అందించారు. నిబద్ధతో పని చేసిన నాయకుడిని కోల్పోవడం పార్టీకి నష్టమేనని అన్నారు. అదేవిధంగా ఎంపీపీ ఎం.లావణ్య, తెదేపా మండలశాఖ అధ్యక్షుడు కురందాసు నూకరాజు, కో ఆప్షన్ సభ్యుడు పిక్కి కొర్లయ్య, సర్పంచి దంపతులు మేరిగి దేవికొండ, కొర్లయ్య తదితరులు కూడా పరామర్శించారు.

కుక్కదాడిలో మహిళకు తీవ్రగాయాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లి మండలం ఒడ్డిమెట్ట గ్రామానికి చెందిన ఓ మహిళపై కుక్క దాడిచేయడంతో తీవ్రంగా గాయపడింది. ఈ గ్రామానికి చెందిన పైల ఎర్రయమ్మ ఇంట్లో పనిచేస్తుండగా అకస్మాతుగా వచ్చిన ఆమె కాలిపై గట్టిగా కరిచింది. దీంతో తీవ్రంగా గాయమైంది. కుటుంబసభ్యులు తుని ప్రభుత్వాసుపత్రికి ప్రాథమిక చికిత్స అందించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఇక్కడి నుంచి విశాఖకు తరలించారు.

పార్టీని బలోపేతం చేయాలి

అడ్డురోడ్డు (ఎస్.రాయవరం), న్యూస్‌టుడే: భాజపాను గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని రూరల్ జిల్లా ఇంచార్జి మళ్ల వెంకట్రావు అన్నారు. శనివారం అడ్డురోడ్డులో భాజపా మండలాధ్యక్షులు మైనం అప్పారావు అధ్యక్షతన నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బూత్ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. కేంద్రప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పథకాలపై వివరించాలన్నారు. వచ్చే స్థానిక ఎన్నికలకు అభ్యర్థులను తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గాదె శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి ఎర్రినాయుడు, మాజీ మండలాధ్యక్షులు భీమిశెట్టి వెంకటరమణ, నాయకులు రంగస్వామి, ఫణీంద్ర తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో భాజపా మండల కార్యవర్గ సమావేశం శనివారం జరిగింది. పాతబంకు వద్ద మండల పార్టీ అధ్యక్షుడు సీహెచ్ బాబూరావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ప్రధానంగా మండలంలో పార్టీని బలోపేతం చేయడంతోపాటు, ప్రభుత్వ పథకాలు పార్టీ కార్యకర్తలతోపాటు, ప్రజల్లో అర్హులకు అందేలా చూడాలని నిర్ణయించారు. ప్రతినెలా సమావేశమై ఇక్కడ నెలకొన్న సమస్యలపై పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. ఇందులో జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పేకేటి రాజారావు, నాయకులు యాళ్ల సత్యనారాయణ, రంగారావు, వెంకటేశ్వరరావు, రాఘవులు, నానాజీ తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లిలో మాట్లాడుతున్న భాజపా నేత బాబూరావు

తరలిన పసుపుదండు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఉపమాకలో జరిగిన ఇంటింటికీ తెదేపా ముగింపు సభకు మండలం నుంచి పసుపుదండు శనివారం తరలివెళ్లింది. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు వాహనాలపై వెళ్లారు. అంతకు ముందు తెదేపా మండలశాఖ అధ్యక్షులు పెదిరెడ్డి చిట్టిబాబు ఆధ్వర్యంలో వై కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షులు మజ్జూరి నారాయణరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు నీలాపు మహేష్‌రెడ్డి, దేవవరపు రాజబాబు, బోయిడి శ్రీనివాసరావు, ఉరుకుట్ల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



నక్కపల్లి బయలుదేరిన నాయకులు

ఘనంగా వేడుకలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: కోటవురట్లలో సబిత సండే స్కూల్ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. క్రీస్తు కృపాల బాప్టిస్టు చర్చిలో సబిత సండే స్కూల్ క్రిస్మస్ వేడుకలను సంఘం అధ్యక్షులు ఆనందరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ గ్రామాల చిన్నారులకు పలు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, బైబిల్ పోటీలను నిర్వహించారు. వీటిలో ప్రతిభ చూపిన వారికి సంఘ నాయకులు అప్పారావు, పరమానంద్, కన్నారావు, ఆనందరాజు, సంగీతరాజు, హేమంత్‌మాల బహుమతులను అందజేశారు.

త్వరలోనే కష్టాలకు తెర

వేంపాడు(నక్కపల్లి), న్యూస్‌టుడే: వేంపాడులో శనివారం రాత్రి వైకాపా ఆధ్వర్యంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త వి.కళ్యాణి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్ పాదయాత్రతో త్వరలోనే మంచిరోజులు రానున్నాయని, ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. త్వరలోనే ఈ కష్టాలకు తెరపడుతుందన్నారు. పార్టీ అధినేత సూచనల మేరకు గ్రామాల్లో పల్లెనిద్ర కార్యక్రమం ద్వారా సమస్యలను గుర్తిస్తున్నట్లు వెల్లడించారు. మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త వీసం రామకృష్ణ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు పొడగట్ల పాపారావు, అయినంపూడి మణిరాజు, లొడగల చంద్రరావు, వెలగా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఓవరాల్ ఛాంపియన్ కొరుప్రోలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఎస్.రాయవరం మండలం కొరుప్రోలులో నిర్వహించిన జోనల్ గ్రిక్ పోటీలు శనివారంతో ముగిసినట్లు పీడీ సత్యనారాయణ తెలిపారు. ఈ నెల 8న పోటీలు ముగిసినప్పటికీ, మిగిలిన పోటీలను శనివారం నిర్వహించారు. ఈ పోటీలలో బాల్‌బాడ్మింటన్ బాలికల అండర్-14 విభాగంలో కొరుప్రోలు ఉన్నత పాఠశాల, అండర్- 17 విభాగంలో కోటవురట్ల ఉన్నత పాఠశాల ప్రథమస్థానం సాధించగా, కబడ్డీ బాలికల అండర్-17 విభాగంలో పాయకరావుపేట మండలం రాజానగరం ఉన్నత పాఠశాల ప్రథమస్థానం సాధించాయని తెలిపారు. అండర్-17 బాలుర విభాగంలో ఓవరాల్ ఛాంపియన్లగా కొరుప్రోలు ఉన్నత పాఠశాల, బాలికల విభాగంలో ఎస్.రాయవరం ఉన్నత పాఠశాల, అండర్-14బాలుర విభాగంలో నక్కపల్లి ఉన్నత పాఠశాల, బాలికల విభాగంలో కొరుప్రోలు ఉన్నత పాఠశాల నిలిచాయన్నారు. ఓవరాల్ ఛాంపియన్లగా నిలిచిన పాఠశాల పీఈటీలకు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న ప్రధానోపాధ్యాయులు ప్రసాద్

(Dwaraka) https://t.me/telugudailynews